ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఆగస్టు 22, 2025 | సంపుటి - 21 | సంచిక 338 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఎస్బిఐ బ్యాంకులో డిపాజిట్లలలో భారీ మోసం




**చెన్నూరు, ఆగస్టు 21(నినాదం):**

చెన్నూరులోని పాత బస్టాండ్ ప్రాంతంలో గల ఎస్బిఐ బ్రాంచ్ లో వినియోగదారులకు సంబంధించిన బంగారం, నగదులో భారీగా మోసం జరిగినట్లు బ్యాంక్ అధికారులు గుర్తించారు. బ్యాంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా చెన్నూర్ పట్టణంలోని ఎస్బిఐ 2 బ్యాంకును సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకులో భారీగా అవకతవకలు జరిగినట్లు బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు అన్ని కోణాలలో విచారణ చేస్తున్నామని, నిందితులు ఎవరన్నది నిర్ధారణ కాలేదని ,ఎంత మేరకు లావాదేవీలలో మోసం జరిగిందనే



విషయాన్ని బ్యాంక్ అధికారులు ఆడిట్ నిర్వహిస్తున్నారని ఆడిట్ అనంతరం పూర్తి వివరాలు అందిస్తామని ఆయన అన్నారు. బ్యాంకులో పని చేస్తున్న సిబ్బందిపై అనుమానాలు ఉన్నాయని త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.



# చెరుకు ఫ్యాక్టరీ కలేనా ?

## రాజకీయ క్రీడలో కీలుబొమ్మగా మారిన వైనం

- దశాబ్దాలుగా అన్ని పార్టీలకు మేనిఫెస్టోనే..
- ఎన్నికలొస్తున్నాయంటే చెరకు ఫ్యాక్టరీ అంశం తెరపైకి
- కలగానే చక్కెర కర్మాగారాలు

చెరుకు తీయదనం పండించే రైతుకు చేదు మిగిల్చుతుంది. ప్రతీ ఎన్ని"కల"లో చెరుకు ఫ్యాక్టరీ అంశం రాజకీయ పార్టీలకు "వరం"గా కర్షకులకు "కలవరం" గా మారుతుంది. దశాబ్దాల కాలంగా చెరుకు ఫ్యాక్టరీ తెరుచుకుంటుందనుకుంటున్న కర్షకుల "కల"లు కలగానే మిగిలిపోతాయి. ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడే రైతాంగంతో కేంద్ర, రాష్ట్రాల్లో అధికారాల్లోనున్న నాయకులు చెడుగుడు ఆడుకుంటున్నారు.

వివరాలు 6

**హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఆగస్టు 21 (నినాదం):**

అధికారంలోకి వచ్చాక ఫ్యాక్టరీ తెరిపిస్తామనే ఆయా పార్టీలు ప్రతిసారి లాగే చెప్పే మాటలు రైతులు నమ్మే పరిస్థితి లేని తరుణంలో మళ్ళీ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీలు మరోసారి చెరకు రైతుల నమ్మించేందుకు యత్నిస్తూ గ్రామ పంచాయితీ ఎన్ని"కలలో" గెలిపిస్తే చక్కెర ఫ్యాక్టరీ తెరిపించి తీరుతామని రైతుల నేతలు ఊరిస్తున్నారు. నిజాం పాలనలో మొదలై... ఆరున్నర దశాబ్దాల పాటు... ఉత్తర తెలంగాణలోని వేలాది మంది రైతుల బతుకు దెరువు చూపించిన చక్కెర ఫ్యాక్టరీలు పాలకుల, అధికారుల, ప్రైవేట్ వ్యక్తుల నిర్లక్ష్యం ఫలితంగా మూతపడి దశాబ్దం కాలం దాటిపోయింది. నమ్ముకుని జీవిస్తున్న రైతుల బతుకులు రోడ్డున పడేసింది. దీంతో ఫ్యాక్టరీలో పని చేసిన కార్మికులు, రైతులు దశాబ్ద కాలంగా పోరుబాట పట్టారు. అయినా ఫ్యాక్టరీ పునరుద్ధరణ నోచుకోలేదు. చివరకు ఎన్నికల "నినాదం"గా మిగిలిపోయింది. నాడు కలకల లాడిన ఫ్యాక్టరీ పది, పన్నెండేళ్లుగా రాజకీయ నేతల హామీల్లో నలుగుతున్న చక్కెర ఫ్యాక్టరీపై "నినాదం" అందిస్తున్న కథనం.



## ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

- ఇంట్లో పంచాయితీని బయట చూపిస్తున్నారు
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ఫైర్



**బెల్లంపల్లి, నినాదం:**

మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు.



▸▸తరువాయి2లో..



## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

2

**న్యూఢిల్లీ, నినాదం:**

ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు.

## భారత్‌తో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ



2

**న్యూఢిల్లీ, నినాదం:**

భారత్‌తో వాణిజ్య సంబంధాలను మెరుగుపరుచుకోవాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఇండియాను స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె అన్నారు. న్యూస్‌వీక్ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో నిక్కీ హేలీ వ్యాఖ్యలకు ప్రాధానత్య సంతరించుకున్నది.

## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

### పాల్గొన్న సోనియా, రాహుల్, ఖర్గే



**న్యూఢిల్లీ,ఆగస్ట్21(నినాదం):**

విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు.

2

జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ– ఉంది.

# అసెంబ్లీలో ఎప్పుడు పెడతారు ?

### కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

## కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారించిన హైకోర్టు

- చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు
- కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటని ప్రశ్న






*మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు.*

**హైదరాబాద్,ఆగస్టు21(నినాదం):**

కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు.



2

## బెట్టింగ్ కోసం తండ్రిని హత్య చేసిన కొడుకు



2

**వనపర్తి, నినాదం:**

కొందరు బెట్టింగ్‌కు అలవాటుపడి ఎంతటి దారుణాలకైనా తెగబడుతున్నారు. ఈక్రమంలో బెట్టింగ్ ఆడవద్దని చెప్పినందుకు తండ్రిని హత్యచేశాడు ఓ కొడుకు. వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లాలోని ఘన్‌పూర్ మండలం కోతులకుంట తండాకు చెందిన కేతావత్ హనుమంతు(37)కు భార్య, ఇద్దరు కొడుకులు రవీందర్(19), సంతోష్ ఉన్నారు. వీరు జీవనోపాధి కోసం గచ్చిబౌలిలోని ఎన్టీఆర్‌నగర్‌కు వలస వచ్చి జీవిస్తున్నారు.

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై నిర్ణయం

2

### అకౌంట్స్, ప్రమాణాల పరిశీలనకు ఆదేశం

ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు- ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది.

## మియాపూర్ లో ఘోరం

8

### అనుమానాస్పద స్థితిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం ) :** ఒకే కుటుంబానికి చెందిన నలుగురు పెద్ద వారు, రెండేళ్ల చిన్నారి రాత్రి ఇంట్లో పడుకున్న వారు తెల్లవారే సరికే విగత జీవులుగా మారడం అనేక అనుమానాలకు తావిస్తుంది.



హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన గిరిజన తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి పొన్నం

వివరాలు 3

## లిపులేఖ్ ప్రాంతంపై నేపాల్ అభ్యంతరం

### ఇది తమ భూభాగమంటూ కొత్త వాదన

### తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ



2

**న్యూఢిల్లీ, నినాదం:**

లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం తెలపడంతో పాటు, ఇది తమ భూభాగమంటూ కొత్త వాదనను తెరపైకి తెచ్చింది. అయితే భారత విదేశాంగ శాఖ దీనిని తిప్పికొట్టింది. ఈ వాదనలో నిజలం లేదని తెలిపింది.

## మేడారంలో 40కోట్లతో స్మృతివనం

### మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి

2



**హైదరాబాద్, నినాదం:**

మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్లు– రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియచేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడారు. , వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి



### విదేశాంగ మంత్రి జైశంకర్

### రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్‌తో భేటీ

### వాణిజ్యం, సాంకేతిక, అంశాలపై చర్చలు

**న్యూఢిల్లీ, నినాదం:**

భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై

▸▸తరువాయి2లో..

## ప్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్–బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్రమా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరిస్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను వారు ప్రశ్నించారు.

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్

మొదటిపేజీ తరువాయి

విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

## భారత్‌తో వాణిజ్య సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

మొదటిపేజీ తరువాయి

విదేశాంగ విధానంలో ట్రంప్ సర్కారు కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు. చైనాను అధిగమించే ఉద్దేశంలో.. భారత్‌తో వాణిజ్య రిలేషన్‌ను దెబ్బతీసుకోవద్దు అని ఆమె సూచించారు. రష్యా నుంచి ఇంధనం ఎగుమతి చేసుకుంటుందన్న ఆరోపణపై భారత్‌పై అదనపు సుంకాలు విధించేందుకు ట్రంప్ నిర్ణయించిన విషయం తెలిసిందే. భారత్‌తో వాణిజ్య బంధానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆ దేశంతో సంబంధాలను పెంచుకోవాలని ఆమె తెలిపారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని ఢీకొడుతున్న భారత్‌పై ఆంక్షలు విధించడం వ్యూహాత్మక తప్పిదం అవుతుందని ఆమె అన్నారు. చైనాతో వాణిజ్య బంధాన్ని తెంపుకున్న సమయంలో.. అమెరికాకు ఇండియా కీలకం అవుతుందని హేలీ పేర్కొన్నారు.

## బెట్టింగ్ కోసం తండ్రిని హత్య చేసిన కొడుకు

మొదటిపేజీ తరువాయి

హనుమంతు మేస్త్రీగా పని చేస్తుండగా, పెద్ద కొడుకు రవీందర్ ఇంటర్ పూర్తి చేసి జులాయిలా తిరుగుతూ, బెట్టింగ్ ఆడుతూ డబ్బులు పోగొట్టుకున్నాడు. ఇటీవల అప్పులు పెరిగిపోవడం, కుమారుడి ఉన్నత విద్యకు డబ్బుల్లేక హనుమంతు సొంతూరులోని భూమి తాకట్టు పెట్టి రూ.6 లక్షలు తెచ్చాడు. ఈ డబ్బులపై కన్నేసిన రవీందర్ బ్యాంకులో వేస్తే భద్రంగా ఉంటుందని తన అకౌంట్‌లో రూ.2.5 లక్షలు జమ చేయించుకున్నాడు. ఈ డబ్బులను బెట్టింగ్ యాప్‌లో పెట్టి మొత్తం పోగొట్టుకున్నాడు. అకౌంట్‌లో ఉన్న డబ్బులు విత్ డ్రా చేద్దామని తండ్రి అడగ్గా స్నేహితుడికి ఇచ్చానని, త్వరలోనే ఇస్తాడని నమ్మించాడు. ఈ విషయంలో, అలానే బెట్టింగ్ ఆపాలని తండ్రి హనుమంతు, కొడుకు మధ్య తరచూ గొడవలు జరుగుతుండడంతో తండ్రిపై కక్ష పెంచుకున్నాడు. మంగళవారం మధ్యాహ్నం తండ్రి డబ్బుల గురించి నిలదీయగా స్నేహితుడు ఇచ్చేందుకు వస్తున్నాడంటూ ఎన్టీఆర్ నగర్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు.తన స్నేహితుడు డబ్బులతో పాటు సర్‌ప్రైజ్ ఇస్తాడని చెప్పి తండ్రి కళ్లకు రవీందర్ గంతలు కట్టి మాటల్లో పెట్టి అప్పటికే తెచ్చుకున్న కత్తితో తండ్రి గొంతులో పొడిచాడు. తీవ్ర రక్తస్రావమై తండ్రి అక్కడికక్కడే కుప్పకూలి మరణించాడు.

## లిపులేఖ్ ప్రాంతపై నేపాల్ అభ్యంతరం

మొదటిపేజీ తరువాయి



భారత్– చైనాల మధ్య వివాదాలు పరిష్కరించుకునే దిశగా ఇరుదేశాలు అడుగులు వేస్తున్న క్రమంలో లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర ్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. కాగా, భారత విదేశాంగ శాఖ దీనిపై స్పందిస్తూ ఈవిషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టంచేసింది. మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపాణిలు తమ దేశంలో భాగమని నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లోక్ బహదూర్ ఛెత్రి పేర్కొన్నారు. తమ మ్యాప్‌లోను ఇదే స్పష్టమవుతుందని వాదించారు. ఇప్పటికే ఈవిషయాన్ని చైనా ప్రభుత్వానికి కూడా తెలియజేశామన్నారు. భారత్– నేపాల్‌ల మధ్య ఉన్న సరిహద్దు సమస్యను దౌత్యపరమైన చర్చలతో పరిష్కరించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నేపాల్ వాదనలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి జైశ్వాల్ తీవ్రంగా స్పందించారు. 'లిపులేఖ్ ద్వారా భారత్– చైనాల మధ్య సరిహద్దు వాణిజ్యం తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈవిషయంలో మా వైఖరి స్థిరంగా, చాలా స్పష్టంగా ఉంది. లిపులేఖ్ ద్వారా మా వాణిజ్యం 1954లో ప్రారంభమై.. కొన్ని దశాబ్దాల పాటు– సాగింది. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఇటీ–వల దానికి అంతరాయం కలిగింది. ఇప్పుడు తిరిగి దాన్ని ప్రారంభించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రాదేశిక వాదనలను సమర్థించలేమన్నారు. దాని వాదనలపై ఎలాంటి చరిత్రాత్మక ఆధారాలు లేవన్నారు. కృత్రిమంగా చేపట్టిన సరిహద్దు మార్పులను తాము అంగీకరించబోమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. వివాదాల పరిష్కారం కోసం చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో భేటీ– అయ్యారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపారు. అనంతరం లిపులేఖ్, షిప్కి లా, నాథు లా మార్గాల ద్వారా వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాలని, ఇందుకు ఇరుదేశాలు అంగీకరించాయంటూ ఓ ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. లిపులేఖ్, కాలాపానీ, లింపుయాదురా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. నాటి కేపీ శర్మ వోలీ ప్రభుత్వం దీనిపై తీర్మానం చేయడంతో పాటు–.. పార్లమెంటులో ఆమోదముద్ర కూడా వేసింది. అయితే భారత్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. నేపాల్ వాటిని బేఖాతరు చేసింది.

# అసెంబ్లీలో ఎప్పుడు పెడతారు..?

మొదటిపేజీ తరువాయి

ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్ట పాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడిరచారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడిరచారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్టుకి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడిరది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు.సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందని ఏజీ వెల్లడిరచారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై




చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# మేడారంలో 40కోట్లతో స్మృతివనం

మొదటిపేజీ తరువాయి

ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు– మంత్రి ధనసరి అనసూయ వెల్లడిరచారు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు–ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు– చేస్తున్నట్టు– చెప్పారు. దీనితో పాటు– అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు– తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు– కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు– కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామనీ మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ–సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు– మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పనులను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడిరచారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు– తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు– వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

హైదరాబాద్, నినాదం:

ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు– ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈమేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నేషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నట్టు– ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ ఎలా ఉన్నాయి అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను సైతం పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధరించనున్నట్టు– ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

**రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం**

న్యూఢిల్లీ :

భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్దిస్ట్ సర్క్యూట్ –ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ– ఏర్పడనుంది. ఈ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు– బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు.

# తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

## కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా

## సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ

హైదరాబాద్, :

సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ–వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ–వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ–ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు– అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు– మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్‌కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎళ్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటానని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్

మొదటిపేజీ తరువాయి



ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిరది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్‌డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడిరది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషా పరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు– ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు– తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# హుస్నాబాద్‌లో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన గిరిజన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్, ఆగస్టు 21 (నినాదం) :** రాష్ట్రంలో బంజారాలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే తీజ్ పండుగకు విశిష్ట స్థానం ఉందని భవిష్యత్ తరాలకు తీజ్ పండుగ విశిష్టతను తెలియజేయ దానికే ఈ పండుగను జరుపుకోవడం చాలా సంతో షకరంగా ఉందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో గురువారం బంజారా భవన్ లో గిరిజన ఐక్య సంఘ నాయ కుల ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ముగింపు రోజున ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొ న్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముందు గా బంజారా సోదరి సోదరులకు అందరికీ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని, ఇలాంటి గొప్ప పండుగ విశిష్టత హుస్నాబాద్ ప్రాంతంలో పట్టణంలో జరుపుకోవడం చాలా సంతోషకరమైనటువంటి విషయమని ఆయన అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో అత్యధికంగా గిరిజన కుటుంబాలు నివాసముంటున్నాయని, వారి యొక్క సంస్కృతిని చాటి చెప్పేందుకు ఇంత పెద్ద పండుగను జరుపు కోవడం నా నియోజక వర్గంలో అదృష్టంగా భావిస్తు న్నారని మంత్రి తెలిపారు. బంజారుల సంస్కృతి సాంప్రదాయా లను భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా తీజ్ పండుగను జరుపుకోవడం వారి యొక్క పండగ విశిష్టతను తెలియజేసే విధంగా ఈ పండగను ఉత్సవాలను జరుపుకోవడానికి ముందుకు వచ్చిన గిరిజన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం గిరిజన మహిళలతో ,నాయకులతో కలిసి సంప్రదాయం ప్రకారం తీజ్ బుట్టలను ఎత్తుకొని గిరిజనులతో నృత్యం చేసి మంత్రి అందరిని అలరించారు. అనంతరం హుస్నాబాద్ ప్రాంత గిరిజన నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను సాంప్రదాయ పద్ధతిలో తల పాగా చుట్టి మంత్రిని ఘనంగా సన్మానించారు. అనంతరం బంజారా తీజ్ ఉత్సవం హుస్నాబాద్ వీధుల గుండా ర్యాలీగా వెళ్లి అనంతరం ఎల్లమ్మ చెరువులో తొమ్మిది రోజుల పూజలందుకున్న తర్వాత నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ప్రాంత గిరిజన నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## COSYN LIMITED

CIN: L72200TG1994PLC017415
ప్లాట్ నెం. 15, టిపి హౌస్, 3వ అంతస్తు, జైహింద్ ఎన్‌క్లేవ్, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081-ఇండియా. ఫోన్: +91 733 066 6517 - 20, ఫ్యాక్స్: +91 (40) 4000 9888, ఇ-మెయిల్ ఐడి: comsec@cosyn.in. web: www.cosyn.in

**ప్రకటన**

**కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ & ప్రొటెక్షన్ ఫండ్ (IEPF) బదిలీ.**

వాటాదారులందరికీ తెలియజేయునది ఏమనగా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ & ప్రొటెక్షన్ ఫండ్ (అకౌంటింగ్, ఆడిట్, బదిలీ మరియు రీఫండ్) రూల్స్, 2016 ("రూల్స్")లోని సవరించిన నిబంధనల ప్రకారం ఆర్థిక సంవత్సరం 2017-18 కొరకు ప్రకటించిన తుది డివిడెండ్‌ను గడిచిన ఏడు సంవత్సరముల కాలములో క్లయిమ్ చేయని వాటిని తేది: 04.12.2025న లేదా ఆలోగా IEPF కు క్రెడిట్ చేయబడును. రూల్స్‌లోని ప్రొసీజర్ ప్రకారం వరుసగా గడచిన ఏడు సంవత్సరములలో కరస్పాండింగ్ షేర్లపై క్లయిమ్ చేయని డివిడెండ్ల తాలూకు షేర్లు కూడా IEPF కు బదిలీ చేయబడును.

పైన తెలిపిన రూల్స్ ప్రకారం IEPFకు బదిలీ చేయుటకు గాను షేర్లు కలిగిన సంబధిత షేర్ హోల్డర్లందరికి విడివిడిగా నోటీసులు పంపడమైనది. అట్టి వాటాదారుల పూర్తి వివరములు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.cosyn.in వద్ద లభించును.

ఇందుకు సంబంధించిన ఈ క్రింది వాటిని గమనించవలెను.

1. **ఒక వేళ మీ భౌతిక రూపములో షేర్లు కలిగియున్నచో:** డూప్లికేట్ షేర్ సర్టిఫికెట్(లు) లను జారీ చేసి IEPFకు బదిలీ చేయబడును. మీ పేరు(లు)లతో నమోదైన ఒరిజినల్ షేర్ సర్టిఫికెట్(లు) మీ వద్ద ఉన్నచో అవి ఆటోమెటిక్‌గా రద్దు అగును.
2. **ఒక వేళ ఎలక్ట్రానిక్ రూపములో కలిగియున్నచో:** IEPFకు బదిలీ చేయుట కొరకు మీ డిమ్యాట్ అకౌంట్‌లో షేర్లను డెబిట్ చేయబడును.

ఒక వేళ సదరు గడువు తేదీర లేదా ఆలోగా క్లయిమ్‌లను అందుకోనిచో కంపెనీవారు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా IEPF అథారిటీ పేరున కరస్పాండింగ్ ఈక్విటీ షేర్లను మరియు డివిడెండ్లను బదిలీ చేయబడును. సదరు రూల్స్‌ను అనుసరించి IEPFకు క్లయిమ్ చేయని డివిడెండ్ మొత్తము మరియు షేర్లను బదిలీకి సంబంధించి కంపెనీకి వ్యతిరేకముగా ఎటువంటి క్లయిమ్‌లు చెల్లవని గమనించగలరు. కానీ కంపెనీ నుండి అర్హత ఉత్తర్వును పొందిన తరువాత ఆన్‌లైన్ ద్వారా సూచించిన ఫారం IEPF-5 లో దరఖాస్తు చేసుకొనుట ద్వారా IEPF అథారిటీ నుండి షేర్లు మరియు డివిడెండ్లు క్లయిమ్ చేసుకోవచ్చని సంబంధితవాటాదారులందరు గమనించవలెను.

పైన తెలిపిన విషయమై ఏవైన ఫిర్యాదులున్నచో వాటాదారులు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ మెస్సర్స్ ఎక్స్‌ఎల్ సాఫ్ట్‌టెక్ సిస్టమ్స్ లిమిటెడ్, 3, సాగర్ సొసైటీ, రోడ్ నెం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఇ-మెయిల్: xlfield@gmail.com కు తెలుపవచ్చును లేదా కంపెనీ యొక్క comsec@cosyn.in కు వ్రాయవచ్చును.

Cosyn Limited కొరకు
సం/-
రావి విష్ణు
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 22.08.2025
ప్రదేశం: హైదరాబాద్



## Protium — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు అనుబంధం- IV ప్రకారం సెక్షన్ 13(4) క్రింద నోటీసు)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (SARFAESI చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 10 జూన్, 2025తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: మధు జువెల్లరీ వర్క్స్ ప్రతినిధిగా ప్రొప్రైటర్ దిడ్డి మధుకర్ తండ్రి లేట్ డి. నాగభూషణం మరియు సహ-రుణగ్రహీతలు: 1. దిడ్డి మధుకర్ తండ్రి లేట్ డి. నాగభూషణం 2. డి. రామేశ్వరి భర్త దిడ్డి మధుకర్** వారికి చెందిన **రుణ ఖాతా నెం. GS018EEL2323843** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది: 06 జూన్, 2025 నాటికి రూ. 25,94,383.72/- (రూపాయిలు ఇరవై ఐదు లక్షల తొంభై నాలుగు వేల మూడు వందల ఎనభై మూడు మరియు పైసలు డెబ్బై రెండు మాత్రమే)ను** నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడుతూ చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 19 ఆగస్టు, 2025న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది: 06 జూన్, 2025 నాటికి రూ. 25,94,383.72/- (రూపాయిలు ఇరవై ఐదు లక్షల తొంభై నాలుగు వేల మూడు వందల ఎనభై మూడు మరియు పైసలు డెబ్బై రెండు మాత్రమే)**మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**

**ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా ఆజంపురా, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, చార్మినార్, కందికల్ గేట్ లక్ష్మీనగర్ వద్ద గల 210 చ.గ.లు లేదా 176.40 చ.మీ.ల సమానమైన విస్తీర్ణము నం. 18-3-496/19 (పిటిఐఎన్ నం. 1041817298) గల ఇల్లు యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** జాన్‌కు చెందిన ఖాళీ ప్లాట్, **దక్షిణం:** విక్రయదారు చెందిన ఖాళీ ప్లాట్, **తూర్పు:** 15'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** విక్రయదారుకు చెందిన భూమి. అన్ని ఇతర హక్కులు, భవనములు, అభివృద్ధులు మరియు అనుబంధ సౌకర్యములతో కలిపి.

తేది: 19 ఆగస్టు, 2025
ప్రదేశము: హైదరాబాద్, తెలంగాణ
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు
(అధీకృత అధికారి)


# గణేష్ నవరాత్రులను శాంతియుతంగా, భద్రతతో నిర్వహించాలి

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్**



**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం) :** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సూచిం చారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున ఆయన పలు మార్గదర్శకాలను జారీ చేశా రు. తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలి గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణేష్ ప్రతిమ ఎత్తు, మండపం ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలను తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్ లో నమోదు చేయాలిని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు అనుమతులు జారీ చేస్తారు. అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్,, పోలీస్ సూచనలను మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి.నిర్వహణ మరియు భద్రతా చర్యలు మండపాలకు విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. ప్రమాదాలు జరగకుండా నాణ్యత గల వైర్లు వాడాలి. అగ్ని ప్రమాదాలు నివారిం చడానికి నీటి బకెట్లు, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి. శబ్ద కాలుష్యం నివారిం చడానికి కేవలం రెండు స్పీకర్లు మాత్ర మే వాడాలి. వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలగ కుండా పరిమిత శబ్దంతో పాటలు పెట్టాలి. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ తప్పనిసరిగా ఉండాలి. కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు స్పష్టంగా కనిపిం చేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. నిమజ్జనం సమ యంలో ప్రతి మండపం నుంచి కనీసం ఐదుగురు బాధ్యత గల సభ్యులు ఉండాలి. మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకర నృత్యాలు చేయడం పూర్తిగా నిషేధం. అన్నారు. మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రసంగాలు లేదా పాటలు ప్రదర్శించకూ డదు. పోలీస్ తనిఖీల కోసం మండపం వద్ద ఒక పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలి అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.గణేష్ నవరాత్రులు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి అన్ని మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కమిషనర్ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.


## Protium — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలంగా తెలియజేయదమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 9తో చదవబడు సదరు చట్టము*లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకముదారు **లాంఛనప్రాయముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు చెందవలసిన బకాయి మొత్తం క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబరు/ బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ | పంపిన డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | **షకీల్ అండ్ సన్స్ కిరణం అండ్ జనరల్ స్టోర్** మరియు యజమాని **ఇర్ఫానా బేగం భర్త మొహమ్మద్ షకీల్ అహ్మద్** మరియు సహ-రుణగ్రహీతలు **1. ఇర్ఫానా బేగం భర్త మొహమ్మద్ షకీల్ అహ్మద్, 2. మొహమ్మద్ షకీల్ అహ్మద్ కేరాఫ్ మొహమ్మద్ షకీల్ అహ్మద్, 3. మొహమ్మద్ వాసిఫ్ సక్లిన్ తండ్రి మొహమ్మద్ షకీల్ అహ్మద్/ GS035EEL2394397/** వరంగల్, తెలంగాణ | సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ అధికారి పరిధిలోని మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ సిటీ, మండలం మరియు జిల్లా, రంగ్‌శల్‌పేట్ వద్ద ఉన్న మొత్తం 225-46 చదరపు గజాలు లేదా 188.51 చదరపు మీటర్లు విస్తీర్ణము గల మున్సిపల్ ఇం.నెం.19-2-60 గల ఖాళీ ప్రదేశముతో ఇల్లు. సరిహద్దులు: తూర్పు: 14 అ.ల సి.సి. రోడ్, పశ్చిమం: మొహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ యొక్క ఇంటి నం.: 19-2-125, ఉత్తరం: బిక్కి నర్సయ్య & అష్రాఫ్ ఖాన్ యొక్క ఇంటి నం.: 19-2-58, దక్షిణం: శ్రీధర్ యొక్క ఇంటి నం. : 19-2-61 & ఇతరుల ఇల్లు. | **11 మార్చి, 2025** రూ. 21,47,795.44/- | 20-08-2025 |
| 2 | **శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్** మరియు యజమాని **రవీందర రెడ్డి కుందనపల్లి** మరియు సహ-రుణగ్రహీతలు **1. శ్రీ రవీందర రెడ్డి కుందనపల్లి, 2. గీత కుందనపల్లి భర్త కె. రవీందర్ రెడ్డి/GS005LAP1126132/** వరంగల్, తెలంగాణ | వరంగల్ అర్బన్ సిటీ మరియు జిల్లా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హన్మకొండ, శ్రీరామ్ రావ్ కాలనీ వద్ద ఉన్న హన్మకొండ గ్రామం, సర్వే నెం. 972లోని వరంగల్, కెయుడిఎలోని లేఅవుట్ నెం. 33/2003లో 282.0 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.2 గల ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.1, దక్షిణం: ప్లాట్ నెం.3, తూర్పు: 40'-0" వెడల్పు రోడ్, పశ్చిమం: ఎ.పి.ఎస్.ఇ.బి. పార్క్ **ఆస్తి 2:** ఇం.నెం. 1-9-1235/50/బికి సమీపాన వరంగల్ (అర్బన్) జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలోని మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హన్మకొండ, హంటర్ రోడ్, ఫేజ్-2, శ్రీ రామారావు కాలనీ వద్ద ఉన్న వరంగల్ అర్బన్ జిల్లా, హన్మకొండ రెవెన్యూ గ్రామం మరియు మండలం, సర్వే నెం.984లోని 250.0 చ.గ.లు లేదా 209.02 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి ప్లాట్ నెం.8 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.7, దక్షిణం: ప్లాట్ నెం.9, తూర్పు: ప్లాట్ నెం.13, పశ్చిమం: 80 అ.ల వెడల్పు రోడ్. | **17 జనవరి, 2025** రూ. 1,19,66,519.69/- | 20-08-2025 |

తేదీ: 20 ఆగస్టు 2025, ప్రదేశం: వరంగల్, తెలంగాణ — సం/- అధీకృత అధికారి- ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున



## బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI — ఖైరతాబాద్ బ్రాంచ్

बैंक ऑफ़ इंडिया / బ్యాంక్ ఆఫ్ ఇండియా
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924.

**స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 30.05.2025** ప్రకారము రుణగ్రహీత **శ్రీ కనుమర్ రజని కుమార్ రాజు,** రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, కొండూర్ గ్రా॥, రాజ రాజేశ్వరినగర్ వద్ద సర్వే నెంలు. 78 నుండి 93 లలోని 600 చ॥గ॥లలో 58 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 175 & ఎఎంపి, 176లలో 1330 చ॥అ॥ల కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్‌తో కలుపుకొని "ఇఎంఆర్ ఎలైట్" అను అపార్ట్‌మెంట్ నందు బ్లాక్-బి గల 4వ అంతస్తులోని సగం పూర్తైన ఫ్లాట్ నెం. 401 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 41,96,140.81 + 29.05.2025** నుండి గృహ రుణము (86097511000611) కొరకు సాలుకు **@10.20%** రేటు చొప్పున వడ్డీ + సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీ మరియు **రూ. 17,71,706.30 + 29.05.2025** నుండి ఆస్తి రుణం (860962810000002) కొరకు సాలుకు **@9.25%** రేటు చొప్పున నెలవారి వాయిదాలతో వడ్డీ + సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీ, చార్జీలు, వ్యయములు మొ॥గు॥ కొలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

**కానీ సదరు రుణగ్రహీత(లు) శ్రీ కనుమర్ రజని కుమార్ రాజు** రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 20 ఆగస్టు, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

**శ్రీ కనుమర్ రజని కుమార్ రాజును** మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 41,96,140.81 + 30.01.2024** నుండి గృహ రుణము (86097511000611) కొరకు సాలుకు **@9.70%** రేటు చొప్పున నెలవారి వాయిదాలతో వడ్డీ + సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీ మరియు **రూ. 17,71,706.30 + 29.05.2025** నుండి ఆస్తి రుణం (860962810000002) కొరకు సాలుకు **@8.75%** రేటు చొప్పున వడ్డీ + సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీ మరియు చార్జీలు, వ్యయములు మొ॥గు॥ క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

**స్థిరాస్తుల వివరణ:** రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, కొండూర్ గ్రా॥, రాజ రాజేశ్వరినగర్ వద్ద సర్వే నెంలు. 78 నుండి 93 లలో ఉన్న 600 చ॥గ॥లలో 58 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 175 & 176లలో 1330 చ॥అ॥ల కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్‌తో కలుపుకొని "ఇఎంఆర్ ఎలైట్" అను అపార్ట్‌మెంట్ వద్ద బ్లాక్-బి గల 4వ అంతస్తులో సగం పూర్తైన ఫ్లాట్ నెం. 401 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం.

తేది: 20 ఆగస్టు, 2025,
ప్రదేశం: హైదరాబాద్,
బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి,
ఖైరతాబాద్ బ్రాంచ్


# స్టార్ ఫంక్షన్ హాల్‌లో వినాయక చవితి ముందస్తు చర్చలు

**నాగారం, దమ్మాయిగూడ పురపాలక సంఘాల పరిధి గణేష్ మండపాల సమన్వయ సమావేశం**



**కీసర, ఆగస్టు 21, (నినాదం) :** కీసర మండలం, నాగారం, దమ్మాయిగూడ పురపాలక సంఘాల పరిధిలో గణేష్ మండపాల ఏర్పాటు, నిమజ్జన ఏర్పాట్లపై సమన్వయ సమావేశం, వచ్చే వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలు, నిమజ్జన ఏర్పాట్లపై నాగారం స్టార్ ఫంక్షన్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కీసర ఆర్ డి ఓ పర్యవేక్షణలో జరిగింది. నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకట్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో అధికారులు, కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య సూచనలు తెలుపుతూ... గణేష్ మండపాలకు మున్సిపల్, పోలీస్ శాఖల ముందస్తు అనుమతి తప్పనిసరి. విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాద నియంత్రణ పరికరాలు, జనరేటర్లు, సౌండ్ సిస్టమ్లు, డీజేపై కచ్చితమైన నిబంధనలు, అనుమతి లేకుండా ఏర్పాటైన మండపాలపై చట్టపరమైన చర్యలు, నిమజ్జనం కోసం ట్రాఫిక్ శాఖ ప్రత్యేక రూట్ మ్యాప్, డ్రోన్ కెమెరాల నిఘా, పోలీస్ పికెట్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు. ఇరిగేషన్ శాఖ ద్వారా నిమజ్జన కుంటల పరిశుభ్రత, నీటి మట్టం, భద్రతా పర్యవేక్షణ. మత్స్య శాఖ చేపల సంరక్షణ చర్యలు. పెద్ద విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేక క్రేన్లు, బార్జిలు సిద్ధం. కీసర ఆర్ డి ఓ మాట్లాడుతూ..ఇది ప్రభుత్వ బాధ్యత కాదు, మండపాల నిర్వాహకులు, కాలనీ సంఘాలు కూడా సమానంగా సహకరించాలి. చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటే వేడుకలు మరింత సజావుగా సాగుతాయి అని తెలిపారు. ఈ సమావేశంలో మండప నిర్వాహకులు, కాలనీ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను తెలియజేసి, వాటికి తగిన పరిష్కారం అందిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు. పూర్తిగా సహకార వాతావరణంలో ఈ సమావేశం ముగిసింది అని తెలిపారు. ఈ సమావేశ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితర ప్రభుత్వ సిబ్బందులు, గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ అసోసియేషన్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నింగ్ బాడీకి కార్యదర్శుల ఎన్నిక




**హైదరాబాద్, (నినాదం):** జిల్లా వినియోగదారుల ఫోరం అడ్వొకేట్స్ అసోసియేషన్, హైదరాబాద్ జిల్లా వినియోగ దారుల వివాదాల పరిష్కార కమిషన్లు 1, 11, 111, హైదరాబాద్‌లో ప్రాక్టీసు చేసే అడ్వొకేట్లు ఏర్పాటు చేశారు. వారు 2025-2027 సంవత్సరానికి గవర్నింగ్ బాడీకి కార్యదర్శులను ఎన్నిక చేశారు. ఎన్నికైన కార్యదర్శులు ఇవే... అధ్యక్షుడు ఎం.ఆర్.బి. మనికందన్,ఉపాధ్యక్షుడు ఎస్. ప్రవేరీద్ కుమార్, సాధారణ కార్యదర్శి పి. లక్ష్మీ నరసింహం,సంయుక్త కార్యదర్శి ఎం.ఎ. మధుమతి,ఖజానా ఆర్. నితిషా, కార్యనిర్వహక సభ్యులుగా పి. సంతోషి కుమారి, బి. కిరణ్ కుమార్, గజ్జల శ్రుతి ఎన్నికయ్యారు.


## బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI — ఖైరతాబాద్ బ్రాంచ్

बैंक ऑफ़ इंडिया / బ్యాంక్ ఆఫ్ ఇండియా
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924.

**స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 02.01.2025** ప్రకారము రుణగ్రహీత **శ్రీ స్వాగత్ శ్యామ్ బన్నిక్,** మంత్రి సెలెస్టియా వద్ద 18వ అంతస్తులోని అపార్ట్‌మెంట్ నెం. 1806, బ్లాక్ నెం. సిలో షెడ్యూల్ ఎ లో ఉన్న మొత్తం ఆస్తి 11 ఎకరాలు 15 గుంటలు నానక్‌రామ్‌గూడ గ్రామంలో సర్వే నెంలు. 126, 127, 130, 131, 132 మరియు 133లలో ఉన్న శేరిలింగంపల్లి మున్సిపల్ కౌన్సిల్ మరియు సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ విస్తీర్ణము 980 చ॥అ॥ల ఎస్‌బిఎ మరియు అవిభాజ్యవాటా గల సూపర్ బిల్టప్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్/1వ అంతస్తులోని 1 కార్ పార్కింగ్ స్థలంతో పాటు అపార్ట్‌మెంట్ యొక్క మొత్తం కామన్ ఏరియా మరియు విభజించబడని వాటా శ్రీ స్వాగత్ శ్యామ్ పేరు గల వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 40,12,198.32 + 02.01.2025** నుండి గృహ రుణము (860975110000409) కొరకు సాలుకు **@9.00%** రేటు చొప్పున వడ్డీ + సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీ, చార్జీలు, వ్యయములు మొ॥గు॥ కొలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

**కానీ సదరు రుణగ్రహీత(లు) శ్రీ స్వాగత్ శ్యామ్ బన్నిక్** రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 20 ఆగస్టు, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.


**శ్రీ స్వాగత్ శ్యామ్ బన్నిక్‌ను** మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 34,88,924.51 + 02.01.2025** నుండి గృహ రుణము (860975110000409) కొరకు సాలుకు **@9.15%** రేటు చొప్పున నెలవారి వాయిదాలతో వడ్డీ + సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీ మరియు చార్జీలు, వ్యయములు మొ॥గు॥ క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

**స్థిరాస్తుల వివరణ:** మంత్రి సెలెస్టియా వద్ద ఉన్న 18వ అంతస్తులోని అపార్ట్‌మెంట్ నెం. 1806, బ్లాక్ నెం. సి. లోని షెడ్యూల్ ఎ లో ఉన్న మొత్తం ఆస్తి 11 ఎకరాలు 15 గుంటలు నానక్‌రామ్‌గూడ గ్రామంలో ఉన్న సర్వే నెంలు. 126, 127, 130, 131, 132 మరియు 133లలో ఉన్న శేరిలింగంపల్లి మున్సిపల్ కౌన్సిల్ మరియు సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ విస్తీర్ణము 980 చ॥అ॥ల ఎస్‌బిఎ మరియు అవిభాజ్యవాటా గల సూపర్ బిల్టప్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్/1వ అంతస్తులో 1 కార్ పార్కింగ్ స్థలంతో పాటు అపార్ట్‌మెంట్ యొక్క మొత్తం కామన్ ఏరియా మరియు విభజించబడని వాటా శ్రీ స్వాగత్ శ్యామ్ పేరున ఉన్న ఆస్తి యావదాస్తి. **స్థలం సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి (సర్వే నెంలు. 130 & 115/1), **దక్షిణం:** ప్రతిపాదిత 45 మీటర్ల రోడ్డు, **తూర్పు:** 36 మీటర్ల వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి భూమి (సర్వే నెంలు. 123, 124 & 126). **అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, **పడమర:** సి 1805.

తేది: 20 ఆగస్టు, 2025,
ప్రదేశం: హైదరాబాద్,
బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి,
ఖైరతాబాద్ బ్రాంచ్


# కీర్తి నగర్ కాలనీలో రోడ్డు సమస్యల పరిష్కారానికి కృషి!



**అల్వాల్. ఆగస్టు21(నినాదం న్యూస్) :** కీర్తి నగర్ అసోసియేషన్ సభ్యులు, మచ్చ బొల్లారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ధర్మకాంట నుండి డి-మార్ట్ వెళ్లే రోడ్ గ్రీన్ ల్యాండ్స్ ఎంక్లేవ్ కాలనీ మెయిన్ ఎంట్రీ వరకు రహదారి సమస్యను వివరించారు.ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి "ఈ రహదారి 15 నుండి 20 కాలనీలకు నివాస మరియు వాణిజ్య అవసరాల కోసం అత్యవసరం" అని పేర్కొంటూ, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్ పనులు చేపట్టాలని ఆదేశించారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, కీర్తి నగర్ అసోసియేషన్ సభ్యులు మచ్చ బొల్లారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ ను మరియు ఎస్.ఈ. గారిని కలసి, కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్య అయిన సీసీ రోడ్ నిర్మాణం కోసం వినతిపత్రాన్ని సమర్పించారు.అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి కి ప్రజల పట్ల ఉన్న నిబద్ధత మరియు అభివృద్ధిపై దృష్టిని వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కీర్తి నగర్ కాలనీ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ బస్తీలో సమస్యలు

**పర్యటించి పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**దశల వారీగా పరిష్కారానికి హామి, వెల్ఫేర్ కమిటీ వేసుకోవాలని బస్తీ ప్రజలకు సూచనలు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు21 (నినాదం):** కీసర మండలం దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ పర్యటిం చారు. అక్కడి సమస్యలను కలెక్టరు ప్రత్యక్షం గా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 బ్లాకులలో ఉన్న సమస్య లలో కొన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని తప్పకుండా మీ సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని కలెక్టరు తెలిపారు. ఎలక్ట్రిసిటి ఫ్లక్ట్యువేషన్, ట్రాన్స్ ఫార్మర్లకు కంచెతో భద్రత, కొన్ని ట్రాన్స్‌ఫర్మర్లను వేరే చోటికి మార్చడం వంటి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని కలెక్టరు తెలిపారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ కొరకు సెల్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామని సూచించారు. వర్షం నీరు పోవడానికి పైప్ లైన్ల మరమ్మత్తులు, ఇళ్లలో గోడలు బీటలు వారి నీరు కారడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని, అదే విధంగా లిఫ్ట్ మరమ్మత్తులు చేయించడమే కాకుండా సెల్లార్ లోని నీటి వల్ల ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఆడుకోవడానికి పార్కు, ఆట వస్తువులు సమకూర్చడమే కాకుండా పార్కు ప్రక్కనే ఉన్న సంపుకు ప్రహరీ ఏర్పాటు చేస్తామన్నారు. 9వ అంతస్తు పైన నీరు కారకుండా పైన మొత్తం చిప్పింగ్ వర్క్ చేయిస్తామని, స్కూలు, బస్తీ దవఖానా, అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామన్నారు. స్ట్రీట్ లైట్లు, బస్సు సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటి వారు ప్రతిరోజు వచ్చి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా మీ పరిసరాలను మీరు శుభ్రంగా ఉంచుకుంటే పాములు, తేళ్లురావని స్థానికులకు సూచించారు. ప్రతి ఇంటిలోనికి నీరు వస్తుందని, డ్రైనేజీ వాటర్ పైకి వస్తున్నాయని స్థానికులు తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ధార్మికత, ఆధ్యాత్మిక పెంపొందేలా మీరు కోరిన చోట మందిరం, మసీదు, చర్చి నిర్మించి ఇస్తామని కలెక్టరు సూచించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఎన్నికలు నిర్వహించాలని కొంత మందిని ఎన్నుకొని వారిద్వారా ప్రస్తుత సమస్యలు కాకుండా భవిష్యత్తులో ఎదురయే సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. ఇవే కాకుండా స్థానికులు కోరిన స్మశాన వాటిక, సెల్ టవర్, ఉపాధి వంటి సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టరు వివరించారు. కలెక్టర్ అన్ని బ్లాకులు కలియ తిరిగి సమస్యలను పరిశీలించి స్పందించినందుకు స్థానికులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా హౌజింగ్ అధికారి రమణ మూర్తి, కీసర ఎంఆర్ఓ అశోక్, దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల విభజనలో పారదర్శకత పాటించాలి

### బిజెపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 21 (నినాదం):** కల్వకుర్తి మున్సిపాలిటీలోని వార్డుల విభజనలో పారదర్శకత పాటించి, ప్రజాస్వామ్యబద్ధంగా విభజన చేయాలని బిజెపి నాయకులు గురువారం ఆర్డీఓ జనార్ధన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన ఓటర్ లిస్ట్ అవగాహన సదస్సులో బిజేపీ నాయకులు పాల్గొన్నారు. ఇటీవల కల్వకుర్తి ఆర్డీవోగా నూతనంగా నియమించబడిన జనార్ధన్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి లోని ఓటర్‌లిస్టులో గలపలు సమస్యలను లిఖితపూర్వకంగా అంద జేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ బీజేపీ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వార్డులను విభజించేటప్పుడు గతంలో అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా విభజన చేయడం జరిగిందని ఆరోపించారు. వార్డుల విభజన జరిగేటప్పుడు అన్ని పార్టీల సమ్మతి తీసుకొని పారదర్శకంగా విభజన చేయాలని కోరారు. బిఎల్వోలు ప్రజలకు అందుబాటులో ఉం డడం లేదని ఆర్డీఓకు చెప్పారు. అలాంటివారిపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. తిలక్ నగర్ కాలనీ ప్రజలకు స్థానికంగానే పోలింగ్ బూతు ఏర్పాటు చేయాలని కోరారు. ఒక ఇంట్లోని ఓట్లు అన్నీ కూడా ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి యువతీ, యువకులకు వెంటనే ఓటర్ నమోదు



కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇంటి నెంబర్ల ప్రకారం కాకుండా బౌండరీల ప్రకారం వార్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని వార్డుల విభజన జరుగుతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, నాయకులు, చందు ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు విద్యాభివృద్ధిలో ముందుండాలి: కలెక్టర్ సంతోష్

### పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### విద్యార్థులకు స్వయంగా గణిత బోధన

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 21 (నినాదం) :** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లను కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ మొదటగా పాఠశాల భవనం, తరగతిగదులు, ప్రాం గణం, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించారు. విద్యా ర్థులు ఎంతమంది తరగతులకు హాజరయ్యారో, ఉపాధ్యాయుల హాజరు పరిస్థితి ఎలా ఉందో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందిస్తున్న బోధన నాణ్యత, మౌలిక సదు పాయాలు, మరుగుదొడ్ల వాడకం, తాగునీటి సౌకర్యం వంటి అంశాలపై సవివరంగా ఆరా తీశారు. ప్రత్యే కంగా పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ బాదావత్ సంతోష్ సంభాషణ జరిపారు. విద్యార్థులకు జిల్లా కలెక్టర్ స్వయంగా గణిత సబ్జెక్టులో పాఠం బోధిస్తూ, వారి అర్థం చేసుకునే స్థాయిని, నేర్చుకునే సామర్థ్యా లను పరిశీలించారు. గణిత సబ్జెక్టుల్లో కష్టమైన



ప్రశ్నలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరిస్తూ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచేలా కలెక్టర్ బాలి కలను ప్రోత్సహించారు. కలెక్టర్ విద్యార్థులను ఉద్దే శించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా చదువు కోవాలని, పరీక్షల సమయంలో ధైర్యంగా రాయాలని సూచించారు. పాఠశాల విద్య నాణ్యత మెరుగు పడ టమే కాకుండా, భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధిం చాలని ఆకాంక్షించారు. బాలికలు విద్యాభివృద్ధిలో ముందుండాలి. విద్య ద్వారానే భవిష్యత్ మెరుగ వుతుంది. చదువుతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి. పరీక్షల్లో ధైర్యంగా రాయండి,



ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినండి అని సూచించారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి సృజనాత్మక పద్ధతుల్లో బోధన చేయాలని, ఉపాధ్యాయులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచిం చారు. ముఖ్యంగా గణితంలో వెనకబడిన విద్యార్థు లను గుర్తించి వారిపై ప్రత్యేక సరిత వహించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. తమతో కలెక్టర్ నేరుగా గణితం బోధించడం ప్రత్యేక అనుభవమని పలువురు విద్యార్థినిలు పేర్కొన్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న గోదావరి

### 3వ ప్రమాద స్థాయికి చేరువులో వరదనీరు



**మణుగూరు ఆగస్టు 21 (నినాదం):** ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో గోదావరి నదికి భారీగా వర్దనీరు వచ్చి చేరింది. గోదావరి ఉపనదులైన మంజీరా ప్రాణహిత శబరి ఉపనదులు పొంగిపొర్లి గోదావరి నదిలోకి భారీ వరద నీరు చేరడంతో, నది పరవళ్ళు తొక్కుతూ ప్రమాద స్థాయికి చేరింది. గత రెండు రోజుల నుంచి క్రమంగా పెరుగుతున్న గోదావరి గురువారం సాయంత్రం మూడు గంటలకి వరద నీరు 51.80 అడుగులకు చేరింది. దీంతో రెండో ప్రమాద హెచ్చరికను దాటి మూడో ప్రమాద హెచ్చరిక చెరువులోకి వరదనీరు రావడంతో, గోదావరి వరద నీరు ఒడ్డు ఎక్కి ప్రవహించడంతో పల్లప్రాంతాలన్నీ ముంపు గురయ్యాయి. మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దగ్గర ఉన్న సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ ప్రాజెక్టు వరదనీరుతో ముంపు గురైంది. అలాగే మణుగూరు మండలం రామాంజరంగ్రామపంచాయతీ పరిధిలో కొండాయిగూడెం వద్ద గోదా వరి నది పుష్కర్ ఘాటును ముంచేసి శివాలయం దరిదాపుల్లో నుంచి ప్రవహిస్తుంది. చిన్నరావి గూడెం వద్ద మిషన్ భగీరథ ప్లాంట్ ని ముం చేసి ప్రవహిస్తుంది. దీంతో జిల్లా కలెక్టరజితేష్ వి పాటిల్ ఆదేశాలతో ప్రభుత్వ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ గ్రామాలకి గ్రామాలను ఖాళీ చేపిస్తున్నారు. అలాగే పినపాక మండలంలో చింతల బయ్యారం రావి గూడెం భూపతి రావుపేట ప్రభావిత గ్రామాల ప్రజలను పోలీసులు రెవెన్యూ అధికారులు కాపలా కాస్తున్నారు. ప్రజలెవరూ గోదావరి నదిలోకి చేపలు వేటకు వెళ్లకూడదని నదీ ప్రవాహాన్ని గమనిస్తూ ముంపు గ్రామాల ప్రజల కు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గోదావరి పొంగిపొర్లడంతో తీర ప్రాంతాల్లో ఉన్న పంట లు వరద నీటిలో మునిగి రైతులకు భారీ నష్టం చేకూర్చినట్టు అనధికార వర్గాల సమాచారం మట్టి తెలుస్తుంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వరద ప్రవాహాన్ని ఎదుర్కొనేందుకు ఎన్ డి ఎఫ్ ఆర్ ఎఫ్ బృందాలను రంగంలోకి దింపి గోదావరి వరద నీటిని పర్యవేక్షిస్తున్నారు. పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

### ఖలీల్ వాడిలో

# వన్ వే ఏర్పాటు

### రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆవరణలో పెయిడ్ పార్కింగ్

### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 21 (నినాదం)** :నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కమాండ్ కంట్రోల్‌హాల్‌లో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హాజరయ్యారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో ఖలీల్ వాడి యందు ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతున్న సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వాహనాదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుం డా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి హాస్పటల్ సంబంధించిన వారు వారిపరిధిలో ఉన్నటువంటి మెడికల్స్ , పార్కింగ్ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, ఎంక్రోచ్మెంట్లు (ఆక్రమణలు) అంబులెన్స్ గురించి సంబంధిత డాక్టర్ల సూచ నలు, సలహాల మేరకు భవిష్యత్తులో వాటి నివారణ కోసం తీసు కోవాల్సిన జాగ్రత్తల కోసం క్షుణ్ణంగా తెలియజేశారు. జిల్లాలోని అన్ని శాఖలను సమన్వయం పరుచుకుంటూ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కౌన్సిల్ భవిష్యత్తులో అన్ని రకాల సమస్యలపై తక్షణ పర్యవేక్షణ చేసి వాటి నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. భవిష్యత్తులో రాజీవ్ గాంధీ ఆడిటోరియం పేడ్ పార్కింగ్ గా ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో 24 గంటల వరకు కారుకు 50 రూపాయలు, ఆటోకు 30 రూపాయలు, ద్విచక్ర వాహనానికి 20 రూపాయలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఈసౌకర్యాన్నిహాస్పిటల్స్‌కు వచ్చేటటు వంటి పేషెంట్లు, వారి బంధువులు కు తెలపాలని అన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ మెడికల్ గైడెన్స్ తప్పనిసరిగా పాటిం చాలని, సూచనలు ఎవరైనా పాటించని యెడల వారిపై ప్రభు త్వపరంగా జరిమానాలు లైసెన్సుల రద్దు చేయడం జరుగుతుం దని తెలియజేశారు. సమావేశంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వా రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ రాజశ్రీ, అదనపు మునిసిపల్ కమిషనర్ రవి, ఐఎంఏ ప్రెసిడెంట్ అజె శ్రీనివాస్, నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, డాక్టర్లు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తున్నారు

### జిల్లా సంక్షేమ అధికారి రసూల్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 21(నినాదం):** నిజామాబాద్ జిల్లాలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో మంచి ప్రగతిని సాధిస్తున్నారని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి అన్నారు. జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో, మానసిక దివ్యాంగుల తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లాసంక్షేమ అధికారి రసూల్ బి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయి యోగా కార్యక్రమంలో పాల్గొని, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. అదేవి ధంగా ఈ సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం రోజు మానసిక వికలాంగులు పెరేడ్ గ్రౌండ్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందరూ ప్రశంసలు పొందార న్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల్లో కూడా ఎంతో ప్రతిభ ఉంటుందని ఆ ప్రజలను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చినట్లయితే వారు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లగలుగుతారని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఒక సర్వే నిర్వహించామని 80 శాతం మంది పిల్లలు పుట్టగానే ఏడవలేదని, ఆ పిల్లల్లో ఏదోలోపం ఉందని గమ నించి వారికి స్టిమిలేషన్ ఇచ్చినట్లయితే వారికి కావాల్సిన శిక్షణ ఇచ్చి వారి లోని వైకల్యాన్ని తగ్గించడానికి వీలవుతుందని ఆమె తెలిపారు. దివ్యాంగులు అభి వృద్ధి చెందాలంటే తల్లిదండ్రుల బాధ్యత ఎక్కువగా ఉంటుందని ఆమె తెలిపారు. తల్లి గర్భంతో ఉన్నప్పుడు ఆధ్యాత్మిక చింతన, ఆధ్యాత్మిక సంగీతం ఎక్కువగా విన్నట్ల యితే, అదేవిధంగా ఇంటి చుట్టూ పచ్చని చెట్లతో ప్రశాంతంగా ఉన్నట్లయితే పుట్ట బోయే బిడ్డఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మానసిక వైద్య నిపుణులు డా.రవితేజ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి అవసరాలను తీర్చే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని ఆయన తెలిపారు. ఒక కుటుంబంలో వికలాంగుడు ఉన్నట్లయితే ఆ కుటుంబం ఎంతో ఆర్థిక భారానికి




గురవుతుందని అయినప్పటికీ వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపినట్లయితే వారు కూడా మామూలు పిల్లల్లాగా ఎదగ గలుగుతారని చెప్పారు. తల్లిదండ్రులు ఎప్పుడు నార్మల్ పిల్లలను వికలాంగులను వేరుగా చూడరాదని వికలాంగులకే ఎక్కువ శ్రద్ధ చూపించాలని చాలామంది తల్లిదండ్రులు వీళ్లు పెరిగి పెద్దయి ఏమైనా ప్రభుత్వ ఉద్యోగాలు చేయాలా అనే నిర్లిప్త ధోరణితో వారిని నిర్లక్ష్యం చేస్తారని అది చాలా ప్రమాదకరమని అది వారి మానసిక స్థాయిని ఇంకా దిగజారుస్తుందని ఆయన తెలిపారు. స్నేహ సొసైటీ జిల్లాలో దివ్యాంగుల కోసం మంచి కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల అభివృద్ధి గురించి మాట్లాడటం జరిగింది . అదేవిధంగా లోకల్ ప్రాజెక్ట్ కమిటీకి నూతనంగా ఎన్నికలు నిర్వహించి కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది . అందులో ఏ.బాబా గౌడ్ చైర్మన్, జగదంబరావు వైస్ చైర్మన్, నామాల లక్ష్మి కన్వీనర్, సూర్య ప్రకాష్ ,ఆస్మా బేగంలు తల్లిదండ్రులతో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య, ఎస్. జ్యోతి,అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్, రాజేశ్వరి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్, వీరేశం స్నేహ సొసైటీ సభ్యుడు, పిల్లల తల్లిదండ్రులు, సిబ్బంది మానసిక దివ్యాంగులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు







### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, ఆగస్టు 21(నినాదం):** మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురు వారం సందర్శించారు. ఈక్రమంలో తరగతి గదులను వసతి గృహాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న అల్పాహారాన్ని స్వయంగా పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి భోజన నాణ్యతను పరిశీలిం చారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి విద్యా నైపుణ్యతను తెలుసుకున్నారు. ఈదిశలో సిబ్బం దితో మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు నాణ్య మైన విద్య అందించాలని, భోజనంలో కొత్త మెనూ విధానం ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నాణ్యమైన ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహించిన విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలిగిన సంబంధిత బాధ్యులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటి విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానం గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

### ఎరువులు అధికంగా వాడడం వల్లే

# నేల సాంద్రత దెబ్బతింటుంది

### కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం) :** రైతులు ఎరువులు అధికంగా వాడడం వల్లే నేల సాంద్రత దెబ్బతింటుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. గురువారం బిజినపల్లి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ క్రిమిసంహారకమందుల విక్రయ క్రిందాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలని సూచించారు. బిజినపల్లి మండల కేంద్రంలోని మన గ్రూప్ని సంహారక మందుల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి సేల్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులు భూమి ప్రకారమే ఎరువులు వాడాలని, అధిక వాడకం వల్ల నేలా సాంద్రత దెబ్బతింటుందని కలెక్టర్ సూచించారు.

# ఫొటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

### ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే

**దమ్మపేట, ఆగస్టు 21(నినాదం):** మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం క్రీడా మైదానంలో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జిల్లాస్థాయి ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్న మెంట్‌ను గురువారం నిర్వహించారు. ఫోటోగ్రా ఫర్ల ఆహ్వానం మేరకు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాసేపు క్రీడలో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని పెంపొందిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసం పెంపొందిస్తాయని, అలాగే క్రీడలు యువతలో క్రమశిక్షణతో పాటు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే సహనాన్ని క్రీడాకారులకు పెంపొందిస్తాయన్నారు. ఫోటోగ్రా ఫర్లతో పాటు ప్రతి ఒక్కరూ క్రీడలకు ప్రాధాన్యత



ఇవ్వాలని సూచించారు. క్రీడల ఆరోగ్యంగా ఉండ డానికి దోహదపడతాయన్నారు. ఫోటో గ్రాఫర్లు వృత్తిపరంగానే కాకుండా వారి సేవలు ఎంతో విలువైనవని ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిం



చడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఫోటోగ్రాఫర్లు, స్థానిక నాయకులు, క్రీడాభి మానులు తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనం నుండి

# లక్ష 90 వేల అపహరణ

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం):** జమ్మికుంట మండలం లోని పెద్దపల్లి గ్రామానికి చెందిన ప్రొద్దుటూరి శ్యామ్ రెడ్డి గురువారం ఎస్బిఐ బ్యాంకు నుండి తన ఖాతాలో ఉన్నటువంటి విడిపించుకుని ద్విచక్ర వాహనంపై ఉన్న మందు బ్యాగులో పెట్టుకున్నారు. బస్టాండ్ సమీపంలో ఉన్న తన భార్యను ఎక్కించుకొని పాత మార్కెట్ సమీపంలో గల నందిని కిరాణం షాపులో సామాన్లు తీసుకోవడానికి వెళ్లగా అక్కడ లేకపోవడంతో వేరే చోట తీసుకొని సామాన్లు లోపల పెట్టేందుకు బండి ముందు భాగంలో ఉన్న బ్యాగును తెరిచాడు. దీంతో తాను బ్యాగ్ లో పెట్టిన 1,90,000 గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చేసిన నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# 23న మెగా జాబ్ మేళా

### జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 21 (నినాదం):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ హ్యుందాయ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 23న శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 45 సంవత్సరాల వయస్సు గల మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు. భారత్ హ్యుందాయ్ ఖమ్మం, సత్తుపల్లి, మధిరలో సేల్స్ కన్సల్టెంట్ ఉద్యోగాల ఖాళీలకు ఏదైనా డిగ్రీ/ఎంబిఏ,2 వీలర్ వాహనం లైసెన్స్ అర్హత గల 24 నుండి 32 సంవత్సరాల వయస్సు గల యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 18 వేలు ఉంటుందని తెలిపారు. మొత్తం దాదాపు 47 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్న ట్లు, విద్యార్హతలు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దాడులను ఆపాలని భారీ ర్యాలీ




**మణుగూరు ఆగస్టు 21 (నినాదం):** పాలస్తీనా పై ఇజ్రాయిల్ దేశం దాడులను ఆపాలని కోరుతూ పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మణుగూరులో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్షాల ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం నుండి పూల మార్కెట్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని ప్రపంచ శాంతి వర్ధిల్లాలని పాలస్తీనా ప్రజలను రక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీ ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో హిట్లర్ యూదు లను ఊచకోత కోసి వేలాదిమందిని చంపితే యూదులు తమ రక్షణ కోసం ఉండటానికి అప్పట్లో ఏ దేశము సహకరించలేదు. కనీసం తలదాచుకోవటానికి కూడా యూదులకు పాలిస్తీనాలో చోటు ఇచ్చిన పాపానికి పాలస్తీనా లో ఇజ్రాయిల్ దేశం ఏర్పాటు చేసుకోవడమే కాకుండా, పాలసీనాలో మెజారిటీ భూభాగాన్ని ఆక్రమించుకొని కొద్దిపాటి భూభాగానికి పాలస్తీనాను పరిమితం చేయడమే కాకుండా పూర్తిగా పాలిస్తున్న దేశాన్ని లేకుండా చేయాలనే దురుద్దేశంతో దాడులు నిర్వహిస్తూ స్కూల్లో హాస్పిటల్ మీద బాంబులు వర్షం కురి పించి చిన్నపిల్లలు మహిళలను వృద్ధులను పొట్టను పెట్టుకుంటుం దని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనా దేశంలో మారణ హోమం సృష్టిస్తూ వారికి ఆహారము మందులు అందకుండా చేసి ఆకలి చావులకు ఇజ్రాయిల్ గురిచేస్తూ పాలస్తీనా జాతి అంతానికి పాల్పడుతుందని వారు ఆరోపించారు. ఇంతటి దుర్మార్గాన్ని పాల్పడుతున్న ఇజ్రాయిల్ దేశం దుర్మార్గపు దాడులను ప్రపంచంలో కొన్ని దేశాలు సహకరిస్తూ పాలస్తీనా వాసులను హతమార్చిస్తూ రక్తపాతం సృష్టిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రపంచ దేశంలో అగ్రరాజ్యాలు ప్రపంచ శాంతిని కోరుకుంటున్నామని వేదికల మీద ప్రసంగాలు ఇవ్వటమే తప్ప ఇటువంటి దుర్మార్గపు దాడులను అడ్డు కోవడం లేదని వాళ్ళ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రపం చ దేశాలు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దుర్మార్గపు దాడులను నిలుపుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ ప్రజాపంద నాయకులు ముద్ద భిక్షం ఆర్ మధుసూదన్ రెడ్డి మల్లెల రామయ్య టిడిపి నాయకులు వట్టం నారాయణ వై పూర్ణచంద్రరావు వాసిరెడ్డి చలపతిరావు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఏ చంద్రం ఎం నాగేశ్వరావు ఎస్డి నాజర్ పాషా సిపిఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరావు సత్రపల్లి సాంబశివరావు మైనార్పు నాగేశ్వ రావు సిపిఐ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు రాయల భిక్షం సీతారా ములు కాంగ్రెస్ నాయకులు కూచిపూడి బాబు గుండ్ల వెంకటేశ్వర్లు ఎండి రహీం పాషా బీఆర్ఎస్ నాయకులు జావీద్ హబీబ్ ముస్లింల కమిటీ నాయకులు ఎండి స్మైల్ ఎండి సిరాజ్ పాషా ఎండి ముస్తఫా ఎండి నూరుద్దీన్ ఎండి షరీఫ్ బీసీ సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆటో వర్కర్స్ యూనియన్ కార్మికులు, విద్యార్థ నీవిద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి చంద్రభాను

**గుండాల, ఆగస్టు 21(నినాదం):** గుండాల మం డల కేంద్రంలో గురువారం ఇల్లందు డీఎస్పీ చంద్రభాను వార్షిక తనిఖీల్లో భాగంగా గుండాల పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది కిట్‌బ్యాగులు, రికార్డులు, నేరాలకు సంబంధిం చిన ఫైళ్లను తనిఖీ చేశారు. ప్రతినేరాన్ని సమ గ్రంగా దర్యాప్తు చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, వాగులు పొంగిపోవచ్చని తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎల ప్పుడూ అందుబాటులో ఉండి, ఇతర శాఖలతో




సమన్వయం చేసుకుంటూ సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో గుండాల



సీఐ యల్. రవీందర్, ఎస్.ఐ సైదా రాపూఫ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**దమ్మపేట, ఆగస్టు 21(నినాదం):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, హాస్పిటల్‌లో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన కుటుం బాలకు నేరుగా సహాయాన్ని అందించడం ద్వారా వారి ఆస్పత్రి ఖర్చులకు ఎంతో కొంత సహాయ పడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరు విషయంలో అశ్వరావుపేట నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని, దీనికి ముఖ్య కారణం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రత్యేక శ్రద్ధ వహించడమేనని పేర్కొన్నారు. పేదల పక్షాన నిలబడే ఇటువంటి నాయకుడు దొరకడం ఎంతో అదృష్టంగా భావిస్తు న్నామన్నారు. ఇటువంటి నాయకుడు ప్రజల గుండెల్లో చిర స్థాయిలో నిలిచిపోతారని కొనియాడారు. కార్యక్రమంలో దొడ్డా సత్యనారాయణ, కందుల వెంకటేశ్వరరావు, బాల రామారావు, దొడ్డా భాస్కరరావు, బొగ్గం యెహోషువ, దొండపాటి రామారావు, స్వర్ణాల శ్రీను పాల్గొన్నారు.

# శివాలయం మండపం నిర్మాణానికి విరాళం



**కల్వకుర్తి, ఆగస్టు 21 (నినాదం) :** కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామ సమీపంలో ఉన్న పురాతన శివాలయం మండపం నిర్మాణానికి గురువారం గ్రామ నాయకులు, ప్రజలతో కలిసి సుధాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మండపం నిర్మాణానికి గోలి సుదర్శన్‌రెడ్డి రూ. 3,01,116 లు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పురాతన శివాలయం అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. శివాలయం అర్చకులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకా రంతో మండపం నిర్మాణాన్ని చేపడతామ న్నారు. కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటరాం రెడ్డి, రఘుమా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కిష్టయ్య యాదవ్, సర్వేశ్వర్ గౌడ్, బాల్ జంగయ్య, ఆంజనేయులు, లింగం, సాయిలు, హరీష్ యాదవ్, శివ, భాను తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

### 120 మంది లబ్దిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 21(నినాదం):** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసు మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీని గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్‌లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎమ్మె ల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ, ఇతర నేతలతో కలిసి.. వివిధ నియోజ కవర్గాల చెందిన 120 మందికి రూ.43 లక్షల విలువచేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని మాట్లా డుతూ.. ఎంపీ ప్రత్యేక శ్రద్ధ చూపి వేగంగా చెక్కులు మంజూరు చేయించి ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన వారంతా.. ఎంపీ రామ సహా యం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, కాంగ్రెస్ రఘునాధపాలెం మండలాధ్యక్షులు భూక్య బాలాజీ, కార్పొరేటర్ మిక్కిలినేని నరేంద్ర, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, మల్లెల నాగేశ్వరరావు, కన్నెబోయిన సీతారామయ్య, షేక్.మజీద్, గౌస్,




ఉమర్, కాంపాటి వెంకన్న, మేడ వెంకట్రావు, ఏనుగు మహేష్, ఎయిర్టెల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ఆగ్రహం

**అడ్డగోలుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిక**

**ఎమ్మెల్యేలతో మాట్లాడే బాధ్యత మంత్రులకు అప్పగింత**



**అమరావతి,ఆగస్ట్21(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు. ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు లోకేష్ దగ్గర ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు .పులివెందుల మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లిందని.. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరినీ కట్టడి చేయాలని లోకేష్ చెప్పుకొచ్చారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. లేడీ డాన్ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంతమంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ- అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీ-లు, ఇతర కమిటీ-ల నియామకంపై ఈ భేటీలో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## లేడీ డాన్ అరుణ చెప్పిన రేటుకే ఫ్లాట్ ఇవ్వాలని
# మెడపై కత్తి పెట్టి మరీ..

**నెల్లూరు, నినాదం :** జిల్లాకు చెందిన లేడీ డాన్ నిడిగుంట అరుణ కథ ఇప్పుడు కటకటాల వెనక్కు చేరింది. రౌడీషీటర్‌కు పెరోల్ ఇప్పించినట్టు ఆరోపణలు ఎదుర్కొన్న అరుణ..రిమాండ్ ఖైదీగా సెటిలైంది. అటు, అరుణ కేసు దర్యాప్తు కొనసాగితే మరికొంతమంది బుక్కవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. వెలుగు కార్యాలయంలో చిన్న ఉద్యోగిగా చేరి, చిన్నాచితకా మోసాలు చేస్తూ రెండేరెండేళ్లలో హై ప్రొఫైల్ లేడీ డాన్‌గా మారిన నిడిగుంట అరుణ అరాచకాల కథ క్లయిమాక్స్‌కు చేరింది. రౌడీషీటర్ శ్రీకాంత్‌ను భర్తగా చెప్పుకుంటూ, ఆయన పెరోల్ కోసం పోలీస్, పొలిటికల్ వ్యవస్థల్నే మేనేజ్ చేసినట్టు ఆమెపై అభియోగాలున్నాయి. హోంమంత్రి అనిత స్పందించడంతో అరుణపై యాక్షన్ ప్లాన్ షురూ అయింది. ఫ్లాట్ అక్రమ రిజిస్ట్రేషన్‌కు ప్రయత్నించి, బెదిరించిందంటూ ఒక బిల్డర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరుణను అరెస్ట్ చేసి, కోర్టులో ప్రవేశపెట్టారు కోవూరు పోలీసులు.. కారు డిక్కీలో దాక్కుని పారిపోతుండగా ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో ప్రవేశ పెట్టగా.. 14 రోజుల రిమాండ్ విధించింది.. వచ్చేనెల 4 వరకు రిమాండ్ విధించడంతో జైలుకు పంపారు పోలీసులు..అపార్ట్‌మెంట్ యజమానితో ఫ్లాట్ కొనేందుకు రూ.28 లక్షల బేరం కుదుర్చుకుని రూ.3 లక్షలు మాత్రమే చెల్లించిన అరుణ.. మిగతా డబ్బులు చెల్లించకుండా అతన్ని బెదిరించింది. 2024లో కొంతమంది వ్యక్తులతో కలిసి యజమానిని బెదిరించి.. మెడపై కత్తి పెట్టి తనపేరు మీదకి ఫ్లాట్ మార్చాలని బెదిరింపులకు పాల్పడిందని అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. దీంతో అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇదిలాఉంటే.. గత వారం నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్న.. రౌడీషీటర్ శ్రీకాంత్ కు పెరోల్ లభించింది. అయితే.. దీనికోసం నిడిగుంట అరుణ పెద్ద ఎత్తున లాబియింగ్ చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి.. అంతేకాకుండా.. ఆమె ఆసుపత్రిలో ఉన్న శ్రీకాంత్ ను కలిసిన వీడియోలు కూడా వైరల్ కావడం మరింత చర్చకు దారితీసింది.ఇదిలాఉంటే.. శ్రీకాంత్ పెరోల్ విషయంలో దుష్ప్రచారం జరుగుతోం దని, అరెస్టయిన అరుణ టీడీపీకి చెందిన కార్యకర్తేనని వాదిస్తోంది వైసీపీ.. టీడీపీ చేసిన తప్పుల్ని వైసీపీపైకి నెట్టడమేంటని ప్రశ్నిస్తోంది.అరుణ విషయంలో తమపై వచ్చిన ఆరోపణల్ని తిప్పికొట్టారు టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.. వైసీపీ నేతలతోనే సంబంధాలున్నట్లు పేర్కొన్నారు.

## ఎన్‌డిఏ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం
## దీనిపై రెండో ఆలోచన లేదు: బొత్స



**రాజమండ్రి,ఆగస్ట్21(నినాదం):** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మద్దతు ప్రకటించారు.. ఈ విషయమై రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు-.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని కోరారు. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ- అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్‌పై బొత్స క్లారిటీ.. ఏమన్నారంటే?



ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ఒక బీజేపీ భావిస్తుంటే.. ఇండియా కూటమి అనూహ్యంగా తమ అభ్యర్థిని బరిలోకి దించడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది.దీంతో బీజేపీ మిగతా పార్టీలతో కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలోనే ఇటీవల కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వైసీపీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిని బలపర్చాలని కోరినట్టు తెలుస్తోంది. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్ ఇటీవలే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి తమ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు.అయితే ఇదే అంశంపై గురువారం వైసీపీ పార్టీ సీనియర్ నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు మద్దతిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది తమ పార్టీ విధానమని ఆయన తెలిపారు.వైసీపీ పార్టీ ఆవిర్భావం నాటి నుంచి తాము ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నామని బొత్స అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రణబ్ ముఖర్జీకి ఎంపిక చేస్తే అందుకు వైసీపీ అధినేత జగన్ మద్ద ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే విధంగా ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి తాము మద్దతిస్తున్నట్టు స్పష్టం చేశారు.

## ఏపీలో వారందరికి సర్కార్ శుభవార్త..
**-ఉచితంగా సెల్‌ఫోన్లు.. దరఖాస్తు ఎలాగంటే..?**



ఏపీ సర్కార్ శ్రవణ, మౌన దివ్యాంగులకు ఒక కీలక సహాయం అందించబోతోంది. రాష్ట్రవ్యాప్తంగా అర్హత గల వారికి ఉచితంగా టచ్‌స్క్రీన్ మొబైల్ ఫోన్లు అందజేయనున్నట్టు ప్రత్యేక ప్రతిభావంతుల విభాగం అధికారి ఎ.డి.వి. కామరాజు ప్రకటిం చారు. అర్హతల విషయానికి వస్తే కనీసం 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులు కావాలి. సైన్ లాంగ్వేజ్‌లో ప్రావీణ్యం ఉం డాలి. కనీసం 40% పైబడిన వైకల్యం ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షల లోపుగా ఉండాలి. ఆసక్తి గల వారు తప్పనిసరిగా www.apdascac.ap.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే అప్లై చేసుకోవాలి. ఆధార్ కార్డు, 10వ తరగతి, ఇంటర్ మార్కుల జాబితా, వైకల్యం ధ్రువీకరణ పత్రం, సైగల భాష సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం (ఎస్సీ/ఎస్టీ/బీసీ), ఆదాయ సర్టిఫికెట్, తెల్ల రేషన్ కార్డు కాపీ, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించాల్సి ఉంటుంది.

**ఇతర దివ్యాంగులకు సహాయక పరికరాలు**

ఇక 18 ఏళ్ల లోపు దివ్యాంగ బాలబాలికలకు సమగ్ర శిక్ష పథకం కింద అవసరమైన పరికరాలు అందజేయనున్నారు. దీనికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 26వ తేదీతో పరీక్షలు పూర్తవుతాయి. ఇందుకోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, యూడీఐడీ కార్డు, వైకల్యం ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్ట్ ఫోటోలు ఇవ్వాల్సి ఉంటుంది. మూడు చక్రాల సైకిళ్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, చంక కర్రలు, చూపు సమస్యలున్నవారికి ప్రత్యేక కిట్లు, మానసిక దివ్యాంగులకు కూడా అనువైన కిట్లు అందిస్తారు.

## పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన
**-ఏపీఎం టెర్మినల్స్ సంస్థతోప్రభుత్వం ఒప్పందం**

**అమరావతి,ఆగస్ట్21(నినాదం):** ఏపీలోని పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదు ర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీఎం టెర్మినల్స్‌తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదుర్చుకుంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టుల నిర్వహణను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ చేపట్టనుంది. ఓడరేవుల్లో ఆధునిక -టె-ర్మినల్స్ ఏర్పాటు-, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏపీఎం -టె-ర్మినల్స్ సంస్థ ఏర్పాటు- చేయనుంది. రూ.9 వేల కోట్లతో ఏపీలోని పోర్టుల్లో కార్గో హ్యాండ్లింగ్‌తో సహా ఆధునిక టెర్మినల్స్‌ను ఏపీఎం టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది. ఏపీఎం టెర్మినల్స్ ద్వారా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# రెవెన్యూ శాఖకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు

**-ఢిల్లీలో వచ్చేనెల 20న ప్రదానం**

**అమరావతి,ఆగస్ట్21(నినాదం):** ఏపీ రెవెన్యూ శాఖ రెండు విభాగాల్లో 2025 ఏడాదికి గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులను కైవసం చేసు కుంది. ఆన్ లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్, రీసర్వే 2.0కు అవార్డులు లభించాయి. వచ్చే నెల 20 వ తారీఖున ఢిల్లీలో జరిగే ప్రతిష్టాత్మక స్కోచ్ సమ్మిట్ లో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. ఏపీ రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గౌరవం దక్కడం సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర రెవె న్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన రెవెన్యూ శాఖను తిరిగి బలోపేతం చేసే దిశగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశరలో అమలు చేసిన వినూత్న సంస్కరణల ఫలితంగా ఈ 2 స్కోచ్ అవార్డులు దక్కాయి అనడంలో సందేహ లేదన్నారు. గత 14 నెలలుగా రెవిన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. క్షఈః-ఖా (ఆన్‌లైన్ కోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)ను ప్రారంభించి రెవెన్యూ కోర్టు వ్యవహారాలను డిజిటలైజ్ చేసి కేసుల పరిష్కారంలో పారదర్శకత, వేగం పెంచామన్నారు. రెవెన్యూ కోర్టుల్లో కేసుల పెండెన్సీని తగ్గించామన్నారు. పౌరులకు సలభమైన యాక్సెస్ కల్పించామన్నారు. ఈ సిస్టమ్ కారణంగా అధికారుల సమయ పాలనలో బాధ్యత పెరిగిందన్నారు. పౌరులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందన్నారు. రాష్ట్ర స్థాయి పాలసీ మానటరింగ్ కు విశ్లేషణాత్మక డేటా లభ్యమౌతుందన్నారు. ముఖ్యంగా గత వైకాపా హయాంలో తప్పులతడకగా జరిగిన రీసర్వే 1.0 ద్వారా తలెత్తిన భూవివాదాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు . రీ సర్వే జరిగిన గ్రామల్లో గ్రామసభలు నిర్వహించగా 2 లక్షల 80 వేల అర్జీలు వచ్చాయన్నారు. వాటన్నింటినీ పరిష్కరించామన్నరు. రీ సర్వే 2.0లో ఎటు-వంటి తప్పిదాలకు అస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికా యుతంగా రీ సర్వేను చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కో బ్లాక్ లో 200 నుండి 250 ఎకరాల వరకు రీ సర్వే చేస్తున్నామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఇద్దరు సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్ ఏను ఇచ్చామని, ఆ బ్లాక్ లో ఉన్న రైతులందరితో కలిపి ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు- చేశామని చెప్పారు. రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తున్నామని, సర్వే చేసే ముందు అందరికీ నోటీ-సులు ఇచ్చి వారికి ముందుగానే సమాచారం ఇస్తున్నామని తెలిపారు. రీ సర్వే 2.0ను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు స్కోచ్ అవార్డులు నిదర్శనమన్నారు. రెవిన్యూ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషి ఫలితమే ఈ అవార్డులు అని సగర్వంగా తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, సీసీఎల్ఏ జయలక్ష్మి, సర్వే శాఖ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ ఫలితాలు వచ్చేశాయ్..



**హైదరాబాద్, ఆగస్ట్ 21:** సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ 2025 ఫలితాలు గురువారం (ఆగస్ట్ 21) మధ్యాహ్నం విడుదలయ్యాయి. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (%చీూ%) ఫలితాలను విడుదల చేసింది.ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి స్కోర్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 2025 జూన్ సెషన్ పరీక్షలు రాసిన అభ్యర్థుల ఫలితాలు ఈ మేరకు వెల్లడించినట్లు ఎన్టీయే పేర్కొంది. కాగా ఈ ఏడాది జులై 28న దేశ వ్యాప్తంగా ఒకటే రోజున ఈ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది దేశవ్యాప్తంగా మొత్తం 1,95,241 మంది పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో మొత్తం 1,47,732 మంది పరీక్షకు హాజరయ్యారు.

సీఎస్ఐఆర్ యూజీసీ నెట్-2025 ఫలితాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

**తెలంగాణ ఇంటర్ ప్రవేశాల గడువు మళ్లీ పెంపు.. ఎప్పటి వరకంటే?**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాల గడువును మరోమారు పొడిగించారు. తాజా ప్రకటన మేరకు ఆ గడువును ఆగస్టు 31వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

**ఏపీ ఐటీఐ మూడో విడత కౌన్సెలింగ్‌కు దరఖాస్తులు దరఖాస్తులు ఆహ్వానం**

2025-26 విద్యా సంవత్సరానికి ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కాలేజీల్లో రెండో విడత కౌన్సెలింగ్ ముగిసింది. ఇక మిగిలిన సీట్లకు మూడో విడత ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ప్రభుత్వ ఐటీఐ కాలేజీ ప్రిన్సిపల్, కన్వీనర్ ఎం కనకారావు ఓ ప్రకటనలో కోరారు. 10వ, 8వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎవరైనా ఆగస్టు 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఆగస్ట్ 27వ తేదీ ఉదయం 12 గంటల్లోపు ఆయా ఐటీఐ కాలేజీల్లో ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేయించుకోవాలని అన్నారు. ఇక మూడో విడత కౌన్సెలింగ్ ఆగస్ట్ 29న ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 0866-2475575, 90906-39639, 77804-29468 ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించాలని తెలిపారు.

## వేడి పాలతో ఊపిరాడక చిన్నారి మృతి
**-అనంతపురం జిల్లాలో విషాదం**



ఆ కుటుంబంలో చిన్నారి జననం ఎంతో సంతోషాన్ని నింపింది. బాబు రాకతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. నిత్యం చిరునవ్వులు చిందించే శర్వీత్‌రెడ్డికి..15 నెలలకే నిండునూరేళ్లు నిండటం కన్నవారినీ శోకసంద్రంలోకి నెట్టింది. అభం శుభం తెలియని ఆ బాలుడిపై వేడిపాలు పడటంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయ విదారక ఘటన అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో చోటు చేసుకుంది.గుత్తి కోటలోని పోస్టాఫీసు సమీపంలో నివసిస్తున్న ప్రతాపరెడ్డి దంపతులకు కవల పిల్లలు ఉన్నారు. వారిలో ఒకరైన శర్వీత్‌రెడ్డికి పాలు తాగించాలని కుటుంబసభ్యులు వేడిచేసి, చల్లారడం కోసం గదిలో ఒక పాత్రలో ఉంచారు. ఈ క్రమంలో గదిలో ఆడుకుంటున్న చిన్నారి పాల పాత్ర దగ్గరకు పాక్కుంటూ వెళ్లి పాత్రను కదిలించాడు. దీంతో వేడిపాలు బాలుడిపై పడ్డాయి. ఆ వేడిపాలు నోరు, ముక్కులోకి వెళ్లడంతో ఊపిరాడక శర్వీత్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. బాబు కోసం వారి రోదనలు అక్కడున్న వారందరినీ కలచివేసింది. ఈ దుర్ఘటన గురించి తెలుసుకున్న స్థానికులు, బంధువులు ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అభం శుభం తెలియని చిన్నారి మృతి ఆ ప్రాంతంలో విషాద వాతావరణాన్ని నింపింది.

# ఏపీలో గణపతి మండపాలకు అనుమతి ఈజీ



ఎలా అప్లై చేయాలంటే..

వినాయక చవితి పండగ అంటే ఆబాలగోపాలం కోలాహాలంగా జరుపుకోవడానికి రెడీ అవుతారు. ఇప్పటికే ఈ పండగ సందడి మొదలైంది. గల్లీ గల్లీ లో గణపతి మండపాలు వెలుస్తాయి.చవితికి వారం రోజులున్నా బొజ్జ గణపయ్య భక్తుల హడావిడి మొదలైంది. అయితే బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే గణపతి మండపాలకు పోలీసులు అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ మండపాల ఏర్పాటు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. వినాయక చవితి మండపాల అనుమతులపై ఎటువంటి వివాదాలు లేకుండా.. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా.. ఉండేలా ఏపీ పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండపాలకు అనుమతులు ఇచ్చే సమయంలో పొరపాట్లు జరగకుండా చూసేందుకు ఓ వెబ్‌సైట్‌ను క్రియేట్ చేసింది.గణపతి నవరాత్రి ఉత్సవాల అనుమతుల కోసం ganeshut-sav.net అనే వెబ్‌సైట్‌ను పోలీసులు తయారు చేశారు. ఈ వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వాహకులు సింగిల్ విండో విధానంలో ఆన్‌లైన్‌లో అప్లై చేసి అనుమతి తీసుకోవచ్చు. ఈ అనుమతుల కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.మండప నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత.. సంబంధిత పోలీస్ అధికారి ముందుగా మండపం ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలిస్తారు. అక్కడ నిబంధనల ప్రకారం ఉన్నట్లు గుర్తిస్తే.. వెంటనే కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారు. ఈ విధానం వలన ఉత్సవాలను సురక్షితంగా నిర్వహించేలా చూడవచ్చు అని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మండపాల కోసం ఆన్‌లైన్‌లో ఎలా అప్లై చేయాలంటే....

వినాయక మండపం పెట్టాలనుకుంటున్న వారు అధికారిక వెబ్‌సైట్ ganeshutsav.net లోకి వెళ్లాలి.ఈ వెబ్‌సైట్ ఓపెన్ చేసిన తర్వాత అప్లై హియర్ అన్న చోట క్లిక్ చేయాలి. తర్వాత నిర్వాహకుల ఫోన్ నెంబర్ అడుగుతుంది.వినాయక మండప నిర్వహణ చేసే వ్యక్తుల ఫోన్ నెంబర్ ఇవ్వాలి. అప్పుడు ఆ నెంబర్ కి ఓటిపి వస్తుంది.ఈ ఓటీపీని 30 సెకన్స్‌లో లోపు ఎంటర్ చేయాలి. అప్పుడు ఒక పేజీ ఓపెన్ అవుతుంది. అందులో అడిగిన విధంగా మీ వివరాలను అందించాలి.పూర్తి వివరాలు ఇచ్చి తర్వాత సబ్మిట్‌పై క్లిక్ చేయాలి.అప్లికేషన్ నింపడానికి కావాల్సిన వివరాలు ఏమిటంటే..అప్లికేషన్ ఎవరి పేరు మీద ఇస్తున్నారో వాళ్ల పేరు ..ఈమెయిల్ ఐడీ, అడ్రెస్, సంఘం పేరు వంటి పూర్తి, డీటైల్ ఇవ్వాల్సి ఉంటుంది..వినాయక విగ్రహం ప్రతిష్ఠించే ప్రాంతం వివరాలు.. అంటే అపార్టమెంట్‌లో, గుడిలో, కమ్యూనిటీ హాల్, బహిరంగ ప్రదేశం వంటి వివరాలను తప్పనిసరిగా పేర్కొనాలి.వినాయక విగ్రహం ఏర్పాటు చేసే ప్రాంతం, కాలనీ పేరు ఏ కమిషనరేట్ పరిధిలోకి లేదా జిల్లా పరిధిలోకి వస్తుందో కూడా చెప్పాలి.మండపం సిటీ పరిధి, సబ్‌డివిజన్ కిందకు వస్తుందో తెలియజేయాలి.. ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో స్పష్టంగా తెలియజేయాలి.వినాయక విగ్రహం ఎత్తు, విగ్రహం ప్రతిష్టించే మండపం ఎత్తు ని కూడా ఇవ్వాలి.

వినాయక ఉత్సవాల కమిటీలోని ఐదుగురు సభ్యుల పేర్లు వారి ఫోన్ నెంబర్‌లను.. వినాయక విగ్రహాన్ని ఎప్పుడు, ఎక్కడ నిమజ్జనం చేస్తారో.. తేదీ, సమయం సహా వివరాలను అందించాలి.వినాయక నిమజ్జనం అక్కడే చేస్తారా.. లేదా వాహనం ద్వార తరలించి నిమజ్జనం చేస్తారా పేర్కొనాలి.ఈ వివరాలను పూర్తీ చేసి సబ్మిట్ చేస్తే.. ఆ వివరాల ఆధారంగా సమీపంలోని పోలీస్ అధికారి ఆ ప్రాంతానికి తనిఖీని వస్తారు. ఫారంలో ఇచ్చిన వివరాలు సరిగ్గా ఉన్నాయని భావిస్తే.. మీరు ఇచ్చిన ఫోన్ నెంబర్ కి అనుమతి పత్రాన్ని పంపిస్తారు. సో ఈ ఏడాది మండప ఏర్పాటు కోసం అనుమతి కోసం పోలీస్ స్టేషన్ చుట్టూ,, పోలీసుల చుట్టూ భక్తులు తిరగాల్సిన పని లేదు.

# కొత్త లవర్ కోసం భర్తను లేపేసిన భార్య..

అక్రమ సంబంధాలు ఎన్నో ప్రాణాలను బలితీసుకుంటున్నాయి.. భార్య భర్తలు.. ఒకరి ప్రాణాలు మరోకరు తీసుకునే స్థాయికి దిగజారడంతోపాటు.. దారుణాలకు పాల్పడుతున్నారు..ముఖ్యంగా పరాయి వ్యక్తి మోజులో కట్టుకున్న భర్తలను.. భార్యలు హత్య చేయిస్తున్న ఘటనలు ఇటీవల నిత్యం వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా.. ప్రియుడి కోసం ఓ మహిళ.. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తను చంపింది.. ఈ దారుణ ఘటన ఆంధ్రప్రదేశ్‌లో కలకలం రేపింది. ప్రేమించి పెళ్లి చేసుకుని 15 ఏళ్లుగా అన్యోన్యంగా ఉన్న వారి కుటుంబంలో.. వివాహేతర సంబంధం హత్యకు దారి తీసింది. ప్రియుడితో కలిసి ఓ వివాహిత భర్తను హత్య చేసిన ఘటన కృష్ణా జిల్లా గన్నవరం మండలం వెంకట నరసింహపురంలో చోటుచేసుకుంది.. వివరాల ప్రకారం.. లక్ష్మణ్, పావని 15 ఏళ్ల క్రితం పెద్దలను ఎదిరించి ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఈ క్రమంలో.. లక్ష్మణ్, పావని వెంకట నరసింహపురంలో అద్దెకు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కాగా.. వారితో కలిసి నివాసం ఉంటున్నారు. చక్కగా సాగిపోతున్న ఇద్దరి జీవితంలోకి ఎంట్రీ ఇచ్చాడు సమీప బంధువు ప్రదీప్..ప్రదీప్‌కు పావనితో ఏర్పడిన పరిచయం, చనువు కాస్త.. వివాహేతర సంబంధంగా మారింది. దీంతో వారిద్దరూ కొంత కాలంగా భర్త లక్ష్మణ్ కు తెలియకుండా గుట్టుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో లక్ష్మణ్ కు అనుమానం వచ్చింది. దీంతో పావనిని ప్రశ్నించాడు.. ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి..ఏం జరిగిందో ఏమో.. తెలీదు కానీ ఈనెల 13వ తేదీన నరసింహపురంలో లక్ష్మణ్ విగతజీవిగా పడి ఉన్నాడు. భార్య పావని ఏమి తెలియనట్లు హడావుడిగా చింతకుంట గ్రామంలో అంత్యక్రియలు జరిపించింది. అయితే భార్య వ్యవహారపై శైలిపై అనుమానం వచ్చిన భర్త తరపు బంధువులు ఆరా తీశారు.. ఈ క్రమంలోనే.. పావని %-% ప్రదీప్ మధ్య ఉన్న సంబంధం బయటపడింది..అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. తానే ప్రియుడు ప్రదీప్ తో కలిసి హత్య చేసినట్లు పావని ఒప్పుకుంది. ఈ ఘటనపై లక్ష్మణ్ కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి ప్రదీప్ %-% పావనిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరినీ అరెస్టు చేశామని.. పోస్టుమార్టం నిర్వహించేందుకు మృతదేహాన్ని వెలికితీస్తామని పోలీసులు వెల్లడించారు.

## రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్..

ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ బియ్యం ఇకపై స్మార్ట్ గా జరగనుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి శ్రీకారం చుట్టింది.ఈ నేపథ్యంలో ఇకపై రేషన్ బియ్యం ఇచ్చేందుకు స్మార్ట్ ఈ-పోస్ మిషన్లు అందించనున్నారు. మారుతున్న ట్రెండ్ టెక్నాలజీకి అనుగుణంగా మరింత వేగంగా సులభతరంగా ప్రజలకు రేషన్ తోపాటు నిత్యావసర సరుకులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. రేషన్ పంపిణీకి ప్రత్యేకంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్న ప్రభుత్వం స్మార్ట్ ఈ-పోస్ మిషన్లు ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు రేషన్ బియ్యాన్ని అందించాలని అంటే అనాదిగా ఉపయోగిస్తున్న కీ ప్యాడ్ తో కూడిన మిషన్ల ద్వారా రేషన్ ఇస్తున్నారు. వాటి స్థానంలో లేటెస్ట్ టెక్నాలజీ, టచ్ స్క్రీన్, నెట్‌వర్క్ ఇష్యూ లేకుండా అందించేందుకు స్మార్ట్ మిషన్లు అందుబాటులోకి తెచ్చింది. ఇన్ బిల్ట్ సిమ్ కార్డ్ తోపాటు నెట్‌వర్క్ ఇష్యూ ఏర్పడినా కూడా వైఫై, హాట్ స్పాట్ ద్వారా పని చేసేలా స్మార్ట్ ఈ-పోస్ మిషన్‌ను తీర్చిదిద్దారు. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ తో పని చేసే స్మార్ట్ మిషన్‌లో బయోమెట్రిక్, స్వైపింగ్, ఐరిస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రేషన్ పంపిణీ చేసేందుకు బయో మెట్రిక్ పని చేయకపోతే ఐరిస్ ద్వారా కార్డ్ ఎంట్రీ చేస్తారు. స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో వాటి ద్వారా స్వైప్ చేసి కార్డుదారులకు సరుకులు ఇవ్వనున్నారు రేషన్ డీలర్లు.



## బీహార్ ఓట్ల తొలగింపు
# ఒక్కటే సమస్యా ?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ది లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి.

సంపాదకీయం

**ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి.**

ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు.140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# చెరకు ఫ్యాక్టరీ కలేనా..?



### గతం ఘనం.. వర్ధమానం శూన్యం

తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ మూతపడి రైతు ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. 2002 వ సంవత్సరానికి ముందు ఒక వెలుగు వెలిగి..తదనంతరం చక్కెర ఫ్యాక్టరీ మూతపడినా మన పాలకులు పట్టించుకోక చివరకు లిక్విడేషన్ కు సిద్ధమై తన అస్తిత్వాన్ని కోల్పోయింది. ఇదే తరహాలోనే నిజామాబాద్ జిల్లా బోధన్, మెదక్ జిల్లాలోని ముంజోజుపల్లి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముత్యంపేట ఈ మూడు యూనిట్ల కలిపి నిజాం షుగర్ ఫ్యాక్టరీగా పిలుస్తారు. ఈ ఫ్యాక్టరీలు వ్యవసాయ ఆధారిత పరిశ్రమ గా జాతీయస్థాయిలోనే కాక ఆసియా ఖండంలోనే పేరు గాంచింది. బోధన్ లోని షుగర్ ఫ్యాక్టరీ 1937 సంవత్సరంలో నాటి నిజాం నవాబు మీరు ఉస్మాన్ చేతుల మీదుగా ప్రారంభం కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మాత్రం 1982 నుండి తన ఉత్పత్తిని ప్రారంభించింది. ఫ్యాక్టరీ ప్రారంభమైన కొత్తలో విజయవంతంగా సాగినప్పటికీ తదనంతర పరిణామాలతో ఒడిదొడుకులకు లోనైంది. ఒక సీజన్లో కనీసం 90 రోజుల నుండి 120 రోజుల వరకు నడవాల్సిన షుగర్ ఫ్యాక్టరీ చెరుకు ఉత్పత్తి సరిపోక సమస్యలకు నిలయంగా మారింది. ఒక సీజన్లో లక్ష టన్నుల చెరుకు ఇక్కడ రైతులు పండిస్తే,రోజుకు 2500 టన్నుల కెపాసిటీ గల ఈ ఫ్యాక్టరీ కేవలం రెండు నెలల్లో క్రషింగ్ చేయడంతో సాగుచేసిన చెరుకు సరిపోక ఇబ్బందు తలెత్తాయి. ఫిబ్రవరిలో నాటిన చెరుకును క్రషింగ్ చేయాలంటే మళ్ళీ ఫిబ్రవరి వరకు అంటే సంవత్సరం పాటు ఆగాలి, ఫ్యాక్టరీ 60 రోజులు మాత్రమే నడిచే అవకాశం ఉంది. దీంతో వేసిన చెరుకును నవంబర్ లో నే క్రషింగ్ చేయాల్సిన పరిస్థితి, ఇందుకోసం రైతులు చెరుకుని పూర్తిగా గనీ కాకముందే కట్ చేసి ఫ్యాక్టరీకి తరలించడంతో చక్కర ఉత్పత్తి తక్కువగా వచ్చి ఇటు రైతులు అటు ఫ్యాక్టరీ నష్టాల బాట పట్టింది. లాభాల బాటలో ఉన్న ఫ్యాక్టరీ నష్టాల బాట పట్టింది. ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని గాడిన పెట్టాల్సిన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2002లో ప్రైవేటీకరణ విధానాలు తీసుకొచ్చి ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ ప్రైవేటికరించారు. అప్పటి నుండి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మరుగున పడింది. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేసిన తప్పిదం రైతులను ఇప్పటికి వేధిస్తూనే ఉంది. రూ. 550 కోట్ల విలువైన ఫ్యాక్టరీని కోస్తాంధ్ర పారిశ్రామిక వేత్తకు ధారాదత్తం చేశారు. నిజాం కాలంలో ప్రారంభమై నిజాం షుగర్ ఫ్యాక్టరీగా పేరు గడించిన కర్మాగారం ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లి తర్వాత నిజాం షుగర్ దక్కన్ లిమిటెడ్ గా రూపాంతరం చెందింది. కర్మాగారం ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లడంతో కష్టాలు ప్రారంభమై కుదేలైంది. అనేక కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ శాతం 49 శాతం, ప్రైవేట్ 51 శాతంగా వాటాతో చక్కెర కర్మాగారాన్ని ముందుకు నడిపించాలని ఒప్పందం కుదుర్చుకుంది. 2004లో ఎన్నికల ముందు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడుపుతుందని హామీ ఇవ్వగా వారి మాటలు నమ్మిన రైతులు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం రాగానే ఫ్యాక్టరీ పై నివేదిక ఇవ్వాలని అప్పటి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు కు సూచించారు.అది కార్యరూపం దాల్చేలోపుగానే వైఎస్ఆర్ విమాన ప్రమాదంలో అకాల మరణం పొందారు. అప్పటి నుండి ఫ్యాక్టరీ రోజురోజుకు క్షీణిస్తూ వస్తుంది.

### బాటలు వేయాల్సిన చోట బీటలు వేసినా బీఆర్ఎస్..

ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిజాం షుగర్ ఫ్యాక్టరీ నడిపిస్తామని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతులకు ఇచ్చిన మాట విస్మరించారు. రైతులకు కార్మికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే 2015 డిసెంబర్ 18న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీ లేఆఫ్ ప్రకటించాల ని కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. నీటి కొరత సాకుతో 2015 డిసెంబర్ 23న ఫ్యాక్టరీ మూతపడింది.



దీంతో ఇటు రైతులు, అటు ఫ్యాక్టరీ కార్మికులు రోడ్డున పడ్డారు. దశాబ్దాలుగా బతుకుదెరువు చూపించిన షుగర్ ఫ్యాక్టరీ మూతపడడానికి అటు కార్మికులు, ఇటు రైతులు జీర్ణించుకోలేకపోయారు. ఫ్యాక్టరీని పునరుద్ధించాలని షుగర్ ఫ్యాక్టరీ సాధన సమితి పేరుతో పోరుబాట పట్టారు. ఇందుకోసం నిరాహార దీక్షలు రాస్తారోకోలు నిర్వహించి రోడ్డెక్కి వంటావార్పు లాంటి కార్యక్రమాలు చేపట్టి మరో తెలంగాణ ఉద్యమానికి లేవదీశారు. అప్పుడు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత కొమిరెడ్డి రాములు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో దిగివచ్చిన తెరాస ప్రభుత్వం రైతులు కార్మికులతో మంతనాలు మొదలుపెట్టింది. ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని రైతులకు కార్మికులకు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ రైతులే 20 మందితో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేసుకొని రైతు సంఘం ఆధ్వర్యంలో నడిపించాలని, తాము రైతులు పండించిన చెరకు గిట్టుబాటు ధర కల్పిస్తామని వారు స్పష్టం చేశారు. తెరాస ప్రభుత్వం చేసిన సూచనలను రైతులు కొట్టిపారేశారు. తమకు చెరుకు పండించడం తప్ప వేరే తెలియదని, తాము చెరుకును పండిస్తాం ఫ్యాక్టరీని నడిపించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని సూచించింది. రైతులకు ప్రభుత్వానికి మధ్య చర్చలు విఫలం కాగా పరిస్థితి మరింత దిగజార్చింది. దీంతో ఫ్యాక్టరీని పునరుద్దరించే ప్రయత్నం తెరాస ప్రభుత్వం చేయకుండానే చేతులెత్తేసింది.

### చెట్టుకొకరు.. పుట్టకొకరూ...

చక్కెర ఫ్యాక్టరీ మూతపడడం తో అక్కడ పనిచేసే కార్మికులు రెండు సంవత్సరాల పాటు ఉన్నారు. పనులు లేకపోవడం తో తలా ఓచోటకు వెళ్ళిపోయి ఇతర పనుల్లో చేసుకుంటు న్నారు. రైతులు గతంలో సాగు చేసే చెరుకు బదులు ఇతర పంటలు సాగు చేస్తున్నారు. గత పది, పన్నెండు ఏళ్లుగా చెరుకు ఫ్యాక్టరీ తెరిపించాలని అనేక ఆందోళనలో చేపట్టారు. ఆ సమయంలో నన్ను గెలిపిస్తే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని కేసీఆర్ ముద్దుల కుమార్తె కల్వకుంట్ల కవిత ప్రచారం చేశారు. ఎంపీగా కల్వకుంట్ల కవిత గెలిచినప్పటికీ ఫ్యాక్టరీ తెరిపించలేకపోయారు. ఇక అప్పటి నుండి ప్రతి ఎన్నికల్లో చక్కెర ఫ్యాక్టరీ అంశం ఇలాగే నలుగుతూనే ఉంది. 2019 సమయంలో చక్కెర ఫ్యాక్టరీ తెరిపించకపోతే 100 రోజుల్లో ఫ్యాక్టరీ ముందు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రచారం చేశారు. గెలిచిన కూడా ఫ్యాక్టరీ పునరుద్ధరణ కార్యారూపం దాల్చలేదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం లేదని ప్రచారంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను వేంపేట గ్రామంలో రైతులు నిలదీశారు. దీంతో పెద్ద గొడవ జరిగింది. దీంతో రైతులు ఎన్నికల సమయంలో గ్రామాల్లో తిరుగుతూ కర్మాగారం తెరిపించలేని బీఆర్ఎస్ కు ఓటు వేయొద్దని ఆందోళన ప్రచారం నిర్వహించారు. ఫ్యాక్టరీ తెరిచే వరకు కాళ్లకు చెప్పులు వేసుకోనని చెరుకు రైతు సంఘ అధ్యక్షుడు నారాయణ రెడ్డి దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కమిటీ వేసాకా దీక్షను విరమించాడు.

### ఆసాంతం రైతులకు అండగా బీజేపీ

2019సంవత్సరంలో షుగర్ ఫ్యాక్టరీ తినిపించాలని కోరుతూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ నుండి బోధన్ వరకు పాదయాత్ర నిర్వహించారు.ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలుపొందారు. అయినప్పటికీ షుగర్ ఫ్యాక్టరీ మాత్రం తెరుచుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం తప్పిదం వల్లే ఫ్యాక్టరీ తెరుచుకోవటం లేదని అరవింద్ ఆరోపించాడు. 2023 ఎన్నికల్లో షుగర్ ఫ్యాక్టరీ అంశం ప్రధానంగా వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీజేపీ అప్పటి ఎంపీ బండి సంజయ్ పాదయాత్రలో చక్కర కర్మగారం వద్ద రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ కమిటీని వేశారు. ఆ కమిటీలో మంత్రి డి. శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఉన్నారు. 2025 డిసెంబర్ వరకు ఫ్యాక్టరీ తెరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అయినా ఇప్పటికీ ఫ్యాక్టరీ తెరవక పోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తితో రగిలి పోతున్నారు. ఓవైపు బిజెపి పార్టీ నాయకులు గత సంవత్సర కాలం నుండి నిరసనలు వ్యక్తం చేస్తూ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూనే ఉన్నారు. బీజేపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ చిట్నేని రఘు ఆధ్వర్యంలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమవల్ల కాదని కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పితే తాము ఫ్యాక్టరీ తెరిపిస్తామని బీజేపి నాయకులు అంటున్నారు. ఇందులో భాగంగా మల్లాపూర్ నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు బీజేపి నాయకులు పాదయాత్ర చేపట్టారు.

### ఫ్యాక్టరీ చుట్టూ మొదలైన రాజకీయం

ఇదిలా ఉంటే రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్న పార్టీ నాయకులు మళ్లీ షుగర్ ఫ్యాక్టరీ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పదేళ్లు ఫ్యాక్టరీ తెరిపించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా కమిటీ వేసి తెరిపించేందుకు ముందుకువెళుతుందని కాంగ్రెస్ నాయకులు చెపుతుండగా, బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందంటున్నారు. మరోవైపు బీజేపి నేతలు రెండు పార్టీలు ప్రజలను,రైతులను మోసం చేసాయని, ఫ్యాక్టరీ తెరిపించలేక పోతే కేంద్రానికి అప్పజెప్పాలని చెపుతున్నారు. మొత్తానికైతే షుగర్ ఫ్యాక్టరీ అంశం మళ్లీ తెరపైకొచ్చింది. షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని 2015 ఎన్నికలలో ప్రొఫెసర్ కోదండరాం వచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. అలాగే రాయికల్ లో జరిగిన బహిరంగ సభలో అప్పటి సీఎం కేసీఆర్ మాట్లాడుతుండగా రైతులు ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. ముత్యంపేట ఫ్యాక్టరీ తెరిపించేంతవరకు గ్రామంలో ఎలాంటి బిల్లులు కట్టమని 2018 లో రైతులు తీర్మానం చేసి నిరసన తెలిపారు. ఇలా 10,12 ఏళ్లుగా నిరసనలు, ఆందోళనలు,తీర్మానాల తో ఫ్యాక్టరీ చుట్టి రాజకీయాలు తిరిగాయి. ఇప్పుడు మళ్లీ సర్పంచి, ఎంపీటీసి ఎన్నికలు సమీపిస్తుండ టంతో నాయకులు పాతసీసాలో మళ్లీ కొత్తసారా పోసినట్టు ఓట్ల కోసం రైతులను ప్రసన్నం చేసుకొనే ప్రయత్నాలు ముమ్మరం చేయటం గమనార్హం.

## నిగ్రహం కోల్పోతున్న నేతలు
### విమర్శల్లో బజారు భాష తగదు

రాజకీయాల్లో విమర్శలు సహజమే. కానీ దానికోసం ఉపయోగిస్తున్న భాషే జుగుప్స కలిగిస్తోంది. నేతలు హుందాగా మాట్లాడాలి. హుందాగా వ్యవహరించాలి. మాటతీరు మనిషి హుందాతనం పెంచుతుంది. అవతలి వ్యక్తిపై ఎంతటి కసి ఉన్నా, వ్యతిరేకత ఉన్నా భాషతో జాగ్రత్తా ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అనుకుంటే..నిత్య జీవితంలో కూడా పత్రికల్లో వాడని భాషను వాడుతున్నారు. ఇష్టానుసారం మాటలు తూలుతున్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో అడ్డమైన తిట్లు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుష పదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. భాష విషయంలో ఈ మధ్య కెటిఆర్, జగన్ పోటీపడి విమర్శలు చేస్తున్నారు. పలు సందర్భాల్లో సిఎం రేవంత్ రెడ్డి కూడా కట్టుతప్పుతున్నారు. సిఎంగా ఆయనకు ఇది ఉచితం కాదు. మంత్రిగా, సిఎంగా చేసిన కెటిఆర్, జగన్‌లకుకూడా ఇది సరికాదు. మహిళానేత రోజా కూడా ఇలాగే మాట్లాడుతుంటారు. తాము పదవుల్లో ఉన్నా లేకున్నా జ్ఞానం లేకుండా మాట్లాడరాదు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది.


# యూరియాపై ఎందుకీ దోబూచులాట

వ్యవసాయ విధానంపై స్పష్టత ఏదీ
సేంద్రియ వ్యవసాయం చర్యలేవీ

హైదరాబాద్ (నినాదం) : యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వం బాధ్యతాయుత ప్రకటన చేయడం లేదు. లేఖలు రాసినా స్పందించడం లేదు. ఇదేదో తమకు సంబంధించిన వ్యవహారం కాదన్న విధంగా మౌనంగా ఉన్నారు. తెలంగాణలో ఇటీవలి వరకు బిజెపి నేతలు ఎదురుదాడి చేశారు. తగినంతగా యూరియా సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శలు చేశారు. ఇంతగా బాధ్యతా రహితంగా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసం. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదే. ఎరువులను కొందరు కాంగ్రె స్ నాయకులు బ్లాక్ మారెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి. 70 లక్షల మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే బీజేపీలు నేతలు మాట్లాడక పోవడం దారుణం. ఎరువుల కొరతపై కేం`రం స్పష్టత ఇవ్వాలి. రెండు నెలలుగా తెలంగాణలోని ఏ పల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం దుకాణాల ముందు మహిళా రైతులు రాత్రంతా పడిగాపులు పడే పరిస్థితికి వచ్చింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. కేవలం యూరియా కొరతతోనే అన్నదాతలు పడిగాపులు పడుతుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యమో తెలియాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండిరచినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమం గానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండిరచినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకే సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్టపోతు న్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభి స్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి.

# ఆదరణ కరువైన తోలుబొమ్మలాట

సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తి కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసి పోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రమైక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధాన మైనది. తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించు కున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడం లోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్న మైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట. ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించవచ్చు. పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు. మహా భారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్త్వ, తమో, రజో గుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మలాటలకు సంబంధించిన ప్రస్తావన. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్య రూపకానికి చెందినది తోలు బొమ్మలాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్దానికి చెందిన అశోకుని శిలా శాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు. తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్సాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించడానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్సాయనుని వివరణ. నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది. కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించు కున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్య బొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలాటలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాటలు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి. రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డు తగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపై పడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు. ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగం తీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహిస్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు. తోలు బొమ్మలాటలో సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమాజంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు. ఇందులో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొదలైనవి చోటు చేసుకుంటాయి. అదేవిధంగా అభినయాలకు స్వభావానుగుణంగా తేల్చడానికి వాద్యానికి సంబంధించి హార్మోనియం, తాళాలు, తొక్కుడుబిళ్ల, మద్దెల, డప్పు, గజ్జెలు వంటివి ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. తోలు బొమ్మల ప్రదర్శనలో రామాయణం, భారతం లకు సంబంధించిన కథా వస్తువులు ఉంటాయి. లంకా దహనం, సతీసులోచన, యయాతి, అంగద రాయబారం, మైరావణ వధ, విరాటపర్వం, పద్మవ్యూహం, ఉత్తర గోగ్రహణం వంటి కథలతో తోలు బొమ్మలను ప్రదర్శిస్తారు. తోలు బొమ్మలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం, వాడరేవు, కొత్తపట్నాల నుంచి విదేశాలకు భారతీయులతో పాటు వెళ్ళాయి. పర్షియా, టర్కీ ల మీదుగా గ్రీసు దేశంలో ప్రవేశించిన తోలుబొమ్మలు, గ్రీసులో నూతన రూపం సంతరించుకుని ఉత్తరాఫ్రికా లోని ముస్లిం దేశాలకు, 17వ శతాబ్దంలో ఇటలీకి, అక్కడినుండి ఫ్రాన్స్ లోని వెర్సయిల్స్, పారిస్, పేలేరాయల్ నగరాలకు వ్యాపించాయి. తోలు బొమ్మలు కాలానుగుణంగా ఆయాదేశాల్లో భిన్నరూపాలు ధరించినప్పటికీ, భారతదేశం వీటికి మాతృక అని చెపుతారు. తోలుబొమ్మల ఆటలు క్రమేపీ కనుమరుగు కాక తప్పని స్థితి నెలకొంది. తోలు బొమ్మల కళారూపం అంతరించి పోవడానికి గల కారణం నాటకాల ప్రభావం ఉధృతంగా ఉండడం, పద్యనాటకాల ప్రాధాన్యత పెరగడం, నాటకాలలో శాస్త్రీయతకు, సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్నతస్థానం లభించడం, సినిమాలు ప్రజలను సమ్మోహితులను చేయడం, తెరపై ప్రేక్షకులకు కావలసినవి అందించడం, అదేవిధంగా ఇంట్లోనే జనరంజకం అన్న నేపథ్యంలో విస్తృతంగా ఛానల్స్ వచ్చి ప్రపంచ తీరు తెన్నులను మార్చడం వంటి ఎన్నో కారణాలు తోలు బొమ్మలు లాంటి కళారూపాల మనుగడకు సవాలుగా నిలిచాయి. ఇలాంటి విషమ పరిస్థితుల్లో, మన ప్రాచీన కళారూపాల ఆనవాళ్ళు అని చెప్పడానికి వాటిని బ్రతికించు కోవలసిన అవసరం ఎంతైనా అవసరం.







రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

### పసుపు, అల్లం రెండింటినీ
# కలిపి రోజూ తినండి



పసుపు, అల్లం ఒకే జాతికి చెందినవి. వీటి కొమ్ములు (వేర్లు) ఒకే రకంగా ఉంటాయి. ఇవి అనే జాతికి చెందిన వేరు మొక్కలు. ఇవి రెండూ దాదాపుగా ఒకే రకమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. వీటిని మనం వంటల్లో రోజూ వాడుతూనే ఉంటాం. అయితే ఈ రెండింటి కాంబినేషన్ ఎంతో శక్తివంతమైందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు, అల్లాన్ని కలిపి రోజూ తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయని అంటున్నారు. ఈ మిశ్రమాన్ని తీసుకుంటే పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. ఇందులో జింజరాల్‌తోపాటు కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ఎంతో సహాయం చేస్తాయి. అందువల్ల ఈ రెండింటి మిశ్రమాన్ని రోజూ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**నొప్పులు, వాపులకు...** పసుపు, అల్లం మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల వాటిల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ సమస్యను తగ్గిస్తాయి. కీళ్ల నొప్పులు, వాపులు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు సైతం తగ్గిపోతాయి. దీంతో డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీని వల్ల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**సీజనల్ వ్యాధులకు..**

ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక దీన్ని తింటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఈ మిశ్రమంలో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. కనుక ఈ సీజన్‌లో ఈ మిశ్రమాన్ని మరిచిపోకుండా రోజూ తినాలి. దీన్ని తింటే జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. వికారం, కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. పైత్య రసం సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం తలెత్తకుండా చూసుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

పసుపు, అల్లం మిశ్రమాన్ని తింటుంటే హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దీన్ని తింటే బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం పసుపు, అల్లం మిశ్రమంలో న్యూరో ప్రొటెక్టివ్ గుణాలు ఉంటాయి. అంటే ఈ మిశ్రమాన్ని తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుందన్నమాట. మెదడులో ఉండే వాపులు తగ్గిపోతాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మెదడు యాక్టివ్‌గా మారి చురుగ్గా పనిచేస్తుంది. బద్ధకం పోతుంది. రోజూ చిన్న అల్లం ముక్కను కాస్త దంచి అందులో కొద్దిగా పసుపు కలిపి తినవచ్చు. లేదా నీటిలో ఈ రెండింటినీ వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. ఇలా పసుపు, అల్లం మిశ్రమం మనకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది.

# పాకం పూరీలు



**కావలసిన పదార్థాలు...** మైదాపిండి: ఒక కప్పు, ఉప్పు: తగినంత, నెయ్యి: పావు కప్పు, చక్కెర: ఒక కప్పు, యాలకుల పొడి: అర టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** ఒక గిన్నెలో మైదా, కొద్దిగా ఉప్పు, టేబుల్ స్పూన్ గోరువెచ్చని నెయ్యి వేసి బాగా కలిపి తగినన్ని నీళ్లు పోసి ముద్దలా చేసి అరగంటపాటు పక్కన పెట్టాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి చక్కెర వేసి అరగ్లాసు నీళ్లుపోసి తీగపాకం వచ్చేవరకు కలుపుతూ ఉండాలి. పాకం వచ్చాక యాలకుల పొడి వేసి బాగా కలపాలి. పిండిని కొద్దికొద్దిగా తీసుకుని పూరీలా ఒత్తి మధ్యలో నెయ్యి రాసి నాలుగు మడతలు వేసి మళ్లీ ఒత్తుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, బాగా వేడయ్యాక.. పూరీలను రెండు వైపులా కాల్చి చక్కెర పాకంలో వేయాలి. ఒక నిమిషం చక్కెర పాకంలో నానిన తర్వాత తీసి ప్లేట్లో పెట్టుకుంటే నోరూరించే పాకం పూరీలు సిద్ధం. మైదా ఇష్టపడని వాళ్లు గోధుమపిం

నినాదం మార్కెట్




## ఫాస్టాగ్ వార్షిక పాస్...
## ఈ రహదారులకు వర్తించదు!

వాహనదారుల కోసం స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా కేంద్ర ప్రభుత్వం ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను అందుబాటులోకి తెచ్చింది. రూ.3 వేలు చెల్లించి కొనుగోలు చేస్తే ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు అవుతుంది. సగటున రూ.15తో టోల్ ప్లాజాను దాటేందుకు ఈ పాస్ ఉపయోగపడుతుంది. వాహనదారుల నుంచి కూడా ఈ పాస్‌కు అద్భుత స్పందన లభిస్తోంది. కేవలం 24 గంటల్లోనే 1.4 లక్షల మంది ఈ పాస్‌ను కొనుగోలు చేశారు. అయితే ఈ ఫాస్టాగ్‌ను ఎవరెవరు తీసుకోవచ్చు? ఏయే రహదారులకు వర్తిస్తుంది?

**అన్ని వాహనాలకూ కాదు...** వ్యక్తిగత వాహనదారులకు ఊరట కల్పించే లక్ష్యంతో ఈ పాస్‌ను కేంద్రం తీసుకొచ్చింది. అయితే, వ్యక్తిగత కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ ఫాస్టాగ్ వర్తిస్తుంది. వాణిజ్య వాహనాలకు చెల్లుబాటు కాదు. వాహన్ డేటాబేస్ ఆధారంగా వాహన రకాన్ని గుర్తిస్తారు. ఇప్పటికే ఫాస్టాగ్ ఉన్నవారు మళ్లీ కొత్త ఫాస్టాగ్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. పాత ఫాస్టాగ్‌తోనే టోల్‌పాస్ యాక్టివేట్ చేసుకోవచ్చు.

**ఈ రహదారులకు వర్తించదు...** ఈ ఫాస్టాగ్ కేవలం జాతీయ రహదారులకు మాత్రమే వర్తిస్తుంది. జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేల మీద ఉండే టోల్ ప్లాజాల వద్ద మాత్రమే ఉపయోగపడుతుంది. సరళంగా చెప్పాలంటే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (NHAI), జాతీయ రోడ్లు, రహదారులు మంత్రిత్వశాఖ నిర్వహించే టోల్‌ప్లాజాల వద్ద మాత్రమే ఈ పాస్ చెల్లుబాటు అవుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 1159 టోల్ ప్లాజాల వద్ద పాస్ చెల్లుతుంది. అయితే, రాష్ట్రాలు, స్థానిక సంస్థలు నిర్వహించే ఎక్స్‌ప్రెస్ వేలు, రహదారులపై ఉండే టోల్ ప్లాజాల వద్ద పాస్ చెల్లదు. ఉదాహరణకు హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్ట్. దీన్ని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ ప్రస్తుతం నిర్వహిస్తోంది. ఇక్కడ వార్షిక పాస్ వర్తించదు. అలాగే, ఏపీలో తిరుమల కొండపైకి వెళ్లేటప్పుడు సప్తగిరి టోల్ ప్లాజా వద్ద కూడా ఈ వార్షిక పాస్ చెల్లదు. ఆయా టోల్‌ప్లాజాలు దాటినప్పుడు సాధారణ ఛార్జీలు వర్తిస్తాయి. కాబట్టి ఫాస్టాగ్ తీసుకునేటప్పుడు మీరు దాటబోయే టోల్ ప్లాజాలు ఎవరి పరిధిలోకి వస్తాయో తెలుసుకోవడం కూడా ముఖ్యం.

**ఎలా యాక్టివేట్ చేసుకోవాలి?...** ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.NHAI, morth వెబ్‌సైట్లలో కూడా లింక్ అందుబాటులో ఉంటుంది. మొబైల్ నంబర్, వాహన నంబర్, ఫాస్టాగ్ వివరాలు ఎంటర్ చేసి లాగిన్ కావాలి. పేమెంట్ గేట్‌వే ద్వారా రూ.3వేలు చెల్లించాలి. అనంతరం రెండు గంటల్లో పాస్ యాక్టివేట్ అవుతుంది. మొబైల్‌కు ఎస్సెమ్మెస్ కూడా వస్తుంది.

### జీఎస్టీలో 2 శ్లాబుల ప్రతిపాదనకు
# మంత్రుల బృందం ఓకే

వస్తు సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణల విషయంలో కీలక ముందడుగు పడింది. పరోక్ష పన్నుల విధానంలో రెండు శ్లాబులు ఉంచాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం ఆమోదం తెలిపింది. 12, 28 శాతం శ్లాబులు తొలగించి.. 5, 18 శాతం శ్లాబులు మాత్రమే ఉంచేందుకు మంత్రుల బృందం అంగీకారం తెలిపినట్లు బిహార్ ఉప ముఖ్యమంత్రి, రేటు హేతుబద్ధీకరణకు సంబంధించి జీవోఎం కన్వీనర్ సామ్రాట్ చౌధరి తెలిపారు. రేటు హేతుబద్ధీకరణకు సంబంధించి కేంద్రం చేసిన రెండు ప్రతిపాదనలకూ జీవోఎం ఆమోదం తెలిపినట్లు సామ్రాట్ చౌధరి మీడియాకు వెల్లడించారు. కేంద్ర ప్రతిపాదనలో అల్ట్రా లగ్జరీ, సిన్ గూడ్స్ (సిగరెట్లు వంటివి)పై 40 శాతం పన్ను విధించడం కూడా ఉందని యూపీ ఆర్థికమంత్రి సురేష్ కుమార్ ఖన్నా తెలిపారు. కార్లు, సిన్‌గూడ్స్ వంటి అల్ట్రా లగ్జరీ వస్తువులపై ప్రస్తుత పన్ను రేటు కొనసాగించేందుకు తమ రాష్ట్రం 40 శాతం జీఎస్టీ రేటుపై లెవీని ప్రతిపాదించిందని పశ్చిమబెంగాల్ ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య తెలిపారు. ఈ కొత్త జీఎస్టీ శ్లాబ్‌ల అమలు తర్వాత కేంద్రం, రాష్ట్రాలకు కలిగే ఆదాయ నష్టం గురించి కేంద్రం చేసిన ప్రతిపాదల్లో ప్రస్తావించలేదని ఆమె పేర్కొన్నారు.




**బీమాపై జీఎస్టీ మినహాయిస్తే ప్రీమియం ఎంత తగ్గొచ్చు..?**

రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించి సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల మంత్రుల బృందం గురువారం భేటీ అయ్యింది. ప్రస్తుతం నాలుగు శ్లాబుల స్థానే (5, 12, 18, 28 శాతం)రెండు శ్లాబులు మాత్రమే (5,18) ఉంచేందుకు మంత్రుల బృందం అంగీకరించింది. దీంతో పాటు హానికర ఉత్పత్తులకు 40 శాతం జీఎస్టీ విధించేందుకు ఆమోదం తెలిపింది. జీఎస్టీ కౌన్సిల్‌లో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 142 పాయింట్లు, నిఫ్టీ 33 పాయింట్ల లాభంతో ముగిశాయి. ప్రధాన రంగాలకు చెందిన అన్ని సూచీల విలువ పెరిగింది. జీవిత, ఆరోగ్యబీమాపై జీఎస్టీ తొలగింపు వంటి చర్యలు తాజాగా మార్కెట్‌లో జోష్ నింపాయి. దీనికితోడు భారత ఆర్థికవ్యవస్థ బలంగా, స్థిరంగా ఉందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన ప్రకటన ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం పెంచింది. దీంతో గురువారం సెన్సెక్స్ 82,000.71, నిఫ్టీ 25,083.75 వద్ద ముగిశాయి.



### బీమాపై జీఎస్టీ మినహాయిస్తే
# ప్రీమియం ఎంత తగ్గొచ్చు..?

దేశీయంగా బీమా మార్కెట్‌ను విస్తరించడంతో పాటు.. పెట్టుబడుల కోసం ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీని లోభాగంగా మంత్రుల బృందం వీటిపై పూర్తిగా వస్తుసేవల పన్ను నుంచి మినహాయించాలని ప్రతిపాదనలు చేసింది. దీంతో జీవిత, ఆరోగ్యబీమా ప్రీమియం తగ్గొచ్చని వినియోగదారులు అంచనా వేస్తున్నారు. ఇందులో కొంత వాస్తవం ఉన్నా.. పూర్తిగా జీఎస్టీ మేరకు తగ్గే అవకాశం ఉండకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ప్రస్తుతం జీఎస్టీ భారం ఎంత..?**

ప్రస్తుతం జీవిత, ఆరోగ్యబీమాపై కొత్త పాలసీ లేదా రెన్యువల్ ప్రీమియంపై 18శాతం వస్తు సేవల పన్ను చెల్లిస్తున్నాం. ఉదాహరణకు రూ.20,000 ప్రీమియం అయితే.. దానికి జీఎస్టీ కలిపి రూ.23,600 అవుతుంది. ఇది వ్యక్తిగత, ఫ్యామిలీ ఫ్లోటర్లకు వర్తిస్తోంది. కొన్నిరకాల సింగిల్ ప్రీమియం జీవిత బీమా పాలసీలపై మాత్రం 4.5 శాతం రేటు తొలి సంవత్సరం ప్రీమియంపై వర్తిస్తుంది. అత్యధిక పాలసీల జీఎస్టీ రేటు 18శాతంగా ఉంది.

**కొత్త ప్రతిపాదనల ప్రకారం..**

జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ తొలగించాలని మంత్రుల బృందం ప్రతిపాదించింది. కేంద్రం కూడా దీనికి మద్దతు ఇస్తోంది. జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే ఇది కార్యరూపం దాలుస్తుంది. అప్పుడు బీమా సంస్థ చెప్పిన బేస్ ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. ఈ నిర్ణయంతో వినియోగదారులకు 15శాతం వరకు బీమా ధర తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో జీవిత, ఆరోగ్యబీమాలు కలిపి రూ.8,262 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి అందించాయి. ఇక రీఇన్స్యూరెన్స్ మరో రూ.1,500 కోట్లు తీసుకొచ్చింది.




**మరి ప్రీమియం తగ్గుతుందా..?**

ఈ నిర్ణయం అమలైతే ప్రీమియం తగ్గేమాట నిజమే. కానీ, ఇక్కడ చిన్న మెలిక ఉంది. ఇప్పటి వరకు బీమా సంస్థలు టెక్నాలజీ, కస్టమర్ సర్వీస్, డిస్ట్రిబ్యూషన్ వంటి వాటిపై చెల్లించిన వ్యయాలను ఇన్‌పుట్ ట్యాక్స్ రూపంలో వెనక్కి తీసుకొంటున్నాయి. ఇప్పుడు ప్రీమియంపై జీఎస్టీని తొలగిస్తే.. ఇన్‌పుట్ క్రెడిట్ కూడా వాటికి ఆగిపోతుంది. ఆమేరకు బీమా సంస్థలు చేసిన వ్యయాలు వెనక్కి రావు. దీంతో ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి బేస్ ప్రీమియం ధరను పెంచవచ్చు. ఇది కూడా ఉండకూడదనుకొంటే.. పాలసీలపై జీఎస్టీని '0' రేటుకు తీసుకురావాల్సి ఉంటుంది. అప్పుడు సంస్థలు ఇన్‌పుట్ క్రెడిట్‌ను పొందడంతో.. వినియోగదారులకు బేస్ ప్రీమియం పెరగదు. వీటితోపాటు ఈ లబ్ధిని బీమా సంస్థలు వినియోగదారులకు బదిలీ చేయడం కూడా కీలకమే.

# హైదరాబాద్‌లో జీసీసీల జోరు

**వరుస కడుతున్న అగ్రశ్రేణి విదేశీ కంపెనీలు**

అగ్రశ్రేణి బహుళ జాతి కంపెనీలకు చెందిన జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)లను ఆకర్షించటంలో హైదరాబాద్ జోరు కొనసాగుతోంది. రోజురోజుకీ కొత్త కంపెనీలు ఇక్కడ కొలువుదీరుతున్నాయి. ఇందులో ఆర్థిక సేవలు, జీవశాస్త్రాల విభాగానికి చెందిన కంపెనీలు ఎక్కువగా ఉండటం ప్రత్యేకత. గత కొద్ది వారాల్లోనే అమెరికా, ఆస్ట్రేలియా, ఐరోపా దేశాలకు చెందిన కంపెనీలు తమ జీసీసీలను ఇక్కడ ఏర్పాటు చేశాయి. యూఎస్‌కు చెందిన సంపద నిర్వహణ, ఆర్థిక సేవల సంస్థ అమెరిప్రైస్ ఫైనాన్షియల్, అమెరికాకే చెందిన డెయిరీ, పశు పోషక ఉత్పత్తుల సంస్థ లాండ్‌ఓలేక్స్, ఆటోమోటివ్ సర్వీసెస్ సంస్థ హోల్‌మ్యాన్ హైదరాబాద్‌లో తమ తమ జీసీసీలను ప్రారంభించాయి. ఆస్ట్రేలియాకు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ మెక్వారీ గ్రూపు, జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ స్టాక్ ఎక్స్ఛేంజీని నిర్వహించే సంస్థ అయిన డాయిష్ బోర్స్ సైతం హైదరాబాద్‌లో జీసీసీ కేంద్రాలను ఇటీవల ఏర్పాటు చేశాయి. ఆకర్షణ ఎందుకంటే..: జీవ శాస్త్రాలు, ఫార్మా రంగానికి చెందిన బహుళ జాతి కంపెనీలు ఇప్పటికే ఇక్కడ తమ కేంద్రాలను ఏర్పాటు చేశాయి. అగ్రగామి-10 ఫార్మా కంపెనీల్లో ఎనిమిది కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీలు నెలకొల్పాయి. ఇందులో ఎలీ లిల్లీ, నొవార్టిస్, బీఎంఎస్ (బ్రిస్టల్ మేర్స్ స్క్విబ్), సనోఫి, రోష్, ఆమ్‌జెన్, బేయర్, ఎంఎస్‌డీ(మెర్క్) ఉన్నాయి. ఇవే కాకుండా హెల్త్‌కేర్ సేవల సంస్థ అయిన ఎవర్‌నార్త్, ప్రపంచంలోని అతిపెద్ద యానిమల్ హెల్త్ కంపెనీ అయిన జోటిస్ తమ పరిశోధనా కేంద్రాలను ఇక్కడ నిర్వహిస్తున్న విషయం గమనార్హం. స్థానికంగా ఫార్మా, బయోటెక్ పరిశ్రమ విస్తరించటం, ఐటీ-సైన్స్ తెలిసిన మానవ వనరుల లభ్యతను దృష్టిలో పెట్టుకొని ఆయా విభాగాలకు చెందిన కంపెనీలు జీసీసీలను ఏర్పాటు చేయటానికి హైదరాబాద్ నగరాన్ని ఎంచుకుంటున్నాయని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి తోడు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, ఎంతో మెరుగైన మౌలిక సదుపాయాలు కూడా దీనికి దోహదపడుతున్నాయి.

**బెంగళూరుకు గట్టిపోటీ...** రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సేవల సంస్థ అయిన 'వెస్టియన్' తాజా నివేదిక ప్రకారం కొత్త జీసీసీలను ఆకర్షించటంలో బెంగళూరు నగరానికి హైదరాబాద్ గట్టి పోటీ ఇస్తోంది. ప్రస్తుతం మనదేశంలో 1700 జీసీసీలు ఉండగా, ఇందులో బెంగళూరులో 487 కేంద్రాలు, హైదరాబాద్‌లో 273 కేంద్రాలు ఏర్పాటయ్యాయి. చెన్నై, దిల్లీ ఎన్‌సీఆర్, ముంబయి నగరాలు తదుపరి స్థానాల్లో కనిపిస్తున్నాయి. మన దేశంలో 2028 నాటికి జీసీసీల సంఖ్య 2100కు పెరుగుతుందని అంచనా. ఇందులో కొత్తగా ఏర్పాటయ్యే కేంద్రాలను హైదరాబాద్ అధికంగా ఆకర్షిస్తుందని స్థానిక ప్రభుత్వ, పరిశ్రమ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.



### వారాహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## సామూహిక శ్రీమంతాలు



**నాచారం, ఆగస్టు 21 ( నినాదం)** :వారాహి సేల్స్ అండ్ వి బి జే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 108 మంది గర్భిణీ స్త్రీలకు మల్లాపూర్ అంబేద్కర్ భవన్ లో శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, మల్లాపూర్ కార్పొ రేటర్ పన్నాల దేవేం దర్ రెడ్డి, మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ లు హాజర య్యారు. ఈ కార్యక్రమంలో వివీజే ఫౌండేషన్ రాజు, సత్యవతి ప్రస న్న ,మణిదీప్ ,స్పందన అల్వాల్ ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన పన్నాల దేవేందర్ రెడ్డి



**నాచారం, ఆగస్టు 21 (నినాదం)** : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం . రూ 27 లక్షలతో జరుతున్న ఆర్ సి సి భూగర్భ డ్రైనేజి పైప్ లైను పనులను జిఎచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారులతో డిఈ రూపా, ఏఈ శ్రవంతి తో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొత్త మల్లారెడ్డి, బోదసు లక్ష్మీనారాయణ, ధర్మారెడ్డి, తండా వాసుగౌడ్, రాపోలు సతీష్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, పల్లె కుమార్, మల్లేష్, రఘు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**అల్వాల్. ఆగస్టు21 (నినాదం)** : మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను గురువారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా 4,,33,070( నాలుగు లక్షల ముప్పైమూడు వేల డెబ్బై రూపాయలు మాత్రమే) 78 రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు ,హేమంత్ కుమార్, వి.రవీంద్ర రెడ్డి, వి ఆగొండ చారి, సురేష్ కుమార్ సింగ్, యం శ్రీకాంత్ , కె సంజయ్ కుమార్ , వి సురేష్ కుమార్ సింగ్, రత్నాకర్ రావ్, భక్తులు గాంధీ సూర్యకుమారి, రత్నమాల, రత్న మాణిక్యం, ఉపాధ్యాయుల లక్ష్మీ నరసింహ చేనులు, కొండ లలిత, దశిక గాయత్రి, అనురాధ ,కె వి ఎస్ ప్రసాద్ సుబ్బారావ్,డి సంపత్, నాగరాజ్, కె నాగేశ్వర రావు, గిరీష్ పద్మావతి, మహాలక్ష్మీ,పద్మజ రాణి, తదితర భక్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు వరం లాంటిది

### జెఎంసి మాజీ కార్పొరేటర్ నవీన్ కుమార్




**జవహర్ నగర్ ఆగస్టు 21 (నినాదం)** : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిటి వరం లాంటిదని జవహర్ నగర్ మున్సి పల్ కార్పొరేషన్ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. కార్పొ రేషన్ పరిధిలోని 25వ డివిజన్ కాలనీ వాసి హనుమంతు ఇటీవల అనారోగ్యానికి గురికాగా స్థానిక మాజీ కార్పొరేటర్ జమాల్ పూర్ నవీన్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన మాజీ కార్పొరేటర్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ .19500 రూపాయల చెక్కును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక అపర సంజీవని లాంటిదని తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించడం అభినందనీయం అని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో పేదలే ఎక్కువగా నివసిస్తున్నారని వారి శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడతానని పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజా సేవే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పద్మావతి ,దినేష్, నరసింహ, సంజీవ, ముకుంద, సందీప్ పాల్గొన్నారు.

## సమస్యల తక్షణ పరిష్కారానికి తనవంతు కృషి

### కార్పొరేటర్ శాంత శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్. ఆగస్టు 21(నినాదం)** : అకాల వర్షాల కారణంగా డివిజన్లోని కొన్నికాలనీ నీ కాలనీలలో నేలుకొని ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్ లో రామ్ నగర్ కాలనీ వైష్ణవి మాత గుడి దగ్గర డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని తెలుసుకొని అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అధికారులు కృష్ణమ్మ చారి, శేఖర్, ఇమ్రాన్, కాలినివాసులు నరసింహారావు, సునీల్, పవర్, మీనన్, శ్రీనివాస్, యాదగిరి గౌడ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అత్తా కోడళ్ళ గొడవ భర్త అదృశ్యం

### పిఎస్‌లలో ఫిర్యాదు చేసిన భార్య



**జవహర్‌నగర్, ఆగస్టు 21 (నినాదం)** : అత్తా కోడళ్ళ గొడవతో విసుకు చెంది భర్త అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి యాప్రాల్ లో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ లో గంగామణి సత్యనారాయణ దంపతులు నివసిస్తున్నారు. ఈనెల 13వ తేదీన గంగామణి అత్త దుర్గాబా యితో గొడవపడ్డారు. తదనంతరం భర్త సత్యనారాయణ(52) తన తల్లిని తీసుకొని సోదరి ఊర్మిల ఇంట్లో దింపి తిరిగి వచ్చాడు. మరుసటి రోజు ఉదయం భార్య టీ ఇవ్వగా తాగిన తర్వాత ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదు. ఈ మేరకు అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు భార్య జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పండుగలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి : ఉప కమిషనర్




**అల్వాల్. ఆగస్టు 21 (నినాదం)** : పండుగలు భక్తిశ్రద్ధత్వం జరుపు కోవాలని డిప్యూటీ కమిషనర్ జాకియాసుల్తానా అన్నారు. జిహెచ్ ఎంసి మల్కాజ్గిరి సర్కిల్ కార్యాలయం నందు రాబోయే వినాయక చతుర్థి నిమజ్జనం పారిశుద్ధ్య నిర్వహణ పై పారిశుద్ధ్య విభాగంతో సమావేశం నిర్వహించడం జరిగినది.తేదీ 27-8-25 నుండి 6-9-25 వరకు జరుగు వినాయక చతుర్థి నిమజ్జనం (11) రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించా లని భక్తుల సేవనే భగవంతుని సేవ అన్ని అట్టి భక్తులు నిర్వహించు ప్రత్యేక దినములు మహా అన్న ప్రసాదం, శోభయాత్ర, లలో మరియు పండాల వద్ద ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టాలని, మండపం వద్ద వ్యర్థ సామాగ్రిని స్వచ్ఛ ఆటో టిప్పర్ కు అనుసంధానం చేయాలని ప్రతిరోజు మండపాల పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని ప్రతి మండపం వద్ద బ్లాక్ కవర్లు ఇవ్వాలని అందు భక్తులు ఆ పరిసరాలలో ఉన్నటువంటి వ్యర్థాలను బ్లాక్ కవర్లో భద్రపరిచి జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటో టిప్పర్ వాహనమునకు అందించాలని కోరినారు, ఈ 11 రోజులు ఎంతో పవిత్రంగా దీక్షతో పనులు చేపట్టా లని ఇది ఒక మంచి సేవ చేసే అవకాశం కార్యక్రమం అని తెలిపినారు, సర్కిల్లోని అన్ని ప్రాంతాలలో కాలనీలలో చెట్ల కొమ్ములు విపరీతంగా పేర్కొని ఉన్నాయని అందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాహనముల ద్వారా అట్టిగ్రీన్ వేస్ట్ ను వెంటనే తొలగించాలని మండపాల పరిసర ప్రాంతాల లో పిచ్చి మొక్కలు రాళ్లు మట్టి కుప్పలు చెత్తాచెదారాలు ఉండరాదని ప్రతి మండపం వద్ద ప్రత్యేకంగా మూడు రోజుల్లోపు తొలగించాలని అందుకు రామ్ కి వారు వాహనం ఏర్పాటు చేయాలని కోరినారు, ప్రధాన రహదారుల యందు రాళు చెత్తాచెదారాలు జీవీపీ పాయింట్స్ ఉండరాదని భక్తులకు ఎట్టి పరిస్థితులలో అసౌకర్యం కల్పించరాదని కోరినారు, మినీ ట్యాంక్ బండ్ మరియు బండ చెరువు వద్ద నిమజ్జనం నిమిత్తం వచ్చే భక్తులకు వర్షాకాలం అయినందున పారిశుధ్య సమస్యలు ఉత్పన్నం కారాదని అంటూ వ్యాధులు సామూహికంగా ప్రబలే అవకా శం ఉంటుందని అందుకు వెంట వెంటనే చెత్తాచెదారం తొలగించుటకు ప్రత్యేక వాహనాలను సిబ్బందిని కూడా ఏర్పాటు చేసు కోవాలని ఆదేశించినారు, ప్రతిరోజు ప్రత్యేక అధికారులు ఏర్పాట్లు చేసి వార్డు వారిగా పారిశుద్ధ్య పనులు పనితీరు పై తనిఖీలు నిర్వహించగలమని తెలిపినారు. శానిటరీ విభాగం అధికారులు మరియు ఎస్ఎఫ్ఏలు అలసత్వం వహించరాదని ఈ 11 రోజులు స్వామివారి సేవలు చేయాలని కోరినారు. నిర్లక్ష్యం వహించి ప్రజలకు అసౌకర్యం కల్పించిన వారిని క్షమించమని తెలిపినారు.వినాయక చతుర్థి నిమజ్జనం వరకు పారిశుధ్య అధికారులైన సర్కిల్ ఉపవైద్యాధికారిని శ్రీమతి డా.కే. మంజుల, సూపర్వైజర్ సిహెచ్. శ్రీనివాస్ మరియు ఎస్ ఎఫ్ ఏ, జవాన్స్, రాంకీ విభాగం వారిని ప్రజలకు పై అధికారులకు అందుబా టులో ఉండాలని అవసరమైతే తప్ప సెలవులు పెట్టరాదని ప్రత్యేకంగా కోరినారు.కార్యక్రమంలో శ్రీమతి జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్, డాక్టర్ కే మంజుల సర్కిల్ ఉపవాద్యాధికారిని, చింతా శ్రీనివాస్ శా. సూపర్వైజర్ మరియు రాంకీ సర్కిల్ ఇంచార్జ్ దయానంద్ శానిటరీ జవాన్లు జి నర్సింగరావు యాదగిరి, జాన్సుందర్, భాస్కరరావు, ఎస్ఎఫ్ఏ లు శ్రీనివాస్ గౌడ్ ఎల్లయ్య గిరి సంగీత బాలమణి, వసంత, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

### ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి,

## షాదీ ముబారక్ పథకాలు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### 180 మంది లబ్ధిదారులకు ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 21 (నినాదం)**:పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు వెన్నంటి నిలుస్తున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్ పూర్, పటాన్ చెరు, రామచంద్రాపురం రెవిన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 180 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జీఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచుల వివాహాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.

## మియాపూర్‌లో చోటు చేసుకున్న ఘోర సంఘటన

### అనుమానాస్పద స్థితిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం)** : ఒకే కుటుంబానికి చెందిన నలుగురు పెద్ద వారు, రెండేళ్ల చిన్నారి రాత్రి ఇంట్లో పడు కున్న వారు తెల్లవారే సరికే విగత జీవులుగా మారడం అనేక అనుమానాలకు తావిస్తుంది. మియాపూర్ డివిజన్ మక్తాలో ఐదుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. మృతుల్లో లక్ష్మయ్య (60), వెంకటమ్మ (55), అల్లుడు అనిల్ (40), కవిత (38) అనిల్, కవితల కుమార్తె అప్పు(2)గా గుర్తించారు. మృతులంతా కర్ణాటక రాష్ట్రం వారని, బ్రతుకుదెరువు కోసం నగరానికి వలసవచ్చి గత 6 సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నారని, వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా స్థానికులు చెబుతున్నారు. ముందుగా 2ఏళ్ల చిన్నారిని చంపేసి అనంతరం నలుగురు విషం తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలుస్తుంది. ఉదయం పక్కింటి వారు మృతదేహాలను గమనించి పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. ఈ ఘటనకు సంబంధించి మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆర్థిక బాధలా లేదా మరేదైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట

### ఉత్సవాల్లో పాల్గొన్న నేతలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (నినాదం)**: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ గోకరాజు రంగరాజు కళాశాల రోడ్లో లో ఉన్న పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవంలో మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,బొర్రా దేవి చందు ముదిరాజ్, ఆవుల పావని జగన్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, పాత పెద్దమ్మ దేవాలయ ప్రెసిడెంట్ కోలన్ జనార్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోలన్ జయరామ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కోలన్ రాజమోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కోలన్ ప్రతాపరెడ్డి , ట్రెజరర్ కోలన్ విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కోలన్ కమలమ్మ, కోలన్ జ్యోతి, కోలన్ మాధవి,కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, కోలన్ ముత్యంరెడ్డి , గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### నవోదయలో ప్రతిభ చాటిన

## క్రాంతి కీన్ విద్యార్థులు




### అభినందించిన స్కూల్ యాజమాన్యం

**జవహర్ నగర్ ఆగస్టు 21 (నినాదం)**: నవోదయ ప్రవేశ పరీక్షలో క్రాంతికీన్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు నూతనంగా కేటాయించిన నవోదయ పాఠశాలలో క్రాంతి కీన్ అకాడమీకి చెందిన 19 మంది విద్యార్థులు ప్రవేశం పొందారని, సెక్రటరీ లావణ్య, డైరెక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కళ్యాణి గురువారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. క్రమశిక్షణ పట్టుదల దీక్ష లతోనే ఏదైనా సాధించవచ్చునని విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాన్ని ఎన్నుకొని ముందుకు సాగాలన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో 19 మంది విద్యార్థులు సీటు సాధించడం అభినందనీయమని ఇవి కేవలం క్రాంతి కీన్ అకాడమీకే దక్కిందని అకాడమీ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీట్లు సాధించిన విద్యార్థులకు

## రైతులు కాళ్లు మొక్కే దుస్థితి కాంగ్రెస్ పాలనలోనే

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 21 (నినాదం)** : రైతులు కాళ్లు మొక్కే పరిస్థితి కాంగ్రెస్ పాలనలోనే రావడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని బిఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో విలేకరులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిం దని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ దుర్మార్గ పాలనలో యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షంలో చెప్పులను లైన్‌లో ఉంచి గంటల తరబడి నిలబడినా కూడా యూరియా అందక రైతులు బాధపడుతున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితి రావడం రాష్ట్రానికి సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు యూరియా అందించే ప్రత్యేక చర్యలు చేపట్టాలని, లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసనలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో దేవేందర్ రెడ్డి, సదానంద రెడ్డి, సత్యనారాయణ, స్టార్ సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి , జయపాల్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, శివ, రమేష్, పాల్గొన్నారు.

## ఖరీఫ్ ధాన్యాన్ని సేకరించినందుకు చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 21 (నినాదం)** : రానున్న ఖరీఫ్ సీజన్లో అవసరమైన ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 33వేల హెక్టార్ల ధాన్యం సేకరణ అంచనా వేసినందున, ఎక్కడ కూడా సమస్య తలెత్తకుండా ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలుకై 33 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరును మరొకసారి పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలను, గన్నీ బ్యాగులను, టార్పిలిన్స్ అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డీఆర్డీఓ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉష, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సుధాకర్, మార్కెటింగ్ శాఖ అధికారి రియాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్లే స్కూల్స్ పిల్లల బాహ్య ప్రపంచాన్ని పరిచయం చేసే మొదటి మెట్టు

### రియో కిడ్స్ స్కూల్ ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 21 (నినాదం)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ పరిధిలోని సింహపురి కాలనీ లో మాలాశ్రీ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన రియో కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా హన్మంతారెడ్డి మాట్లాడుతూ పిల్లల తొలి అడు గు ప్లే స్కూల్ అనేది పిల్లలు బాహ్య ప్రపంచాన్ని పరిచయం చేసుకునే మొదటి మెట్టు అన్నారు. ఇది వారి సామాజిక, భావోద్వేగ, మానసిక అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందన్నారు. పిల్లలు తమ ప్రయాణాన్ని ఆనందంగా ప్రారంభించే ఈ దశలో చిన్నారులకు విద్యను ఆటపా టలతో మెదడుపై ఎటువంటి ఒత్తిడి లేకుండా విద్యను బోధించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. ప్లే స్కూల్ దశలోనే పిల్లలకు పాఠశాల అంటే భయము ఏర్పడే విధంగా ప్రవర్తించకూడదని అటు వంటి పరిస్థితి నీ పాఠశాలలు విద్యార్థులకు కల్పించాలని హను మంత రెడ్డి వివరించారు.ఈ విశిష్ట సందర్భంలో, మమ్మల్ని ఉత్సాహపరిచే విధంగా పిల్లల భవిష్యత్తును మలిచే ప్రయత్నం చేస్తున్న యాజమా న్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సింహపురి కాలనీ అధ్యక్షులు చిట్ల నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి, ఎమ్. సంతోష్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్, చం దు, సంజీవ రెడ్డి, అంజాద్ , జానీ, మణి, అజ్జు, మున్నా పాల్గొన్నారు.

## ఇల్లు కూలిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం

### 50 వేల రూపాయలు అందించిన గోనె ప్రతాపరెడ్డి



**చేవెళ్ల, ఆగస్టు21 (నినాదం)**: గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామానికి చెందిన షాబాద్ పెంటయ్య ఇల్లు వర్షానికి కూలిపోయింది. ఇందుకుగాను ముడిమ్యాల పిఏ సి ఎస్ చైర్మన్ గొనె ప్రతాప్ రెడ్డి రు. 50000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే చేవెళ్ల ఎమ్ ఎల్ ఏ కాలే యాదయ్య తో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాఇస్తామని బాధితునికి హామీ హామీఇచ్చారు.ఈ కార్యక్రమం లో భాగంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ తీగ యాది రెడ్డి, మాజీ సర్పంచ్ లు అనంత రాములు గౌడ్, కవ్వ గూడెం విజయలక్ష్మి నర్సిములు, మాజీ వడ్ల నరేం దర్ ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ కారోబార్ నరేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ పీఎస్ పరిధిలో యువతి అదృశ్యం

### పీఎస్‌లో ఫిర్యాదు చేసిన మేనమామ



**జవహర్‌నగర్ ఆగస్టు21 (నినాదం)**: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న యువతి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి కౌకూర్ లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 19వ తేదీన కొంతం శ్రీకాంత్ రెడ్డి సోదరి కుమార్తె కృతికా రెడ్డి (16) దమ్మాయిగూడ లోని ఎక్సలెన్సీయా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ ఉంది. కృతిక రెడ్డి ఈనెల 19వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు మేనమామ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వర్ణామృత పాసన



**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం) :** త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసనములతో ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున దాతల సహకారం తో గురువారం భావ ఆయుర్వేద స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం జమ్మికుంటలో ఆరు నెలల పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు సుమారు 136 మందికి మందు గుళికలు వేయడం జరిగింది. ప్రతి నెల స్వర్ణామృత పాసన గుళికలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి శ్రీ డింగరి హరికృష్ణమాచార్యులు,వికాస తరంగిణి జమ్మికుంట శాఖ సభ్యులు , చీఫ్ కోఆర్డినేటర్ అంతం రాజిరెడ్డి, పుల్లూరి ప్రభాకర్ రావు, రామడుగు రవీందర్రావు,శంకర్ రెడ్డి, ఎదులాపురం వెంకటేష్, తెలివైన సమ్మయ్య, పొన్నగంటి సురేష్, మరియు కర్ర రజిత దేవి పాల్గొన్నారు.

# పచ్చదనం తోనే పర్యావరణ పరిరక్షణ

**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్**



**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం):** మొక్కల పెంపకం, పచ్చదనంతో నే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన వృక్షశాస్త్ర విభాగం , ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో పలురకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, మొక్కలను నాటి పరిరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రటరి డాక్టర్ కె. గణేష్ , డాక్టర్. కె. రాజేంద్రం, వృక్షశాస్త్ర విభాగాధిపతి సీ. రాజకుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ రవి, ఎల్ రవీందర్, ఎం సాయికుమార్, ఎన్ ప్రశాంత్ అధ్యాపకులు, విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


# చొప్పదండి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి

**చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం) :** చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో సమావేశ మయ్యారు. చొప్పదండి నియోజకవర్గంలో రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని కోరారు. యూరి యా పంపిణీ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, అధికారులతో నిరంతరం పర్యవేక్షణ చేయిం చాలని కోరారు. వ్యవసాయ అధికా రులు క్షేత్ర స్థాయిలో ఎరువుల దుకాణాలను తరచుగా సందర్శిస్తూ, రైతులకు ఎరువుల లభ్యత సమా చారం ఇవ్వాల్సిందిగా ఆదేశించాలని అన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం) :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాన కొండూరు శాసనస భ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ ను పరామర్శించిన నియోజక వర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు. కవ్వం పల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వం పల్లి రాజసం ఇటీవల మృతి చెం దగా గురువారం ఇల్లంతకుం ట దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామా రావు, జమ్మికుంట వ్యవసాయ మార్కె ట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి లతో కలిసి రాజేశం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాజేష్ ఆకస్మిక మృతి బాధా కరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ వారి కుటుంబా నికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, మార్కెట్ డైరెక్టర్ మానుపాటి సూర్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు లాల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రణవ్**



**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం) :** వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రభు త్వం వైద్య రంగానికి సంబం ధించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా మని,దాంట్లో భాగంగా హుజూ రాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి తనిఖీ చేశామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో ఎలాంటి చికిత్స అందిస్తున్నారని,ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు.నిన్నటిదాకా వర్షాభావ పరిస్థితుల వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉందని,రోగాల బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.తనిఖీ చేసే సమయంలో పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట ఆసుపత్రి సూపరెండెంట్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# బాల భరోసా సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం) :** బాల భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, తద్వారా ప్రత్యేక అవసరాలున్న వారిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల భరోసా కార్యక్రమంపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం జరిగింది.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు సంవత్సరాల లోపు గల సుమారు 42 వేల మంది పిల్లల సర్వేను అంగన్వాడీ టీచర్లు, ఆర్.బి.ఎస్.కే సిబ్బంది చేపట్టారని తెలిపారు. 42 అంశాలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి చేశారని, అయితే ఈ సర్వేను మరొకసారి సరి చూడాలని తెలిపారు. సర్వే సరిగ్గా చేయకపోతే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించలేక పోతామని, తద్వారా వారికి ప్రభుత్వం అందించే వివిధ సేవలకు దూరమవుతారని అన్నారు. ప్రభుత్వం నుంచి బాల భరోసా కార్యక్రమానికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలు వచ్చాక ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఆర్బిఎస్ కే సిబ్బంది టీం వారీగా సర్వేను పునః పరిశీలించాలని అన్నారు. భవిత కేంద్రాల్లోని ఐఆర్పీలు సైతం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల వివరాలు సేకరించాలని అన్నారు. అతిగా బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎన్ ఆర్ సి సెంటర్ కి రిఫర్ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత, పిఓ సనా, సిడిపివోలు సబిత, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను నివారించవచ్చు**

**వైద్య శిబిరంలో ప్రభుత్వ డాక్టర్లు**




**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం) :** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల జమ్మికుంట మున్సిపల్ పరిధి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల గర్ల్స్ హాస్టల్ లో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగి నది.ఈ వైద్య శిబిరంలో 35మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది.అదేవిధంగా వర్తక సంఘం ఏరియాలో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 58 మంది కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేయ డం జరిగింది. ముగ్గురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేక రించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించనైనది. వెంకటేశ్వర పల్లి గ్రామంలో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 30 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు మందులు పంపిణీ చేయడం జరిగింది ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణకు ల్యాబ్ కు పంపించడం జరిగింది.ఈ వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించి చెప్పడం జరిగింది. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత డ్రై డే ల పై అవగాహన కల్పించనైనది. మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించనైనది. దోమల నివారణ మరియు అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకి అవగాహన కల్పించనైనది. ఈ కార్యక్రమములో డాక్టర్ చందన,డాక్టర్ మహోన్నత పటేల్,డాక్టర్ బిందు,హెల్త్ ఎద్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్నకుమారి,సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలుమంజుల రజిత,రాధ,ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# కంప్యూటర్ సైన్స్ విభాగంలో కరీంనగర్ వాసి డాక్టరేట్



**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం):** స్థానిక నగరంలోని సప్తగిరి కాలనీ కి చెందిన మంచికట్ల జనార్ధన్-భాగ్యలక్ష్మి కుమారుడు మంచికట్ల శ్రీకాంత్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా ను అందుకున్నాడు. హైదరాబాద్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన 84 వ స్నాతకోత్సవంలో మన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్ యం.కుమార్, ఇస్రో చైర్మన్ నారాయణన్ సమక్షంలో గౌరవ డాక్టరేట్ పట్టా ను పొందారు. శ్రీకాంత్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా సయ్యద్ షబ్బీర్ అహ్మద్ పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలోని క్లౌడ్ సెక్యూరిటీ అంశం పై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న శ్రీకాంత్ ను తల్లి భాగ్యలక్ష్మి, భార్య ఉషారాణి,కుటుంబ సభ్యులు సునీత, సహస్ర , ధృవికలు, బంధుమిత్రులు అభినందించారు.

# ఉమ్మడి జిల్లా మీటింగ్‌కు హాజరైన ప్రణవ్



**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధ వారం సాయంత్రం హైదరాబాద్ లో జరిగిన సమీక్ష సమావేశానికి జిల్లాకు సంబంధించిన మంత్రులు,ఎమ్మెల్యేలతో కలిసి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి సంబంధించి నిధుల విషయమై,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు విషయంపై చర్చించారు.

# వినాయక మంటపాలకు ఉచిత విద్యుత్ అందించండి

**విద్యుత్ లైన్, నియంత్రికలు , స్తంభాల వల్ల ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి**

**విద్యుత్ ఎస్.ఈకి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వినతి**



**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం) :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల కోసం కరీంనగర్ లో ఏర్పాటు చేసే వినాయక మంటపాలకు ఉచితంగా విద్యుత్ అందించాలని , ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ లు , నియంత్రికలు ,స్తంభాల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రోజున గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి కరీంనగర్ విద్యుత్ శాఖ ఎస్ ఈ కి వినతి పత్రం సమర్పించారు. అత్యంత వైభవంగా , కన్నుల పండుగ నిర్వహించుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈనెల 27 వినాయక చవితి పర్వదినం తో మొదలవుతాయని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా వినాయక మంట పాలు సిద్ధమవు తున్నాయనీ తెలిపారు.. ముఖ్యంగా వినాయక మంట పాలకు అవసరమైన విద్యుత్ ను ప్రభుత్వపరంగా ఉచితంగా అందజేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హిందూ ప్రజల ప్రథమ ఆరాధ్య దైవమైన శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి వేడుకల ఉత్సవాలు కన్నుల పండుగ గా ప్రతి ఏటా జరుగుతాయని , అందుకే తొమ్మిది రోజులకు అవసరమైన విద్యుత్ ను ఉచితంగా అందించాలని ఆయన కోరారు. అలాగే వినాయకులు తరలి వెళ్లే రహదారులు , మంట పాల వద్ద విద్యుత్ లైన్ ల ఏలాంటి ప్రమాదాలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. లూజ్ లైన్లను , ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్తంభాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బాస సత్యనారాయణ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాడ వెంకట్ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ ,జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి మాజీ కార్పొరేటర్లు బండ రమణ రెడ్డి, కసార్ల ఆనంద్, రాపర్తి ప్రసాద్, దండు కొమురయ్య , కోలగని శ్రీనివాస్ , గుజ్జ శ్రీనివాస్ , సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

**శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం**



**జమ్మికుంట, ఆగస్టు 21 (నినాదం) :** టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీనివాస్ యాదవ్ సహోదరులు. అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతిరోజు సుమారు 150 మంది పేదలకు అన్నదానం చేయడం జరుగుతుంది. అందులో భాగంగా శ్రీనివాస్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని అతని సహోదరులు బంధువులు గెల్లు రాజు యాదవ్ మర్రి రమేష్ యాదవ్ రాజశేఖర్ యాదవ్ లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన యువ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి సుమారు 15 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో శ్రీనివాస్ యాదవ్ నిండు నూరేళ్లు జీవించాలని మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గెల్లు రాజు యాదవ్ మర్రి రమేష్ యాదవ్ రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు అన్నదాతలను శాలువాతో సత్కరించారు.

# జానహిత పాదయాత్ర విజయవంతం చేయండి

**24న చొప్పదండి నియోజకవర్గంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర**

**ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, అనుబంధ సంఘాలకు, పార్టీ అభిమానులకు మంత్రి పొన్నం విజ్ఞప్తి**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్, ఆగస్టు 21(నినాదం) :** కరీంనగర్ డీసీసీ కార్యాలయం లో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ నెల 24న చొప్పదండి శాసనసభ నియోజకవర్గంలో గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల గ్రామం నుండి కుర్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర ఉంటుంది తెలిపారు. ఈ జనిత పాదయాత్ర ప్రతి జిల్లాలో ఒక నియోజకవర్గంలో మొదట దశలో జరుగుతుంది ఉమ్మడి జిల్లా కార్యక్రమంగా తీసుకొని ఈ పాదయాత్ర విజయవంతం చేయాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, అనుబంధ సంఘాలకు ,పార్టీ అభిమానులకు విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం.జనహిత పాదయాత్ర ద్వారా 19 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలతో చర్చిస్తూ వారికి అందుతున్న దానిపై ఆరా తీస్తూ,వారి కష్టాలు తెలుసుకుంటూ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు పార్టీ పక్షాన వారికి అండగా ఉంటూ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో ఈ యాత్ర కొనసాగుతుందని ఈ పాదయాత్ర చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోఆర్డినేట్ చేస్తున్నారు. మీనాక్షి నటరాజన్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమన్వయం చేస్తున్నారని మేము ముగ్గురు మంత్రులం,ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యేలు,పార్లమెంట్ పోటీ చేసిన అభ్యర్థి,నియోజకవర్గ ఇంచార్జి లు, కార్పొరేషన్ చైర్మన్ లు , ముఖ్య నేతలు పాల్గొంటారు. 24 వ తేది సాయంత్ర పాదయాత్ర తరువాత గంగాధర లో బస ఉంటుందన్నారు. 25 వ తేది ఉదయం ప్రభుత్వ పాఠశాలలో శ్రమ దానం ,మొక్కలు నాటే కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మీనాక్షి నటరాజన్ పాల్గొంటారు.కరీంనగర్ జిల్లా మహిళా సంఘాలకు పెట్టింది పేరు. వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ బస్సుల యజమానులు, సోలార్ యజమానులు, ఇందిరా క్యాంటీన్ యజమానులుగా ఉన్న మహిళలతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ ఇంటరాక్షన్ ఉంటుంది తరువాత జిల్లా ముఖ్య కార్యకర్తలతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మీనాక్షి నటరాజన్ ఇష్టాగోష్ఠి తో మాట్లాడతారు.24 సాయంత్రం జరిగే ఈ కార్యక్రమాన్ని రాజేందర్ రావు,పద్మాకర్ రెడ్డి ,అంజన్ కుమార్ భాస్కర్ రెడ్డి ,అనుబంధ సంఘాల నేతలు సమన్వయం చేస్తారు.మంత్రి పొన్నం తెలిపారు. ఈ విలేకరుల సమావేశం లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వెలిచాల రాజేందర్ రావు, ఆకారపు భాస్కర్ రెడ్డి, అంజన్ కుమార్, పద్మాకర్ రెడ్డి, శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయం బాధాకరం : టీయూడబ్ల్యూజే



**హైదరాబాద్, ఆగస్టు 21(నినాదం) :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో సుప్రీంకోర్టు రివ్యూ పిటిషన్ ను తిరస్కరించడం అత్యంత బాధాకర మైన విషయమని, తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అభిప్రాయబడింది. ఈరోజు జరిగిన పరిణామం వేదనభరితమైనదని పేర్కొంది. దాదాపు 18 ఏళ్లుగా అనంత కోటి ఆశలతో ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు సుప్రీంకోర్టు రివ్యూ పిటిషన్ ను కొట్టివేయడం తీవ్ర నిరాశను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తాజా నిర్ణయం పై సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్ లు మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితమే కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి చెల్లించిన జే ఎన్ జే సొసైటీ సభ్యులకు ప్రత్యామ్నాయ మార్గం ద్వారా వెంటనే అదే చోట ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యతను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి దానిని అమలు చేయడం ద్వారా ఈ ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేస్తే బాగుంటుందనే విషయాన్ని సూచించారు. ఈ సొసైటీ సభ్యులకు ఇళ్ల స్థలాల కేటాయించడం ద్వారా మార్గం సుగమం చేయడంతో పాటు ఇతర జర్నలిస్టులకు సైతం ప్రస్తుతం ముఖ్యమంత్రి మాట ఇచ్చిన విధంగా న్యూ సిటీలో ఇళ్ల స్థలాలను కేటాయించి జర్నలిస్టుల సొంతింటి కల సాకారాన్ని నెరవేర్చాలని కోరారు. గత 30 ఏళ్లుగా హైదరాబాద్ నగరంలో జర్నలిజం వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న జర్నలిస్టులు ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాలు పొందలేక, ఉంటున్న ఇళ్లకు అద్దెలు చెల్లించలేక అపసోపాలు పడుతున్నారని వివరించారు. దీనిని ప్రధాన సమస్యగా గుర్తించి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో స్పందించి సత్వరమే ఒక మంచి నిర్ణయాన్ని తీసుకోవాలని విన్నవించారు.

## రైతులు అవసరానికే యూరియా కొనుగోలు చేయాలి

### -కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్



**కేసముద్రం/దోర్నకల్/మహబూబాబాద్ ఆగస్ట్ 21 (నినాదం):** గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలను, పాలిటెక్నిక్, జిల్లా పరిషత్ ఉన్నత పతశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ నిలవలను రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ రద్దీ కాకుండా ఉదయాన్నే షాప్ లను తెరవాలని రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చూసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు. అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన పరిశుభ్రమైన వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు టీచర్లు సులభమైన, అర్థవంతమైన పద్దతిలో పాటాలు నేర్పాలని అన్నారు. డోర్నకల్ మండలంలోని శ్రీ బాలాజీ ఫెర్టిలైజర్ దుకాణాన్ని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తనిఖీ చేసి షాపులోని నిల్వలను, రైతులు కొన్న రశీదులను పరిశీలించారు. ఈ తనిఖీలో సంబందిత వ్యవసాయ అధికారులు, తహసిల్దార్ లు కళాశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా లోటు రాకుండా చూసుకోవాలి

### - వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా



**డోర్నకల్/మరిపెడ ఆగష్టు 21(నినాదం):** వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియా ను అందుబాటులో ఉంచాలని సీపీఎం మరిపెడ నాయకులు బాణాల రాజన్న డిమాండ్ చేశారు. మరిపెడ పట్టణంలోని బస్టాండ్ సెంటర్ ఆగ్రోస్ రైతు సెంటర్ వద్ద రైతుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుండి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయిస్తే 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారు. 4,23 లక్షల టన్నుల యూరియా లోటు ఏర్పడిందని అన్నారు. వానాకాలం సీజన్ కొనసాగుతుందని, రైతులు నారుమళ్ళ పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, పురుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నరు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న, పాపయ్య, వెంకటయ్య, నెహ్రు, దశ్రు, మలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం

### జిల్లా అభివృద్ధిలో కంకణబద్దులం అవుతాం
### బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్ట్ 21 (నినాదం) :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో వనపర్తి జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ పొలిటికల్ జేఏసీని స్థాపించి ఓ వైపు బీసీల హక్కుల కోసం పోరాడుతూనే ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ జరుగుతున్న అవినీతిని, అధికారులు, ప్రజా ప్రతినిధుల అలసత్వాన్ని ఎండగడుతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న నామినేటెడ్, ఇతర పదవులలో బీసీలకు 42 శాతం కేటాయించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ పొలిటికల్ జేఏసీ తమ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకుని జిల్లాలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని, ఖచ్చితంగా గెలిచేలా వ్యూహాత్మక ఎత్తుగడలు ఫాలో కావాలని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు నాయకులు కుట్రలు చేస్తుంటారని వీటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజ్యాధికారానికి మూలం స్థానిక సంస్థలని, వాటిని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోసం పనిచేసే వారిని ప్రజలే గెలిపిస్తారని, ప్రజల సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల కోసం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అరవిందా చారి, ఆర్థిక విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# టిఎస్ జేయూతోనే సమస్యల పరిష్కారం

### జర్నలిస్టుల పక్షాన పోరాటం
### జర్నలిస్టులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
### జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్ రవీందర్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జర్నలిస్టుల పక్షాన నిలిచి సమస్యలు పరిష్కరించేది తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ( ఎస్ యు జె ఐ) అని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీంద ర్‌లు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జర్నలిస్ట్ ల పక్షాన టి ఎస్ జె యూ పోరడుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో యాభై శాతం ఫీజు రాయితీ కల్పించిన ఘనత తమదే అన్నారు. జర్నలిస్ట్ ల భద్రత దృష్ట్యా ఏ యూనియన్ చేయని విధంగా టి ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురు షోత్తం, ప్రధానం కార్యదర్శి తోకల అనిల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ల సూచనతో యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి జర్నలిస్ట్ కు రూ.5 లక్షల ప్రమా భీమా కల్పించిన ఏకైక యూనియన్ మాదే అన్నారు. అంతే కాకుండా టి ఎస్ జెయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పదార్థాల నియంత్రణపై విస్తృత కార్యక్రమం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కొన్ని యూనియన్లు మా యూనియన్ సభ్యులను మభ్యపెడుతూ తమ యూనియన్లలో చేర్చుకుంటు న్నట్లు తెలుస్తుందన్నారు. ఆ యూనియన్ నేతలు ఇప్పటివరకు జర్నలిస్టులకు ఏం చేశారో చెప్పాకే జర్నలిస్ట్‌లు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామన్నారు. తమ యూనియన్ ఎప్పుడు జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని జర్నలిస్టులు మిత్రులకు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్, సంయుక్త కార్యదర్శి కడపక రవి, బోళ్లపల్లి జగన్ గౌడ్, మారపల్లి చంద్రమౌలి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపీడీవో ఎన్ శ్రీనివాస్




**మల్హర్ ఆగష్టు 20 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం మల్లారం గ్రామంలో ఎంపీడీవో ఎన్. శ్రీనివాస్ బుధవారం ఉదయం గ్రామ పంచాయతీ పరిధిలోని. అంగన్వాడి సెంటర్ లు పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందివ్వాలని అంగన్వాడి టీచర్ కు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ మరియు ఎం పీ పీఎస్ పాఠశాల నందు మౌలిక వసతులను చూడడం జరిగింది, సబ్ సెంటర్ ను పరిశీలించి ఏ ఎన్ ఎం మరియు ఆశలతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామ పరిధిలో నిరంతరం అందుబాటులో ఉండాలని చెప్పడం జరిగింది, గ్రామపంచాయతీ పరిధిలో నిరంతరం సానిటేషన్ జరిగేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్ కు ఆదేశించడం జరిగింది. అదేవిధంగా వాటర్ ట్యాంకుల పరిసరాలు పరిశీలించి నిరంతరం శుభ్రంగా ఉంచాలని. నెలలో మూడు సార్లు వాటర్ ట్యాంక్ క్లీన్ చేయాలని తగు విలువైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారోబార్ జె.శ్రీకాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక యూరియా బస్తా... రైతన్న ప్రాణం మీదికి తెచ్చింది



**డోర్నకల్/మరిపెడ ఆగష్టు 21(నినాదం):** మహబూబాద్ జిల్లా గూడూరు మండలంలో యూరియా దొరక కపోవడంతో కురవి మండలంలో చింతపల్లి గ్రామంలో యూ రియా లభిస్తుందని ఆశతో కుర వి మండలం కు వెళ్లిన రైతుకు ఆ ఒక్క యూరియా బస్తా ప్రాణాల మీదికి తెచ్చింది. కష్టపడి వేసిన పంట అదునుకు యూరియా వేయకపోతే ఆగమవుతుందేమో అని ఆశతో కురివి మండలంలో యూరియా ఇస్తున్నారని సమాచారం తెలుసుకున్న లక్ష్మీపురం గ్రామానికి చెందిన అజ్మీరా బిచ్చనాయక్ రైతు యూరియా లభించకపో వడంతో తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రైతు పరిస్థితి విషమంగా మారింది. చావు బతుకుల నడుమ ఈ రైతు ప్రాణాలు ఊగిసలాడుతుంది.... కాంగ్రెస్ ప్రభుత్వం మరి ఇంతలా దిగజారుతుంది అని అనుకోలేదు.. రాబోవు రోజులలో రైతుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం కావడం లేదు.. .రైతులకు చేయూతనిద్దాం ఈ రైతు ప్రాణాలతో కోలుకోవాలని ఆ దేవుని కోరుకుందాం..కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎద్దు ఏడిసిన వ్యవసాయం...రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదు...

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డాక్టర్ మమత



**మహాముత్తారం ఆగస్టు 21 (నినాదం):** వానాకాలంలో ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా తీసుకోవాలని డాక్టర్ మమత కోరారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారు మండలం వజినేపల్లిలో వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. 56 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ప్రతి ఒక్కరు మంచి నీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాత వడబోసి తాగాలని అన్నారు. ఇంటి చుట్టూ దోమలు రాకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వానకాలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ వైద్యశిబిరంలో హెల్త్ అసిస్టెంట్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి సమ్మరాజు, ఏఎన్ఎం మంజుల, ఆశ వర్కర్లు నిర్మల, విజయ, వెంకటమ్మ, రజిత పాల్గొన్నారు.

# భర్తను చంపిన కేసులో భార్య ప్రియునికి జీవిత ఖైదు

### వెయ్యి చొప్పున జరిమానా
### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ రమేష్ బాబు తీర్పు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ప్రియుడితో అక్రమ సంబందం పెట్టుకొని భర్తను మద్యంలో విషం కలిపి చంపిన భార్య మారపాక స్వప్న, ప్రియుడు లింగమల్ల పవన్ కళ్యాణ్ లకు జీవిత ఖైదు, ఇద్దరికి చెరో వెయ్యి జరిమానా విధిస్తూ గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ రమేష్ బాబు తీర్పు వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రేగులగూడెం గ్రామానికి చెందిన మారపాక దేవేందర్ కు మారపాక స్వప్నతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతానం ఉన్నారు. ఈ క్రమంలో స్వప్నకు మహాముత్తారం గ్రామానికి చెందిన లింగమల్ల పవన్ కళ్యాణ్ అను వ్యక్తితో ఏర్పడిన పరిచయం అక్రమ సంబందానికి దారి తీసింది. ఈ క్రమంలో భార్యా, భర్తలకు తరుచూ గొడవలు జరిగేవి. భర్త అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని అతన్ని తొలగిస్తే సంతోషంగా ఉండొచ్చని ఆలోచనతో స్వప్న ప్రియుడు లింగమల్ల కళ్యాణ్ తో కలిసి దేవేందర్ ని చంపాలని నిశ్చయించుకున్నారు. మద్యం అలవాటున్న దేవేందర్ ను మద్యంలో విషం కలిపి తాగించి చంపాలని ముందస్తు పన్నాగం పన్నారు. కళ్యాణ్ మద్యం బాటిల్ లో విషం కలిపి స్వప్నకిచ్చి దేవేందర్ కి ఇచ్చారు. అది తాగిన దేవేందర్ అపస్మారక స్థితికి వెళ్లి చనిపోయాడు. మద్యం మత్తు ఎక్కువై చనిపోయినట్లుగా నాటకం ఆడారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు పోస్టుమార్టం రిపోర్టు లో విష ప్రయోగంగా తేలింది. అప్పటి కాటారం సీఐ హతీరా మ్ నాయక్ పూర్తిస్తాయిలో కేసు దర్యాప్తు చేసి మారుపాక స్వప్న, లింగమల్ల కళ్యాణి ముద్దాయిలుగా నిర్ధారించి వారిపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ తన వాదనలు వినిపించగా ఆట్టి వాదనలతో ఏకీభవించిన డిస్టిక్ సెషన్ జడ్జి సిహెచ్ రమేష్ బాబు ఇరువురు ముద్దాయిలకు జీవిత కాల కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన అప్పటి ఎస్సై సిహెచ్ శ్రీనివాస్, సిఐ హాతీరాం సకాలంలో సాక్షులను ప్రవేశపెట్టారు. డిఎస్పి సూర్యనారాయణ, కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్ఐ మహేందర్‌కుమార్ కోర్టులైజన్ ఆఫీసర్ వెంకన్న కోర్టుపిసి కె రమేష్ లను ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

## సీజనల్ వ్యాధుల బారిన పడిన చిన్నారులకు సత్వరమే చికిత్సచేయించాలి



**నల్లగొండ ప్రతినిధి ఆగష్టు 21( నినాదం):** సీజనల్ వ్యాధులబారిన పడిన చిన్న పిల్లలకు సత్వర చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసు పత్రి వైద్యులను ఆదేశించారు. అంతేకాక ఆయా వ్యాధులకు సంబంధించి వ్యాధి నివారణ మందులు ముందే సిద్ధంగా ఉంచుకోవా లన్నారు. చిన్న పిల్లలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తల్లిదండ్రులలో అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందని అన్నారు. గురువా రం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సంద ర్శించి చిన్న పిల్లల వార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న చిన్న పిల్లలను పరిశీలించిన అనంతరం వారి వివరాలను ఆసు పత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి,చిన్న పిల్లల విభాగం అధిపతి డాక్టర్ వందన లను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ముఖ్యంగా జ్వరంతో ఆసుపత్రిలో చేరిన పిల్లలకు సంబంధించి మలేరియా,టైఫాయిడ్ ,డెం గ్యూ కేసుల వివరాలను అడిగారు. సీజనల్ వ్యాధులతో వచ్చిన చిన్న పిల్లలకు తక్షణ చికిత్స అందించాలని,ఇందుకు అవసరమైన మందులు ఎప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పా రు. ముందు జాగ్రత్తగా ఆసుపత్రిలో ఉన్న మందులు, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకు న్నారు. డాక్టర్ నగేష్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ స్వరూపా రాణి, తదితరులు ఉన్నారు.

## సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి



**కోదాడ,ఆగస్టు 21(నినాదం):** స్థానిక సంస్థలలో విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్లతో ఈ నెల 25 న హైదరాబాదులో ఇందిరా పార్కు దగ్గర జరిగే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చి పాల రామకృష్ణ యాదవ్ అన్నారు. ఈ మేరకు కోదాడ పట్టణంలో దీక్షకు సం బంధించిన కరపత్రాలను ఆవిష్క రించా రు. ఈ సందర్భంగా... పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.

### ఉపాధ్యాయుల పాలిట వరం
# కుటుంబ సంక్షేమ నిధి



**చింతపల్లి, ఆగస్టు 21 (నినాదం) :** ఉపాధ్యాయుల పాలిట కుటుంబ సంక్షేమ నిధి ఒక వరం లాంటిదని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉన్నావ్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న తిరందాసు యాదగిరి ఇటీవల మృతి చెందడం జరిగింది. ఈ నేపథ్యంలో హైదరాబాదులోని మన్నెగూడ లో ఉన్న స్వర్గీయ యాదగిరి స్వగృహంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ అధ్యక్షతన సంస్మరణసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ నిధి అనేది ఒక్కరి కోసం అందరం- అందరికోసం ప్రతి ఒక్కరం అనే నినాదంతో టీఎస్ యుటిఎఫ్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కుటుంబాల సంక్షేమం కోసం 2023 మే 2 వ తేదీన ప్రారంబించబడి జూలై 1 నుండి అమలు లోకి వచ్చిందని తెలిపారు. ఈ పథకం కింద నేటి వరకు మధ్యంతరంగా మరణించిన 44 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు 6 లక్షల చొప్పున రెండు కోట్ల అరవై నాలుగు లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు, కుటుంబ సంక్షేమం నిధి అనేది ఉపాధ్యాయులకు వరమని అన్నారు, ఈ సందర్భంగా అమరజీవి తిరందాసు యాదగిరి గ విద్యారంగానికి, సంఘానికి చేసిన సేవలను కొనియాడారు, అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ఆరు లక్షల రూపాయల కుటుంబ సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి , తెలంగాణ రాష్ట్ర కుటుంబ సంక్షేమ నిధి చైర్మన్ ఎం..రాజశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, టి ఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్ నల్ల నర్సింహ, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా కన్వీనర్ గేర నరసింహ, జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరి, నలపరాజు వెంకన్న, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గిరి యాదయ్య పాల్గొన్నారు.

## చెత్త బయట వేస్తే చలానా కట్టాల్సిందే

### -షాప్ యజమానులకు శానిటర్ ఇన్స్పెక్టర్ సురేష్ హెచ్చరిక



**కోదాడ,ఆగస్టు 21(నినాదం):** షాప్ యజమానులు పట్టణంలో ఆరుబయట చెత్త వేస్తూ ఉండడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా రాత్రి సమయంలో ఆరుబయట రహదారి వెంబడి యధేచ్ఛగా చెత్తను వేస్తున్న వారిని గుర్తించాలనే ఉద్దేశంతో మున్సిపల్ అధికారులు నిఘా పెంచారు. రాత్రి చెత్త వేస్తున్న ఒక బేకరి నిర్వాహకుడిని పట్టుకొని రూ. 1,000 చలానా విధించారు. సీజనల్ వ్యాధుల పట్ల మున్సిపల్ అధికారులు అలర్ట్ అయ్యారు. హోటల్లో తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. ఒక హోటల్లో నిల్వ ఉన్న పదార్థాలపై రూ. 1,000 చలానా విధించారు. అలాగే వైన్స్ ముందు చెత్త కాలుస్తున్న వారిపై రూ. 1,000 చలానా విధించారు.

**నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తాం: శానిటర్ ఇన్స్పెక్టర్ సురేష్**
కోదాడ మున్సిపల్ పరిధిలోని షాప్ యజమానులు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే జరిమానాలు విధిస్తామని శానిటేషన్ ఇన్స్పెక్టర్ సురేష్ హెచ్చరించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ప్రజల సహకరించాలని మున్సిపల్ వెహికల్ వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తగా మూడు విధాలుగా వేరుచేసి మున్సిపల్ వెహికల్ లో వెయ్యాలని ఎవరైనా రోడ్డుపై బహిర్గతంగా చెత్త వేస్తే పెనాల్టీ విధిస్తామన్నారు. పట్టణంలోని హోటల్ రెస్టారెంట్లో నాణ్యమైన ఆహారాన్ని అందించవలసిందిగా సూచించారు.

## అలుగునూరు పాఠశాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు

**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం) :** నూతనకల్ మండలం అలు గునూరు పాఠశాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించిం దని ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అత్యున్నత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు రాష్ట్రంలో 51 పాఠశాలలను ఎంపిక చేస్తూ సక్సెస్ స్టోరీస్ ట్రయల్ బ్లేజర్స్ పుస్తకం విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా 2024 25 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయిలో బెస్ట్ ప్రాక్టీస్ పాఠశాలల్లో అలుగునూరు పాఠశాల రెండవ టైటిల్ గా ఎంపిక చేసినందుకు సెలెక్షన్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు నాగేశ్వర రావు, శ్రీనివాస్ ,రేణుక, విద్యార్థుల ,తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 21 (నినాదం) :** చివ్వెంల మండలం బండ మీద చందుపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కోడి రెక్క వీరమ్మ ఇంటి నిర్మాణానికి గురువారం ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్మన్ కొప్పుల రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ...... కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇంటి పథకం పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తుందని తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో ప్రభుత్వం అందజేసే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని పొంది సకాలంలో ఇళ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు.

# యూరియా కోసం యుద్ధమే చేస్తున్న రైతన్నలు

### మరిపెడ మండలంలో రైతు గాయపడిన ఘటన ఆవేదనను కలిగించింది
### కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపాల్ నాయక్



**డోర్నకల్ /మరిపెడ ఆగష్టు 21 (నినాదం ):** యూరియా కోసం రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో యూరియా కోసం వచ్చిన రైతు సోమ్మసిల్లి పడిపోవడంతో తలకు బలమైన గాయమైంది.. మండలంలోని చిల్లం చర్ల గ్రామపంచాయతీ పరిధి లోని మల్లమ్మ కుంట తండకు చెందిన అజ్మీర లక్క విజయ దంపతులకు రెండు ఎకరాల భూమి ఉంది. వృద్ధ రైతుకు గాయమైన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపాల్ నాయక్ చలించిపోయారు. యూరియా కోసం రైతు గాయపడిన ఘటన ఎంతో ఆవేదనను కలిగించిందన్నారు. వానలకు తడుస్తూ, ఎండలకు ఎండుతూ నష్టం వచ్చినా కూడా రైతు వ్యవసాయాన్ని వదలకుండా కష్టాన్ని నమ్ముకుని జీవిస్తుంటారని, అలాంటి రైతులకు యూరి యా, పేస్టీ సీడ్స్ అందకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు.. తెల్లవారుజా ము నుంచే యూరియా కోసం బారులు తీరుతున్న రైతన్నలా బాధలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో పడడంతో రైతుల కళ్ళల్లో ఆనందం చూసామని, వ్యవసాయ పనులు కూడా తొందరగా మొదలయ్యాయి అన్నారు. కానీ వారికి కావలసిన ఎరువులను అందించలేకపోయారన్నారు. రైతుకు నష్టం వచ్చిన వ్యవసాయం చేయడ మే మాత్రమే తెలుసు అన్నారు. నష్టం వచ్చిందని వ్యవసాయాన్ని మాత్రం వదలరన్నారు. నేటి ఈ కాలంలో డాక్టర్ కొడుకు డాక్టర్లు, ప్రజాప్రతినిధుల కొడుకులు ప్రజాప్రతి నిధులు, వ్యాపా రస్తుల కొడుకులు వ్యా పారస్తులు,ఒక రైతు కొడుకే రైతు అవ్వడానికి ఇష్టప డడం లేదన్నారు.. వ్యవసాయాన్ని యువ రైతులు కూడా ఇష్టపడే విధంగా అందరూ ఏకమై కృషి చేయాలన్నారు.. ఇప్పటికైనా రైతులకు అవసరమైన యూరియాను అందుబా టులో ఉంచాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

**చింతపల్లి, ఆగస్టు 21( నినాదం)** మండలంలోని గొడకొండ్ల గ్రామ పరిధిలోని వి.టి నగర్ లో రాజేశ్వరి మెడికల్ షాప్ సమీపంలోని హైవే పై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గొడకొండ గ్రామానికి చెందిన కొడిదూటి నరసింహారావు (22) తన స్నేహితుడు తల్లోజు సందీప్ ద్విచ క్ర వాహనంపై బజారుకు వెళ్లాడు. తల్లోజు సందీప్ తన ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా జాగ్రత్తగా నడిపి డివై డర్ ను ఢీ కొట్టడం తో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు నరసింహారావు(22) తండ్రి కొడుదూటి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ఘన సన్మానం




**సుల్తానాబాద్, ఆగస్టు 21(నినాదం):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వసుధ కన్వెన్షన్ లో లయన్స్ క్లబ్ జిల్లా 320 జి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, కార్యదర్శి ఎర్రబెల్లి సుధీర్ రావు, కోశాధికారి తమ్మనవేని సతీష్ లను లయన్స్ జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు, పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రామకృష్ణ మూర్తి, లయన్స్ ఇండియా కౌన్సిల్ చైర్మన్ ఘట్టమనేని బాబూరావు లతో కలిసి జ్ఞాపికలను అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, జిల్లాతో పాటు రీజియన్ లో ఉత్తమ సేవా పురస్కారం పొందిన సేవలను గుర్తించి అభినందించారు. ఈ కార్యక్రమంలో 320జి జిల్లా మొదటి ఉప గవర్నర్ మోర భద్రేశం, రెండవ ఉప గవర్నర్ గంటకుల చంద్ర ప్రకాష్, జి.ఇ.టి కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, రీజియన్ చైర్మన్ రేకులపల్లి శశాంక, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ వేలాల సీలయ్య, హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, ధీకొండ భూమేష్, అనగాని వినయ్, పిట్టల ప్రభాకర్, ఈ సంపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ఇవ్వాలి

### సిపిఎస్ ధర్నా విజయవంతం చేయాలి

### పిఆర్టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్



**సుల్తానాబాద్ ఆగస్టు 21 (నినాదం):** ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను ఇవ్వడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రం లో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒక టవ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ని లబెట్టుకొని సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను ఇ చ్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కి సెప్టెంబర్ ఒకటిన పిఆర్టీ యు టీఎస్భారీఎత్తున ధర్నా విజయవంతం చే యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శా ఖ అధ్యక్షుడు వై మహేష్, జిల్లా శాఖ కార్యదర్శి దుంపటిరాజేశం,మండల అసోసియేషన్ అధ్యక్షు డు సిహెచ్ శివ శరణం,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలని వినతి



**ఆసిఫాబాద్ ఆగస్టు 21 (నినాదం):** మండలంలోని గొల్లగూడ గ్రామానికి చెందిన రుకుం సాంబయ్య అనే రైతు గత 20 రోజులక్రితం జిల్లా కేంద్రంలోని ఓ ఫెర్టిలేజర్ దుకాణంలో ప్రతి చెట్లకు పిచికారి చేసే మందును కొనుగోలు చేసి,తను సాగు చేసుకుంటున్న 3 ఎకరాల ప్రతి పంటకు పిచికారి చేశారు అప్పటి నుండి మొక్క ఎదుగుదల ఆగి ఆకులు ఆడిపోతున్నాయి, వెంటనే రైతు దుకాణం యజ మానిని అడుగగా నాకు సంబంధంలేదు, మీరు కంపెనీ వారికి ఫోన్ చేయాలి అని వారి నెంబర్ ఇచ్చారు వారికి ఫోన్ చేసి విషయం చెప్పగా మా కంపెనీ నుండి వారికి డీలర్ లేదని,మేము అతనికి ఆ మందులు అమ్మలేదన్నారు. ఏమి చేయాలో తెలియక రైతు గురువారం వ్యవసాయ అధికారి కి ఫిర్యాదు చేశారు,నకిలీ మందు అమ్మిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు

# ఆరోగ్యంపై దృష్టి సారించాలి

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, ఆగస్ట్ 21( నినాదం ):** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, వంటశాల, భోజన నాణ్యత, విద్యా బోధన విధానం, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో గుణాత్మక విద్యను బోధించాలని, ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. వచ్చే నెల నాటికి విద్యార్థులలో విద్య అభ్యసన సామర్థ్యాల పురోగతి లేకుంటే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాల్గవ రోజు కొనసాగుతున్న దీక్ష




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 21(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు చేపట్టిన దీక్ష నాలుగవ రోజుకు చేరుకుంది. జీవో నెంబర్ 49 ను రద్దు చేయాలని, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు చేపట్టిన నిరవధిక దీక్ష నాలుగో రోజుకు చేరుకుంది. కాగజ్నగర్ పట్టణ వాసులు, వివిధ సంఘాల నాయకులతో సహా వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు, రైతులు, అభిమానులు తరలివచ్చి ఆయనకు మద్దతు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి డాక్టర్ పాల్వాయి హరీష్ బాబును పరామర్శించి, పూలమాలవేసి సంఘీభావం తెలిపారు. మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్, భాజపా కార్యవర్గ సభ్యులు ఎమ్మాజీ, ముఖేష్ గౌడ్, పులగం తిరుపతి, సంతోష్, శ్రీనివాస్, ఆయనను పరామర్శించారు. అదేవిధంగా విశ్రాంత ఉద్యోగులు పూలమాలవేసి ఎమ్మెల్యేకు మద్దతు ప్రకటించారు. పలు డిమాండ్ల సాధన కోసం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు చేస్తున్న దీక్షకు మద్దతుగా సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండల కేంద్రంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు బండి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కుంచాల విజయ్, నాయకులు కార్యకర్తలు తాహసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మోతీరాం, మేకల తిరుపతి, రవి, కుంచాల సత్తయ్య, మృత్యుంజయ్, రామన్న, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృత పర్యటన



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 21(నినాదం):** భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.శ్రీరాంపూర్ మండలంలోని కూనారం,ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను,అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని,పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపొందించాలని అన్నారు.అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు.ఎలాంటి ఆహారం ఇస్తున్నారు,హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు,డి.టి. శంకర్,సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ది తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



**మంథని టౌన్, ఆగస్టు 21 (నినాదం):** ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకా రుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్ద కాలం దాటిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కారులకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే లేకుండా పరిపాలన కొనసాగించిందని వారు గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారుల డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు..రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద ఎన్నిసార్లు గోడు వెళ్ళబోసుకున్న పట్టించుకోక పోవడంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి గురువారం పోస్టు కార్డుల ద్వారా వివరించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి గోగుల రాజిరెడ్డి తెలిపారు. ఫోరం నాయకులు పాల్గొనారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత గోల్డి బల్బీర్ కౌర్‌కు సన్మానం



**సుల్తానాబాద్, ఆగస్ట్ 21(నినాదం):** డాక్టరేట్ గ్రహీత, గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిప ల్ గోల్డిబల్బీర్ కౌర్ ను సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోనిమోడల్ స్కూల్లో వైస్ ప్రిన్స పాల్ కొండయ్య, ఉపాధ్యాయులతో కలిసి గురు వారం ఘన సన్మానం చేశారు. ఇటీవల తెలంగా ణ యూ నివర్సిటీ ఆంగ్ల విభాగం లో గోల్డి బల్బీర్ కౌర్ కు డాక్టరేట్ ప్రధానం చేసింది. కాకతీయ విశ్వ విద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వి శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆమె ద ఇమేజ్ ఆఫ్ న్యూ ఉమెన్ స్టడీ ఆఫ్ శోభడే సెలెక్ట్ నావెల్స్ అనే అంశంపై ప రిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ అవార్డు ప్ర ధానం చేశారు. ఇంతటి ఘనతను సాధించిన సం దర్భం గా గర్రెపల్లి మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య,ఉపాధ్యా యులు,విద్యార్థులు గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోల్డి బల్బీర్ కౌ ర్ ను ఘన సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపా రు.

### జర్నలిస్ట్ సత్యనారాయణ మాతృమూర్తి

## అకాల మరణం బాధాకరం



**కోదాడ,ఆగస్టు 21(నినాదం):** అనంతగిరి మండల జర్నలిస్ట్ బుర్ర సత్యనారాయణ మాతృమూర్తి అనసూయమ్మ గుండెపోటుతో బుధవారం రాత్రి అకాల మరణం చెందడం బాధాకరమని సూర్యాపేట మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో గురువారం అన సూయమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపరవద్దని అండగా ఉం టానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జర్నలిస్టులు కొలి చలం నరేష్, బాలెబోయిన గోపి, గుడిమెట్ల రామకృష్ణ, భానోత్ రవిచంద్ర ఉన్నారు.

### రేపు వనపర్తి జిల్లాకు

## సమాచార కమిషనర్ల రాక

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 21 (నినాదం)** ఆగస్టు 23న వనపర్తి జిల్లాకు నలుగురు రాష్ట్ర సమాచార కమిషనర్లు రానున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. గత కొన్ని సంవత్సరాలుగా సమాచార కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో సమాచార హక్కు చట్టం - 2005 ద్వారా దరఖాస్తులు చేసుకున్న అప్పీళ్లు అనేకం పెండింగ్ లో ఉండిపోయాయి.రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక సమాచార కమిష నర్లను నియమించడంతో పెండింగ్ లో ఉన్న అప్పీళ్లను పరిష్కరించేందుకు మా ర్గం సుగమం అయ్యింది. ఇందులో భాగంగానే సమాచార కమిషనర్లు వైష్ణవి మెర్ల, పి.వి.శ్రీనివాస రావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి లు ఆగస్టు 22న జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించి సమాచార హక్కు చట్టం-2005 ద్వారా పెండింగ్ లో ఉన్న అప్పీళ్లను పరిష్కరిస్తారు. ఆగస్టు 23న సమాచార కమిషనర్లు వనపర్తి జిల్లాకు చేరుకొని ఉదయం 11.30 గంటలకు సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లాలోని పౌర సమాచార అధికారులు, అప్పీలేట్ అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తారు. అనంతరం పెం డింగ్ అప్పీళ్లపై సమీక్ష నిర్వహిస్తారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన దాదాపు 90 పెండింగ్ అప్పీళ్లను పరిశీలించి పరిష్కరిస్తారని తెలియజేశారు. కావున జిల్లా లోని ప్రజలు సమాచార హక్కు చట్టంకు సంబంధించిన తమ ఫిర్యాదులు ఉంటే కమిషనర్ల ముందు హాజరై తమ ఫిర్యాదు లు పరిష్కరించుకోవచ్చని తెలిపారు

## కాంగ్రెస్ మోసాలను ఎండగడుదాం




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 21(నినాదం):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగా అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్ లకు అర్హులైన ప్రతీ ఒక్కరినీ అన్నివిధాల మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలకేంద్రంలోని జగదాంబ ఫంక్షన్ హాలులో నిర్వహించిన మహాగర్జన సన్నాహక సదస్సులో పాల్గొని మాట్లాడారు. పెన్షన్లు పెంచే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మోసం చేస్తూ వస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకులు సైతం పెన్షనపై ప్రభుత్వాన్ని నిలదీయలేకపోతున్నారన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా హైదరాబాద్ కేంద్రంగా త్వరలో మహాగర్జన సభను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పిట్టల సత్యనారాయణ, సిద్దయ్య, రాజేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 21(నినాదం):** వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని బీఆర్ఎస్ మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గాదె సత్యం పేర్కొన్నారు. గురువారం మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు గారి ఆదేశానుసారం ఇటీవల కురిసిన అకాల వర్షం వల్ల దెబ్బతిన్న ప్రాంతాలైన హైటెక్ సిటీ, టూ టౌన్ హమాలివాడ, సూర్య నగర్, తిలక్ నగర్ జంక్షన్, చున్నం బట్టి వాడ ,100 ఫీట్ల రోడ్డు పలు వాడలలో పర్యటించారు. పలు సమస్యలపై మంచిర్యాల నగరపాలక కమిషనర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలోని రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ చిన్న భిన్నమైన సందర్భంగా వెంటనే వాటిని పునరుద్ధీకరించి, మంచిర్యాల పట్టణాన్ని సుందరీకరణంగా మార్చాలని పేర్కొన్నా రు. రాబోయే వినాయక చవితి దృష్ట్యా పనులను తక్షణమే మొదలుపెట్టి రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థను మరియు పారిశుద్ధ్య పనులను వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు తోట తిరుపతి,ఎడ్ల శంకర్ నాయకులు తాజుద్దీన్,ఎర్రం తిరుపతి, ఓడ్నాల రవీందర్, పడాల రవి,కర్రు శంకర్,వెంకట సాయి పాల్గొనడం జరిగింది.

# విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



**మంచిర్యాల ప్రతినిధి,ఆగస్టు 21, (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో డీజేకు అనుమతి లేదు




**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 21 (నినాదం):** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని మంచిర్యాల ఏసిపి ప్రకాష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గణేష్ మండపాల నిర్వహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గణేష్ ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా ఐకమ త్యంగా నిర్వహించుకోవాలన్నారు. మండపాల నిర్వహకులు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మండపాల వద్ద అసాంఘిక కార్యక లాపాలు పాల్పడితే నిర్వాహకులపై చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు పోలీస్ శాఖ కట్టుది ట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు.

## గంజాయి స్మగ్లర్లకు మూడేళ్ల జైలు

**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు20(నినాదం):** గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు మూడేళ్ల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు, ఒక్కొక్కరికి రూ.5 వేల జరిమానా విధిస్తూ పెద్దపల్లి జిల్లా కోర్టు జడ్జి శ్రీమతి కె.సునీత తీర్పు వెలువరించారు. ఈ కేసు వివరాలను రామగుండం పోలీస్ కమిషనరేట్ గురువారం వెల్లడించిన వివరాల ప్రకారం 2020- జులై 4న పెద్దపల్లి జిల్లాలోని బొంపల్లి గ్రామంలో నిజామాబాద్ నుంచి 10వేలకు రెండు కిలోల గంజాయిని కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తున్నట్లు పోలీసు లకు సమాచారం అందడం తో అప్రమత్తమైన బసంతనగర్ పోలీసులు పెద్దపల్లికి చెందిన సయ్యద్ సలీం, బిహార్‌కు చెందిన అమరదీప్ కుమార్‌ను పట్టుకున్నారు. నాటి బసంతనగర్ ఎస్సై జానీ పాషా, పెద్దపల్లి సీఐ ఎ.ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

### ప్రతి భూ సమస్యకు

## కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేదు

### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 21(నినాదం):** భూ భారతి పోర్టల్ లో కొన్ని మాడ్యూల్స్ లో భూ సమస్యలు ఆర్డీఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని, దరఖా స్తు దారులు అనవసరంగా కలెక్టరేట్‌కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలోని కొన్ని మా డ్యూల్స్ లో పరిష్కారం ఆర్.డి.ఓ స్థాయిలో లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. 1. మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్,2. భూ విస్తీర్ణ సవరణ,3. పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్,4.పట్టా పాస్ పుస్తకం లోని పేరు సవరణ, 5.పెండింగ్ మ్యూటేషన్,6. పెండింగ్ సక్సేషన్,7. నాలా, 8.కోర్ట్ కేసు పిపిబి మరియు,9. నాల నుండి అగ్రికల్చర్ మార్చుకొనుట ఇలాంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

### గణేష్ మంటపాల కోసం అనుమతి తప్పనిసరి

### సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్,ఆగస్టు 21(నినాదం):** వినాయక చవితి సందర్భంగా గణపతి మండపా ల నిర్వహకులు తప్పనిసరిగా నిబంధనలు పా టించాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బా రెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. గణేష్ మంటపాల కో సం అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నా రు.గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ, శాంతి కమిటీ వారితో సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ,గణేష్ మండపాలను ఎవరికి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసు కోవాలని అన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగ కుండా డీజే సౌండ్ పెట్టకుండా జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. రాత్రి 10 గంటలకు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాలని కోరారు. డీజేలు సౌండ్ సిస్టం వా డకూడదని పేర్కొన్నారు. మంటపం, మైక్ పర్మి షన్ కోసం సంప్రదించి తప్పని సరిగా పరిమిషన్తీ సుకోవాలని కోరారు.మండపం వద్ద అసాంఘిక చర్యలు లేకుండా చూసుకోవాలి అని చెప్పారు. యువకులు కోపతాపాలకు వెళ్లకుండా సమన్వ యం పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వేణుగోపాల్, ఎ ఎస్సై కరుణాకర్, తుమ్మ రాజ్ కుమార్, కందు నూరి కుమార్, వొల్లాల రాజు, ఏగోళం సదయ్య గౌడ్, సదయ్య తో పాటు తదితరులు పాల్గొన్నా రు.

# అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సైకిళ్ల పంపిణీ**
**తిరుమలాయపాలెం మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**






**ఖమ్మం, ప్రతినిధి ఆగస్టు21:(నినాదం):** పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.సుబ్లేడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో పాలేరు నుండి మరిపెడ రోడ్డు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి ఇస్లావత్ తండ వరకు 2 కోట్ల 18 లక్షలతో నిర్మించ నున్న బిటి. రోడ్డు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి మాకుల తండా వరకు 5 కోట్ల 25లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలులో పిండిప్రోలు నుండి కేశవాపురం వరకు 3కోట్ల 15లక్షలతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు మన్నెగూడెం వరకు 8 కోట్లతో నిర్మించనున్న బిటి. రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. అదే గ్రామం లో జిల్లాపరిషత్ స్కూల్ ఆవరణలో ఎనిమిదవ తరగతి చదువుతున్నా బాలికలకు పీ ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా సైకళ్లను అందజేశారు అనంతరం కలెక్టర్‌తో కలిసి హైస్కూల్ లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని అన్నారు. నేడు 12 కోట్లతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రైయిన్లు కోటి 30లక్షల, జడ్పిహెచ్ఎస్ హాస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామన్నారు.రాష్ట్రంలోనే ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను బేషజాలకు పోకుండా కొనసాగిస్తున్నామని, అదనంగా మహిళలకు భారం తగ్గించేలా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.రైతన్నలకుగతంలో 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే, ప్రజా ప్రభుత్వం 12 వేలకు పెంచి వానాకాలం పంటకు 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని అన్నారు. ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల మంది కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందన్నారు. అర్హులైన పేదలందరికీ దశల భారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. వసతి గృహాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్‌పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్‌రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




# ఆపద్బాంధవుడు..
# కారెంగుల శ్రావణ్ పటేల్







**చెన్నూరు, ఆగస్టు 21(నినాదం)** మనం బాగుంటే సరిపోదు మన చుట్టూ ఉన్నవాళ్లంతా ఆనందంగా ఉండాలని ఈ యువకుడి తపన. చిన్నప్పటి నుంచి సమాజ సేవ చేస్తూ అందరి మన్నలను పొందుతున్నారు. ఆపదలో ఉన్న వారికి తోడుగా ఉంటూ తనకంటూ ప్రత్యేకస్థానం ఏర్పాటు చేసుకున్నాడు. ఆయనే మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన కారెంగుల శ్రావణ్ పటేల్. మధ్యతరగతిలో పుట్టిన శ్రావణ్ ఎక్కడైనా సమస్య వచ్చినప్పుడు ముందుగా అక్కడికి వెళ్తాడు. సమస్య గురించి పూర్తిగా సమాచారం సేకరిస్తాడు.తన స్తోమతకు సరిపడా సాయం చేస్తాడు. ప్రజలకు ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తినప్పుడు వాటిని సామాజిక మాధ్యమంలో షేర్ చేస్తాడు. ప్రజల నుండి వచ్చిన డబ్బులు సేకరించి బాధితులకు అందజేస్తాడు. ఇలా ఎక్కడ ఏసమస్య వచ్చిన దానికి సంబంధించిన దానికి సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లడం సమస్యను పరిష్కరించడం చేయడం జరుగుతుంది. 2011 ఎన్ఎస్యూఐ కాలేజీ ప్రెసిడెంట్ పనిచేశారు. తర్వాత మధ్యకాలంలో బీఆర్ఎస్ పార్టీలో జిల్లా నాయకులుగా పని చేశారు.. అనంతరం 2025 వివేక్ వెంకటస్వామి గారి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నాడు.



కాంగ్రెస్‌లో చేరుతున్న కారెంగుల శ్రావణ్

కార్పోరేట్ స్థాయి స్కూల్‌గా

## ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 21 (నినాదం)** నియో జకవర్గంలోని మండలాన్ని ఒక్క ప్రభుత్వ స్కూలును కార్పొరేట్బడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా మును గోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మునుగోడు నియోజకవర్గం లోనే గట్టుప్పల మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ నూతన ప్రారంభోత్సవానికి హాజరై అనం తరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఒ క్కొక్క కులానికి ఒక్కోగుడి ఉంటుందని కానీ ఊరం దరికి ఒకే బడి ఉండడం వల్ల బడి గుడితో సమాన మని పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గ అభి వృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని పునరుద్ఘా టించారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముం దుకు తీసుకెళ్తూ ఆదర్శం నియోజకవర్గంగా తీర్చి దిద్దడమే నా లక్ష్యమని స్పష్టం చేశారు. సరస్వతి శిశుమందిర్ భవనాన్ని కార్పొరేట్‌స్థాయిలో కట్టించిన ఇడెం శ్రీనివాస్‌ని ఈసందర్భంగా ఆయన ప్రత్యే కంగా అభినందించారు. ప్రతిఒక్కరూ సమాజసేవ చేయాలనే తపన ఉండాలని సూచించారు. కుటుంబం కోసమే కాకుండా సమా జం కోసం కూడా ఆలోచన చేసినప్పుడే సమాజంలో పేదరికం అనేది ఉండదన్నారు. భగవంతుడి ఆశీర్వాదం వల్ల ఆర్థి కంగా బలంగా ఉండి సమాజానికి సేవచేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయకపోవడం నా దృష్టిలో నే రమన్నారు. సహాయం చేయాలంటే వందలకోట్ల రూపాయలు అవసరం లేదని సాయం చేయాలన్న మనసు బుద్ధి ఉండాలన్నారు. ధనవంతులు, మేధా వులు, చదువుకున్న వారు పేదల పక్షాన పని చేయాలని అప్పుడు పేదలకు కష్టాలు ఉండవన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనర్హతకు అందలమా..?

**జీసీసీలో పైరవీలకే పెద్దపీట**

## ఫేక్ సర్టిఫికేట్లతో మేనేజర్‌గా ప్రమోషన్

### గిరిజన సహకార సంస్థకే సిగ్గుచేటు

### ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్





నినాదం
అనర్హునికి అందలం
పైరవీ ప్రసాదం.. నకిలీకి పదోన్నతి వరం

**మహాదేవపూర్,ఆగస్టు 21 (నినాదం):** గిరిజన సహకార సంస్థ (జీసీసీ) లో ఫేక్ సర్టిఫికెట్లతో చలామణి అవుతున్న ఉద్యోగికి అధికారులు అందలం ఎక్కించారని తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ ఆరోపించారు. ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ పరిదిలో గిరిజన సహకార సంస్థలో పని చేస్తున్న ఉద్యోగిపై పిఓ ఇంటి లిజెన్సీ అధికారులతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. జీసీసీలో ఈమేనేజర్ నకిలీ సర్టిఫికెట్లతో చలామణి అవుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ప్రమోషన్లు పొందుతున్న తీరు జీసీసీ సంస్థకే సిగ్గు చేటన్నారు. ఇతనిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ప్రమోషన్ ఇచ్చిన అధికారిపై విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తామన్నారు. గిరిజన గురుకులం, గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజన సహకార సంస్థ ద్వారా సరఫరా అవుతున్న నిత్యావసర సరుకులు నాసిరకమని వీటిపై విచారణ జరిపించాలని గతంలో ఫిర్యాదు చేసిన ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన శాఖలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పని చేసిన మేనేజర్ గ్యాస్ సిలిండర్లు అధిక ధరలకు అమ్ముకున్నారని, బియ్యం పక్క రాష్ట్రాలకు గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేశారని పై అధికారికి ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. ఉన్నత అధికా రుల నిర్లక్ష్యం మూలంగా గిరిజన సహకార సంస్థ పక్కదారి పడు తుందని అన్నారు. నకిలీ సర్టిఫికె ట్లతో రెండు చోట్ల ఇన్చార్జి మేనేజర్‌గా వ్యవహరిస్తూ చలామణి అవుతు ప్రభుతాన్ని పక్కదారి పట్టిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోకపోతే లంబాడి హక్కుల పోరాట సమితి తరపున ఆందోళనలు చేస్తామని పూల్ సింగ్ నాయక్ తెలిపారు.

**విశ్వంభర వాయిదాతో**

# అనిల్‌లో ఆనందం





మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న విశ్వంభర సినిమా రిలీజ్ డేట్ వాయిదా పడడంతో అనిల్ రావిపూడికి కలసి వచ్చిందన అంటున్నారు. 2026 సమ్మర్ లో దీన్ని రిలీజ్ చేస్తున్నామన్నారు. వీఎఫ్ ఎక్స్ భారీగా ఉందని.. అందుకే డిలే అవుతుందన్నారు. అనిల్ రావిపూడితో తీస్తున్న మెగా 157 మూవీ తర్వాతనే ఇది రాబోతోంది. మొన్నటి వరకు దానికంటే ముందే వస్తుందనే ప్రచారం ఉండేది. ఇప్పుడు రాకపోవడంతో అనిల్ రావిపూడికి పండగే. ఎందుకంటే తన సినిమా ముందే విడుదలవుతుందని భావిస్తున్నారు. ఆయన సినిమా వచ్చే సంక్రాంతికి ప్లాన్ చేస్తున్నారు. ఎందుకంటే తన సినిమా కంటే ముందు విశ్వంభర వచ్చి పెద్ద హిట్ అయి ఉంటే ఆ ప్రెషర్ అంతా అనిల్ మీద ఉండేది. విశ్వంభర కంటే అనిల్ సినిమా పెద్ద హిట్ కావాలనే ఒత్తిడి ఉండేది. కచ్చితంగా మెగా 157తో పెద్ద హిట్ ఇవ్వాలని మెగా ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వచ్చేది. ఎలా చూసినా అనిల్ కు ఇబ్బందే. ఇప్పుడు విశ్వంభర తన సినిమా తర్వాత వస్తోంది కాబట్టి ఎలాంటి టెన్షన్ లేకుండా తన సినిమాను రిలీజ్ చేసుకోవచ్చు. అనిల్ సినిమా ఏ మాత్రం హిట్ అయినా అది విశ్వంభరకు కలిసొస్తుంది. విశ్వంభర మార్కెట్ ఇంకా పెరుగుతుంది. కాబట్టి అనిల్ కు ప్రశంసలే తప్ప విమర్శలు రావన్నమాట.

శ్రీవారిని దర్శించుకున్న

## నాగచైతన్య దంపతులు

తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో అక్కినేని నాగచైతన్య, శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నాగచైతన్య దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీవారిని దర్శించుకున్నారు.

NINADAM CINEMA



## దర్శకత్వంలోకి నేహాశర్మ

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ. ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ- ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకు నేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారింది. ఓ లీడింగ్ ఓటీ-టీ- ఎ÷-లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీ-ం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ- అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్లు- సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.

## విశ్వంభర వాయిదా
## వచ్చే ఏడాదికి
## మార్చినట్లు చిరు వెల్లడి




మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ- విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ- ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు- పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్లు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు.మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్లు- చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు- ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.

హోటల్‌కు రమ్మన్న

# రాజకీయ నాయకుడు

**మళయాల నటి ఆన్ జార్జ్ సంచలన ఆరోపణలు**



మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఇటీవలే తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. హేమ కమిటీ నివే దిక తర్వాత పలువురు తారలు తమ కు ఎదురైన అనుభవాలను ఒక్కొక్క టికగా బయట పెడుతున్నారు. తాజాగా మరో నటి, మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఓయువ రాజకీయ నాయ కుడిపై చేసిన ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తనపట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ రిని ఆన్ జార్జ్ ఆరోపించింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో రూమ్ బుక్ చేశాను రమ్మంటూ అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓఇంటర్వ్యూలో ఈఆరోపణలు చేసింది. అయితే, ఆ యువనా యకుడు ఎవరన్నది మాత్రం చెప్పలేదు. పేరు, పార్టీ వంటి వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించింది. అయితే, నటి ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేరళలోని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ యువ రాజకీయనాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మం కూటిల్‌గా తెలిపింది. నటి ఆరోపణలతో పాలక్కాడ్ జిల్లాలోని ఎమ్మెల్యే కార్యాలయం వెలుపల నిరసనకు దిగింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787